మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
04-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 215
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, సోమవారం, తిథి : పంచమి సా.04.42 వరకు, నక్షత్రం: అశ్విని, ఉ:09.26 వరకు, వర్జ్యం: సా.06.52-08.26 వరకు, దుర్ముహూర్తం: మ.12.39-01.29 వరకు, రాహుకాలం: ఉ.07.38-09.10 వరకు



మిషన్ అంతా సజావుగా..

'ఆదిత్య-ఎల్1.. తొలి భూకక్ష్య పెంపు విన్యాసం విజయవంతం

రేపు రెండో భూకక్ష్య పెంపు

16 రోజుల పాటు భూ కక్ష్యల్లోనే చక్కర్లు కొట్టనున్న 'ఆదిత్య-ఎల్1'.. : ఇస్రో వెల్లడి

వివరాలు.. 2లో

ఆకలి కడుపు నుంచి ఆకాంక్షల వైపు..

'వసుధైవ కుటుంబం' అనేది కేవలం ఒక స్లోగన్ కాదు

మన సాంస్కృతిక విలువ నుంచి నడిపించిన సమగ్రతత్వం

రాజకీయ సుస్థిరత వల్లే సంస్కరణలు సుసాధ్యం

భారత్‌లో అవినీతి, మత తత్వానికి చోటుండదు

భారత్ అధ్యక్షతతో సానుకూల ప్రభావం..

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై మోడీ స్పందన

ఆర్థిక క్రమశిక్షణపై.. రాష్ట్రాలకు ప్రధాని మోడీ హెచ్చరిక!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 (మనం న్యూస్):

దేశంలో గత తొమ్మిదేళ్లుగా నెలకొన్న రాజకీయ సుస్థిరత్వంతోనే వివిధ రంగాల్లో పలు సంస్కరణలు సాధ్యమయ్యాయని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. 2014కు ముందు మూడు దశాబ్దాల కాలంలో ప్రభుత్వాలు అస్థిరంగా ఉండేవని, ఆ కారణంగానే అవి పెద్దగా అభివృద్ధి సాధించలేకపోయాయన్నారు. ఏ ప్రభుత్వమైనా అభివృద్ధి సాధించాలంటే సుస్థిరత, స్పష్టమైన ప్రజల తీర్పు ముఖ్యమని ఆయన అన్నారు. మరి కొద్ది నెలల్లో లోక్సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కలిసి పోటీ చేయాలని తీర్మానించడం ద్వారా రాబోయే లోక్సభ ఎన్నికల్లో అధికార బిజెపికి దీటుగా సవాలు విసరడానికి 28 పార్టీల ప్రతిపక్ష కూటమి సిద్ధమవుతూ ఉండడమే కాకుండా వీలయినంత మేరకు ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని అనుకొంటున్న తరుణంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో వచ్చే వారం చివర్లో జి20 శిఖరాగ్ర సదస్సు జరగనున్న నేపథ్యంలో ఆదివారం పిటిఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. త్వరలో పలు కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరనున్న సమయంలో ప్రధాని మరో సారి ఉచిత తాయిలాలపై చర్చను లేవనెత్తారు. ఆర్థికంగా బాధ్యతా రహితమైన విధానాలు, ప్రజాకర్షక పథకాలు తాత్కలికంగా రాజకీయ లబ్ధి చేకూర్చవచ్చునేమో కానీ దీర్ఘకాలంలో సామాజిక, ఆర్థిక మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన అన్నారు. తాను అనేక సందర్భాల్లో రాష్ట్రాలను ఈ విషయంలో హెచ్చరించడం జరిగిందని కూడా ప్రధాని అన్నారు. దేశంలో అవినీతి, కులమతతత్వాలకు చోటుండదని ..మిగతా 2లో

రేపు ఇండియా కూటమి ఎంపీల సమావేశం

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

2

ముందస్తు ఎన్నికల ఆలోచనే లేదు..

ప్రతిపక్షాలన్నీ అనవసర విమర్శలు చేస్తున్నాయి

ప్రజలకు మంచి జరగడం వారికి ఇష్టం లేదు

కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

వివరాలు.. 11లో



జమిలి కమిటీపై సన్నాహాక భేటీ

జమిలి విషయంపై అధ్యయనం, నిర్వహణకు తగు సిఫార్సుల గురించి మాజీ రాష్ట్రపతికి విన్నవించినట్లు

అత్యున్నత స్థాయి వర్గాల ద్వారా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : ఒన్ నేషన్ ఒన్ ఎలక్షన్ ప్రక్రియ కార్యాచరణపై న్యాయ మంత్రిత్వశాఖకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఆదివారం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలుసుకుంది. దేశంలో జమిలి ఎన్నికల విధివిధానాల సాధ్యాసాధ్యాల గురించి విశ్లేషణకు మాజీ రాష్ట్రపతి కోవింద్ సారధ్యంలో ఎనిమిది మంది సభ్యుల కమిటీని కేంద్ర ప్రభుత్వం శనివారం నియమించింది. సాధ్యమైనంత త్వరగా కమిటీ నివేదిక అందించాలని సూచించింది. ఈ క్రమంలోనే ఆదివారం న్యాయ మంత్రిత్వశాఖ అధికారులు కోవింద్‌ను కలిసి ఆయనకు జమిలి ఆలోచనల ..మిగతా 2లో



మందుబాబులకు షాక్..

ఢిల్లీలో వరుసగా ఐదు రోజులపాటు వైన్స్ బంద్..

ఈ నెల 6 నుంచి 10 వరకు వైన్ షాపుల మూత

8 నుంచి 10 వరకు పబ్లిక్ హాలిడేగా కేంద్ర ప్రభుత్వం ప్రకటన

2

సోనియాగాంధీకి ఆస్వస్థత..

గంగారామ్ ఆస్పత్రిలో చికిత్స

2

15 కొత్త ప్రాజెక్టులు..

ఫైనల్ లొకేషన్ సర్వేకు కేంద్రప్రభుత్వం ఓకే

ప్రతి యేటా 55 కిలోమీటర్లు రైల్వే లైన్ వేస్తున్నాం

రైల్వే కనెక్టివిటీలో భాగంగా హైదరాబాద్-యాదాద్రి లైన్ మంజూరు చేశాం

రైల్వేవిస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా ఈశాన్యరాష్ట్రాలు, హిమాలయ రాష్ట్రాలు మినహా.. మైదాన ప్రాంతాల్లో అతితక్కువ రైల్వే నెట్‌వర్క్ ఉన్న రాష్ట్రం తెలంగాణ అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ 75 ఏళ్లలో తెలంగాణలో రైల్వేవ్యవస్థను అభివృద్ధి చేసే ప్రయత్నం చిత్తశుద్ధితో, పూర్తిస్థాయిలో జరగలేదని ఆయన తెలిపారు. 66 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ప్రాంతంలోని జిల్లాల్లో రైల్వే వ్యవస్థను మెరుగుపరిచేందుకు సీరియస్ గా ప్రయత్నాలేమీ జరగలేదని ఆరోపించారు. వెంటవెంటనే ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు సంపూర్ణంగా మోడీ ప్రభుత్వం కృషి చేస్తోన్న తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా అందించాల్సిన తమవంతు సహకారాన్ని అందించడం లేదని కిషన్ రెడ్డి అన్నారు. ఎంఎంటీఎస్, ఇతర రైల్వే విషయంలో తెలంగాణ ప్రభుత్వం సహకరించడం లేదన్నారు. రైల్వే కనెక్టివిటీలో భాగంగా హైదరాబాద్-యాదాద్రి ..మిగతా 2లో

జమిలి ఎన్నికలపై బీఆర్ఎస్ విధానమేంటి?

వన్ నేషన్-వన్ ఎలక్షన్‌పై కేసీఆర్ వైఖరేంటి?

ఆ కమిటీ చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతినా?

బోయలకు కేసీఆర్ మోసం.. మేం న్యాయం చేస్తాం

పీసీసీ చీఫ్ రేవంత్ డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (మనం న్యూస్): జమిలి ఎన్నికల నిర్వహణపై తన విధానమేంటో బీఆర్ఎస్ స్పష్టం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. అప్పట్లో బీజేపీతో ఉన్న సంబంధాల దృష్ట్యా జమిలి ఎన్నికలకు తాము అనుకూలమని 2018లో సీఎం కేసీఆర్ కేంద్రానికి లేఖ రాశారని, ఇప్పుడు బీజేపీతో తమకు ఎలాంటి సంబంధం లేదంటున్న కేసీఆర్ తాజాగా తన పార్టీ వైఖరి ఏంటో వెల్లడించాలని కోరారు. ఆదివారం గాంధీభవన్లో రేవంత్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, ఎన్డీఏ ..మిగతా 2లో



అప్పుడు రాహుల్ ఇప్పుడు స్టాలిన్

సనాతన ధర్మం గొప్పది

దీనిని విమర్శించే అర్హత ఈ నేతలకు లేదు

ప్రతిపక్షాలకు రామాలయం అంటే గిట్టదు

ఇండియా కూటమి హిందూమతాన్ని ద్వేషిస్తోంది

సీఎం కొడుకు వ్యాఖ్యలపై అమిత్ షా ఫైర్..

దుంగర్‌పూర్ (రాజస్థాన్), సెప్టెంబర్ 3 : ఇండియా కూటమిలోని వారందరికి హిందూయిజం అంటే మంట, అందుకే పలు రకాలుగా ప్రేలాపనలకు దిగుతున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. ఇండియా ..మిగతా 2లో

ఇది భారత సమాఖ్యపై దాడి..

జమిలి అంటే రాష్ట్రాలపై దాడి చేయడమే

కమిటీ ఏర్పాటు చేయడం నామమాత్రపు ప్రక్రియే

ఇండియా కూటమికి భయపడే బీజేపీ ఇలాంటి జిమ్మిక్కులకు పాల్పడుతోంది

'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : దేశవ్యాప్తంగా ప్రస్తుతం రాజకీయాలు అన్నీ ముందుస్తు ఎన్నికలు, జమిలీ ఎన్నికల చుట్టూనే తిరుగుతున్నాయి. కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలకు పిలుపునివ్వడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతారనే చర్చ మొదలైంది. దీనికి ..మిగతా 2లో

సింగరేణిలో గులాబీ జెండా ఎగరాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (మనం న్యూస్): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి పరిధిలో గులాబీ జెండా మాత్రమే ఎగరాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. ఆ ప్రాంతంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి సీఎం కేసీఆరుకు కానుకగా ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థకు చెందిన పాఠశాలల్లోని కాంట్రాక్టు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం ఆదివారం హైదరాబాద్‌లో కవితను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాటాడుతూ సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కేంద్రం ప్రయత్నిస్తే ఆ ప్రమాదాన్ని కేసీఆర్ తప్పించారని చెప్పారు. ఆర్టీసీ సంస్థను కూడా ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని ..మిగతా 2లో

మిషన్ అంతా సజావుగా..

బెంగళూరు, సెప్టెంబర్ 3 : దేశ తొలి సౌర పరిశీలన ఉపగ్రహం 'ఆదిత్య-ఎల్ 1'ను నిర్దేశిత భూ కక్ష్యలోకి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ విజయవంతంగా ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆదివారం తొలి భూ కక్ష్య పెంపు విన్యాసాన్ని విజయవంతంగా చేపట్టినట్లు ఇస్రో' వెల్లడించింది. బెంగళూరులోని ఇస్రో టెలీమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్' నుంచి ఈ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపింది. దీంతో 'ఆదిత్య-ఎల్1' ఇప్పుడు 245స 22,459 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలోకి ప్రవేశించింది. మిషన్ అంతా సజావుగా సాగుతోందని, రెండో భూకక్ష్య పెంపు విన్యాసాన్ని సెప్టెంబరు 5న తెల్లవారుజామున 3 గంటలకు నిర్వహించనున్నట్లు చెప్పింది. 'ఆదిత్య-ఎల్1' ఉపగ్రహంతో పీఎస్ఎల్వీ-సి57 వాహకనౌక శనివారం శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. 63 నిమిషాల సుదీర్ఘ ప్రయాణం అనంతరం 1480.7 కిలోల ఉపగ్రహాన్ని భూ కక్ష్యలో ప్రవేశపెట్టింది. 16 రోజుల పాటు భూ కక్ష్యల్లోనే చక్కర్లు కొట్టనున్న 'ఆదిత్య-ఎల్1'.. అనంతరం భూమికి 15 లక్షల కి.మీ. దూరంలో ఉన్న నిర్దేశిత ఎల్1 బిందువు దిశగా సుదీర్ఘ ప్రయాణాన్ని ప్రారంభిస్తుందని ఇస్రో తెలిపింది. ఇందులో 7 పరిశోధన పరికరాలున్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫొటో స్ఫియర్, క్రోమో స్ఫియర్ సహా వెలుపల ఉండే కరోనానూ అధ్యయనం చేస్తాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులు, అక్కడి వాతావరణం గురించి ఎన్నో అంశాలను శోధిస్తాయి.

మందుబాబులకు షాక్..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : దేశ రాజధాని ఢిల్లీలో మందుబాబులకు అలర్ట్. ఢిల్లీలో వరుసగా ఐదు రోజుల పాటు వైన్స్ షాప్లు మూడపడనున్నాయి. కాగా, ఢిల్లీలో జీ20 సమావేశాలు, పండుగల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. వివరాల ప్రకారం.. ఢిల్లీలో వరుసగా ఐదు రోజులపాటు వైన్ షాపులు మూతపడనున్నాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి, జీ20 సమావేశాల సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. దీంతో ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు వైన్ షాపులను క్లోజ్ చేయనున్నారు. ఢిల్లీ వేదికగా సెప్టెంబర్ 9, 10 తేదీల్లో జీ20 శిఖరాగ్ర సమావేశాలు జరుగనున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 8 నుంచి 10 వరకు పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. ఆ మూడు రోజులు మార్కెట్లు, దుకాణాలు, పాఠశాలలు, బ్యాంకులతోపాటు మద్యం దుకాణాలు కూడా మూతపడనున్నాయి. మరోవైపు.. శ్రీకృష్ణ జన్మాష్టమి నేపథ్యంలో సీఎం కేజ్రీవాల్ ప్రభుత్వం ఈ నెల 6, 7 తేదీల్లో మద్యం దుకాణాలు బంద్ చేయాలని ఆదేశించింది. దీంతో వరుసగా ఐదు రోజులపాటు వైన్ షాపులు మూతపడనున్నాయి. ఈ నేపథ్యంలో వరుస సెలవుల కారణంగా మద్యం దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారు. గత వారం రోజులుగా రాజధానిలో మద్యం అమ్మకాలు ఒక్కసారిగా పెరిగిపోవడం విశేషం.

సోనియాగాంధీకి ఆస్వస్థత..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : కాంగ్రెస్ ఛైర్పర్సన్ సోనియా గాంధీ (76) అస్వస్థతకు గురయ్యారు. ఛాతి ఇన్‌ఫెక్షన్ పాటు జ్వరంతో బాధపడుతున్న ఆమె.. ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆస్పత్రిలో నిన్న రాత్రి చేరినట్లు అధికారులు తెలిపారు. ఆమెను ఆస్పత్రిలో చేర్చుకున్నామని తెలిపిన వైద్యులు.. రెగ్యులర్ చెకప్లో భాగంగానే చికిత్స జరుగుతున్నట్లు చెప్పారు. సోనియా గాంధీ ఇటీవల జమ్మూకశ్మీర్లో పర్యటించిన విషయం తెలిసిందే. కొద్ది రోజులకే ఇలా ఛాతి నొప్పితో ఆస్పత్రిలో చేరడం గమనార్హం. దేశ వ్యాప్తంగా ప్రతిపక్షాలను ఏకం చేసి ఇండియా కూటమిని ముందుకు తీసుకుపోయే విధంగా సోనియా గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారు. రెండు రోజుల క్రితం జరిగిన ఇండియా కూటమి ముంబయి సమావేశంలో ఆమె చురుకుగా పాల్గొన్నారు. ఎన్డీయేకి వ్యతిరేకంగా కూటమిని బలపరచడానికి ఇప్పటికే నిర్వహించిన పాట్నా, బెంగళూరు, ముంబయి వరుస సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. అన్ని పార్టీలను ఏకతాటిపైకి తీసుకుపోవడానికి కాంగ్రెస్ శ్రేణులకు ముందుండి నడుస్తున్నారు. 2019 లో ఆమె ఉత్తరప్రదేశ్లోని రాయ్బరేలీ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు.

రేపు ఇండియా కూటమి ఎంపీల సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : ఈనెల 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్న నేపథ్యంలో రాజ్యసభ లోని విపక్ష నాయకుడు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలకు చెందిన ఎంపీలతో ఈనెల 5న సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విపక్షాలు తమ వూహాన్ని నిర్ణయిస్తాయని ఆయా వర్గాలు పేర్కొన్నాయి. రాజ్‌మార్గ్ ఖర్గే అధికారిక నివాసంలో ఈ సమావేశం జరుగుతుంది. అయితే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల అజెండా ఏమిటో ఇప్పటివరకు తెలియక పోయినా, వివిధ అంశాలపై అధికార పార్టీ బీజేపీని సమైక్యంగా ఎదుర్కోడానికి ఇండియా కూట మి సమన్వయంతో పనిచేస్తుందని ఆయా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో విపక్షాలన్నీ సమైక్యంగా ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే.

ఇది భారత సమాఖ్యపై దాడి..

(మొదటిపేజీ తరువాయి)

అనుగుణంగానే కేంద్రం మాజీ రాష్ట్రపతితో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఇదిలా ఉంటే ఒకే దేశం-ఒకే ఎన్నికపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇండియా కూటమికి భయపడే బీజేపీ ఇలాంటి జిమ్మిక్కులకు పాల్పడుతోందని విమర్శిస్తున్నాయి. కేంద్రం ముందస్తు ఎన్నికలకు వెళ్లవచ్చని, ఈ డిసెంబర్‌లో లోక్సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మమతా బెనర్జీ, నితీష్ కుమార్ వంటి వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'పై స్పందించారు. ఇది భారత సమాఖ్య వ్యవస్థపై దాడిగా అభివర్ణించారు. కేంద్రం ఒకే దేశం-ఒకే ఎన్నికపై ముందుకు వెళ్తున్న సమయంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అనే ఆలోచన భారత యూనియన్, అన్ని రాష్ట్రాలపై దాడి. భారత్ అంటే రాష్ట్రాల సమాఖ్య' అని ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. ఏకకాలంలో లోక్సభ, అన్ని రాష్ట్రాల ఎన్నికలను నిర్వహించే విషయమై మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరికి చోటు కల్పించారు. అయితే తాను ఈ కమిటీలో చేరేది లేదని ఆయన స్పష్టం చేశారు మొత్తం 8 మంది సభ్యులు ఉన్న ఈ కమిటీలో అమిత్ షా, గులాంనబీ ఆజాద్, సంజయ్ కొఠారి, హరీష్ సాల్వే, సుభాష్ కశ్యప్, ఎస్కే సింగ్ ఉన్నారు. లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అంశంపై వీలైనంత త్వరగా పరిశీలించి సిఫార్సులు చేయాలని ఎనిమిది మంది సభ్యుల కమిటీని ప్రభుత్వం కోరింది.

ఆకలి కడుపు నుంచి ఆకాంక్షల వైపు..

(మొదటిపేజీ తరువాయి)

ఆయన స్పష్టం చేశారు. జిడిపి దృక్కోణం నుంచి మానవీయ దృక్కోణంలో చూసే దిశగా మారుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఇందుకు భారత్ ఉత్ప్రేరకంగా పని చేస్తోందన్నారు. ప్రపంచ సంక్షేమానికి 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' మార్గదర్శకంగా మారుతుందన్నారు. భారత్ జి20 అధ్యక్ష బాధ్యతలను చేపట్టడం ఒకప్పుడు మూడో ప్రపంచ దేశాలుగా పిలవబడే పేదదేశాల్లో విశ్వాస బీజాలను నాటిందని ఆయన అంటూ.. ఈ మారుతున్న వాస్తవాలను అంతర్జాతీయ సంస్థలు గుర్తించడంతో పాటుగా తమ నిర్ణయాత్మక వేదికలను విస్తరించాలని, తమ ప్రాధాన్యతలను పునస్సమీక్షించుకొని వాటికి ప్రాతినిధ్యం వహించే గొంతుకలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ అధ్యక్షత వహించడంతో జి20 చాలాసానుకూల ప్రభావం పడింది. వీటిలో కొన్ని నా మనస్సుకు దగ్గరైనవి ఉన్నాయి. ఈ సదస్సులో భారత్ మాటలు, దార్శనికతను ప్రపంచం భవిష్యత్తుకు రోడ్మ్యాప్గా భావిస్తోంది. భారత నాయకత్వం పేద దేశాల్లో ఆత్మ విశ్వాసం నింపింది. 'వసుధైవ కుటుంబం' అనేది కేవలంఒక స్లోగన్ కాదు. అది మన సాంస్కృతిక విలువనుంచి నడిపించిన సమగ్ర తత్వం. ఏడాది పాటు జరిగే జి20 కార్యక్రమాల్లో దాదాపు 15 కోట్ల మంది భారతీయులు భాగస్వాములయ్యారు. మన జి20లో ఆఫ్రికాకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం' అని అన్నారు. కశ్మీర్, అరుణాచల్ప్రదేశ్లో జి20 కార్యక్రమాలను నిర్వహించడంపై చైనా, పాక్ అభ్యంతరం వ్యక్తం చేయడాన్ని ఆయన కొట్టిపారేశారు. దేశంలోని ప్రతి భాగంలో జి20కార్యక్రమాలు నిర్వహించడం సర్వ సాధారణమన్నారు. 2014, 2019 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు సుస్థిరమైన ప్రభుత్వం, స్పష్టమైన విధానాలు, మొత్తం దిశపై స్పష్టత ఉండేందుకు కారణమైనాయన్నారు .2014కు ముందు మూడు దశాబ్దాల కాలంలో దేశం అనేకఅస్థిర ప్రభుత్వాలను చూసింది.అందువల్ల ఎక్కువ లబ్ధి పొందలేకపోయింది. అయితే గత కొద్ది సంవత్సరాలుగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. దానివల్ల సుస్థిర ప్రభుత్వం ఏర్పడడమే కాకుండా స్పష్టమైన విధానాలు, మొత్తం దిశ విషయంలో స్పష్టత వచ్చాయి' అని అన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో పలు సంస్కరణలు తీసుకు రావడానికి కారణం ఈ సుస్థిరతే.ఆర్థిక, విద్య,ఫైనాన్షియల్ రంగాల్లో బ్యాంకులు, డిజిటలైజేషన్, సంక్షేమం, సామాజిక రంగాల్లో తీసుకువచ్చిన ఈ సంస్కరణలు ఒక బలమైన పునాదిని వేశాయి. అభివృద్ధి అనేది దీనికి లభించిన బోనస్ మాత్రమే. భారత్ శరవేగంగా, నిలకడగా సాధించిన అభివృద్ధి ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించింఇ. చాలా దేశాలు మన అభివృద్ధిని నిశితంగా గమనిస్తూ ఉన్నాయి. ఈ అభివృద్ధి ప్రమాదవశాత్తు సంభవించింది కాదని, రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్ఫార్మ్'లతో కూడినస్పష్టమైన, కార్యాచరణతో కూడిన రోడ్మ్యాప్ ఫలితమేనని వాళ్లు అర్థం చేసుకున్నారని ప్రధాని అన్నారు. ' 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది. ఒకప్పుడు భారత్ను 100 కోట్ల ఆకలి కడుపులుగా చూసే వారుకానీ ఇప్పుడు ఆకాంక్షలతో నిండిన 100 కోట్ల మొదళ్లుగా..నైపుణ్యంతో కూడిన 200 చేతులుగా చూస్తున్నారు. వచ్చే వెయ్యేళ్లకు గుర్తుండిపోయే విధంగా అభివృద్ధికి పునాది వేయడానికి ఇప్పుడు భారతీయులకు మంచి అవకాశం లభించింది. భారత్ గత పదేళ్లలో జిడిపి విలువల్లో ఐదు స్థానాలు ఎగబాకింది' అని వెల్లడించారు.



రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై..

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై ప్రధాని మోడీ స్పందిస్తూ చర్చలు, సంప్రదింపులతో మాత్రమే వేర్వేరు ప్రాంతాల్లో తలెత్తిన వేర్వేరు సంక్షోభాలను పరిష్కరించుకోగలమన్నారు. ఇక ఉగ్రవాదం, సైబర్ ముప్పుపై మోడీ స్పందిస్తూ' సైబర్ ముప్పులను తీవ్రంగా పరిగణించాలి. సైబర్ ఉగ్రవాదం, ఆన్లైన్ రాడికలైజేషన్, మనీ లాండరింగ్లు కేవలంఓ చిన్న భాగం మాత్రమే. ఉగ్రవాదులు దేశాల సామాజిక స్థిరత్వాన్ని దెబ్బతీయాలనే దారుణ లక్ష సాధన కోసం డార్క్నెట్, మెవెర్స్, క్రిప్టో కరెన్సీలను వాడుకుంటున్నారు. వార్తలపై విశ్వాసాన్ని ఫేక్న్యూస్, డీప్ ఫేక్లు దెబ్బతీస్తాయి. ఇది సామాజిక అస్థిరతకు కారణమవుతుంది. సైబర్ క్రైంపై పోరాటానికి ప్రపంచ సహకారం అవసరం' అని అన్నారు.

అప్పుడు రాహుల్ ఇప్పుడు స్టాలిన్

(మొదటిపేజీ తరువాయి)

కూటమిలోని డిఎంకెకు చెందిన స్టాలిన్కు మారుడు ఉదయానిధి సనాతన ధర్మం గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం ఇండియా బ్లాక్ వైఖరిని తెలియ చేస్తుందని అమిత్ షా ఆదివారం స్పందించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడి వ్యాఖ్యలు హిందూయిజానికి వ్యతిరేకం, నేరుగా దేశ ఘనమైన వారసత్వ సంపదపై దాడి అని అమిత్ షా తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాజస్థాన్లో బిజెపి ఆధ్వర్యపు పరివర్తన్ యాత్రను ఆదివారం దుంగర్పూర్ నుంచి ఆరంభించిన దశలో షా ఇండియా కూటమిపై దాడికి దిగారు. దయానిధి స్టాలిన్ వ్యాఖ్యలు ఆయన చిలుక పలుకులు కావు, ఇండియా బ్లాక్ ఓటుబ్యాంక్ రాజకీయాలు, బుజ్జగింపుల పద్ధతులకు ప్రతీక అని అమిత్ షా స్పష్టం చేశారు. దయానిధి స్టాలిన్ వ్యాఖ్యలు పూర్తిగా సనాతన ధర్మం ఆచరించే వారిపట్ల ఊచ కోత పిలుపుగా ఉన్నాయని బిజెపి మండిపడింది. దయానిధి స్టాలిన్ వ్యాఖ్యలతో ఇండియా కూటమి నేతలు ఏకీభవిస్తారా? అని బిజెపి తరపున అమిత్ షా నిలదీశారు. డిఎంకె, కాంగ్రెస్, ఇండియా కూటమిలోని పార్టీల పెద్దలు చివరికి వారి కుమారులు కూడా సనాతన ధర్మం అంతం గురించి ముంబై వేదికగా మాట్లాడారని అమిత్ షా తెలిపారు. ఇది దేశంలోని కోట్లాది మందిని అవమానించినట్లే అని తెలిపారు. 2010లోనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అతివాద హిందూ సంస్థలు లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల కన్నా ప్రమాదకరం అని చెప్పిన విషయాన్ని అమిత్ షా గుర్తు చేశారు. రాహుల్ బాబా మాటలే ఇప్పుడు స్టాలిన్లు వల్లిస్తున్నారని విమర్శించారు. ఒకరు హిందూ సంస్థలను లష్కరే తోయిబాతో పోలుస్తారు. అప్పటి హోం మంత్రి (సుశీల్ కుమార్ షిండే) చివరికి దేశంలో హిందూ ఉగ్రవాదం ఉందని అంటారు. హిందూయిజంపై వీరికి ఎందుకింత కక్ష అని ప్రశ్నించారు.

సనాతన ధర్మం గొప్పదని, దీనిని విమర్శించే అర్హత ఈ నేతలకు లేదని అమిత్ షా తెలిపారు. తరాలుగా ప్రజల మదిలో తిష్టవేసుకుని ఉందన్నారు, మోడీ తిరిగి అధికారంలోకి వస్తే సనాతన ధర్మం మరింత పాతుకుపోతుందని ప్రతిపక్ష నేతలు చెపుతున్నారని, అయితే ప్రజల హృదయాలలో నెలకొన్న భావనలను ఎవరూ ఏమి చేయలేరని, అటు హిందూ సనాతన ధర్మాన్ని కానీ ఇటు మోడీ ఆమోదప్రక్రియను కానీ దెబ్బతీయలేరని తెలిపారు. భారతదేశానికి రాజ్యాంగం ప్రమాణమని, దీనికి అనుగుణంగానే దేశం నడుస్తుందని పలు సందర్భాలలో మోడీ తెలిపారని రాజస్థాన్లో బిజెపి ఎన్నికల ప్రచారం ఆరంభం దశలో అమిత్ షా స్పష్టం చేశారు.

ప్రతిపక్షాలకు రామాలయం అంటే గిట్టదు

ఎన్నో ఏళ్లుగా ప్రతిపక్షాలు అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నాయని, దీనిని అడ్డుకోవడం కాంగ్రెస్కు సాధ్యం కాదన్నారు. రామాలయ నిర్మాణం పూర్తయింది. బ్రహ్మాండమైన రీతిలో వెలిసిన రామాలయం జనవరిలో రాముడి జన్మస్థలిలోనే వెలుస్తుందని అమిత్ షా చెప్పారు. ఇండియా కూటమి దీనిని ఆపివేయలేదన్నారు. ఎన్నో ఏళ్లుగా పవిత్ర రామాలయాన్ని కాంగ్రెస్ అడ్డుకుంటూ వచ్చిందని విమర్శించారు. రాజస్థాన్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మార్చి, తమ బిజెపి ప్రభుత్వం వచ్చే దిశలోనే పరివర్తన్ యాత్ర చేపట్టినట్లు అమిత్ షా చెప్పారు. 19 రోజులలో 2500 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్ర 52 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగుతుందని వివరించారు.

జమిలి ఎన్నికలపై బీఆర్ఎస్ విధానమేంటి?

(మొదటిపేజీ తరువాయి)

కూటమికి అవమానకర పరిస్థితి వస్తుందనే వన్ నేషన్-వన్ ఎలక్షన్ తెరమీదకు తెచ్చారని విమర్శించారు. ఈ విధానానికి ఇండియా కూటమి వ్యతిరేకమని, అందుకే కమిటీ నుంచి అధీర్ రంజన్ చౌదరి వైదొలిగారని చెప్పారు. జమిలి ఎన్నికల బిల్లు పాస్ కావాలంటే పార్లమెంటులో 2/3 వంతుల మెజారిటీ కావాలని, ఈ విధానంతో రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి భంగం కలుగుతుందని రేవంత్ పేర్కొన్నారు. ఒక పార్టీ చేతిలో అధికారం పెట్టుకునేందుకే బీజేపీ ఈ కుట్రకు పాల్పడుతోందని, ఈ కుట్ర వెనుక అధ్యక్ష తరహా విధానాన్ని తీసుకు రావాలన్న ఆలోచన బీజేపీకి ఉందని ఆరోపించారు. అధ్యక్ష తరహా ఎన్నికలు జరిగితే దక్షిణ భారతదేశ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని, ఇంత జరుగుతున్నా కేసీఆర్ మౌనంగా ఉన్నారంటే ఆయన బీజేపీకి అనుకూలమని అనుకోవాలా అని ప్రశ్నించారు. దేశంలో అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి హోదాలో పనిచేసిన వ్యక్తిని జమిలి ఎన్నికల కమిటీకి చైర్మన్గా నియమించి ఆ పదవికే కళంకం తెచ్చారని విమర్శించారు.

బోయలకు కేసీఆర్ మోసం.. మేం న్యాయం చేస్తాం రేవంత్

బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తానని చెప్పి సీఎం కేసీఆర్ మాట తప్పారని, అధికారంలోకి వచ్చి పదేళ్లవుతున్నా ఇచ్చిన మాటను ఆయన నిలబెట్టు కోలేకపోయారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన వాల్మీకి బోయలు ఆదివారం గాంధీభవన్లో రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలను కలిశారు. తమను ఎస్టీల్లో చేర్చాలని, ఈ అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరుతూ వారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ 2014లోనే బోయ వర్గానికి చెందిన భీముడిని ఎమ్మెల్సీ చేస్తానని చెప్పిన కేసీఆర్ ఆ మాట కూడా నిలబెట్టుకోలేదన్నారు. గద్వాల బంగళా రాజకీయాలకు స్వస్తి పలికేలా బోయలు కదలాలని, అవకాశం ఉంటే బోయలకు ఎమ్మెల్యే లేదంటే ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని హామీనిచ్చారు.

ఖానాపూర్, కొడంగల్ నుంచి చేరికలు

నియోజకవర్గం బొమ్రాస్‌పేట మండలానికి చెందిన పలువురు నేతలు, ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం, కడెం, ఉట్నూరు, ఇంద్రవెల్లికి చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి గాంధీభవన్లో కండువాలు కప్పి రేవంత్ పార్టీలోకి ఆహ్వానించారు.

ముహూర్తం ఫిక్స్..

కాంగ్రెస్‌లోకి తుమ్మల

తుమ్మల ఇంటికి భట్టి విక్రమార్క.. కీలక భేటీ

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 3 (మనం న్యూస్): ఖమ్మం రాజకీయాలు ఆసక్తికర మలుపు తిరుగుతున్నాయి. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్‌లో చేరికకు ముహూర్తం ఖరారైంది. పాలేరు టికెట్ విషయంలో తుమ్మలకు భరోసా లభించినట్లు సమాచారం. ఈ నెల 6న ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో తుమ్మల హస్తం గూటికి చేరనున్నట్లు తెలిసింది. 'తుమ్మలన్న రా.. కదిలిరా.. జనమంతా ప్రభంజనంలా నీ వెంటే' అంటూ ఖమ్మం నగరంలో ఫ్లెక్సీ వెలిసింది. తుమ్మల ఇంటికి వెళ్లిన పొంగులేటి తాజా పరిణామాలపై చర్చించారు. తుమ్మల ఇంటికి పొంగులేటి వెళ్లడం ఆసక్తికర పరిణామమే. ఎందుకంటే ఈ ఇద్దరూ బీఆర్ఎస్లోనే ఉన్నా.. ఇంతకాలం మాట్లాడుకోలేదు. అలాంటిది నాలుగేళ్ల తర్వాత ఈ ఇద్దరూ కలుసుకుని మాట్లాడుకున్నారు. అదీ.. బీఆర్ఎస్ అసంతృప్తి నేపథ్యంతోనే కావడం గమనార్హం. ఎట్టిపరిస్థితుల్లో ఖమ్మం కంచుకోటను వదులుకోకూడదని కాంగ్రెస్ భావిస్తోంది. అందుకే బలమైన నేతలను ఒకే గూటికి తెచ్చి.. కలిసి పని చేయడం ద్వారా విజయం అందుకోవాలని భావిస్తోంది. మరో వైపు ఆదివారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో భేటీ అయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని తుమ్మల నివాసానికి చేరుకున్న భట్టి.. ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావుని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈటలకు తృటిలో తప్పిన ప్రమాదం

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (మనం న్యూస్): బీజేపీ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు తృటిలో పెను ప్రమాదం తప్పింది. మానకొండూరు వద్ద ఈటల కాన్వాయ్లోని ఒక కారును మరో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఈటలకు ఎలాంటి గాయాలు తగలకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. వివరాల ప్రకారం.. ఈటల రాజేందర్ ఆదివారం హుజురాబాద్ నుంచి హైదరాబాద్కు వస్తున్నారు. ఈ క్రమంలో మానకొండూరు మండలంలోని లలితాపూర్ వద్ద గొర్రెల మంద అడ్డుగా వచ్చింది. దీంతో, ఈటల కారు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో వాహనం ఒక్కసారిగా ఆగిపోయింది. ఈ సందర్భంగా ఈటల కాన్వాయ్లోని మిగతా కార్లు ఒక్కదానినొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఈటలకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో సిబ్బంది, నేతలు ఊపిరిపీల్చుకున్నారు.

జమిలి కమిటీపై సన్నాహాక భేటీ

(మొదటిపేజీ తరువాయి)

గురించి సన్నాహాక వివరణ ఇచ్చిందని వెల్లడైంది. జమిలి విషయంపై అధ్యయనం, నిర్వహణకు తగు సిఫార్సుల గురించి మాజీ రాష్ట్రపతికి విన్నవించినట్లు అత్యున్నత స్థాయి వర్గాల ద్వారా వెల్లడైంది. లా సెక్రెటరీ నితిన్ చంద్ర, లెజిస్లేటివ్ సెక్రెటరీ రీటా వశిష్ఠ ఇతరులు మాజీ రాష్ట్రపతిని కలిసిన వారిలో ఉన్నారు. కమిటి అజెండా రూపకల్పన గురించి మాజీ రాష్ట్రపతితో వీరు చర్చించినట్లు తెలిసింది. అంతకు ముందు జమిలి విషయంపై ప్రభుత్వ వైఖరిని కూడా వివరించారు. ఇప్పుడు మాజీ రాష్ట్రపతిని కలిసిన నితిన్ చంద్ర జమిలిపై ఏర్పాటు అయిన అత్యున్నత అష్ట సభ్య కమిటీలో సెక్రెటరీగా కూడా ఉన్నారు. కాగా రీటా వశిష్ఠ ఎన్నికల నిర్వహణ, ప్రజా ప్రాతినిధ్య చట్టం, సంబంధిత లెజిస్లేటివ్ విషయాలను పర్యవేక్షిస్తున్నారు. జమిలి కమిటీ సభ్యుల పేర్ల వెల్లడికి ఏకంగా కేంద్ర ప్రభుత్వం ఓ తీర్మానం ఎందుకు వెలువరించాల్సి వచ్చిందనే ప్రశ్నకు అధికారులు స్పందించారు. తాము మంత్రిత్వశాఖ ఆదేశాలను పాటిస్తున్నామని తెలిపారు. ఇంతకు ముందు ఇందర్జిత్ గుప్తా కమిటీని కూడా ఇదే విధంగా ప్రకటించారని, దీనినే అనుసరించారని వివరించారు. జమిలి కమిటి సభ్యుల పేర్ల వెల్లడి దశలో వెలువరించిన తీర్మానంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏకకాల ఎన్నికల నిర్వహణ సముచితం అని తెలిపింది జాతీయ ప్రయోజనాల కోణంలో ఇది అత్యవసరం సముచితం అని పేర్కొంది. అసెంబ్లీలు, లోక్సభకు ఏక కాల ఎన్నికల వల్ల తరచూ ఎన్నికల నిర్వహణ వ్యయభారం తగ్గుతుంది. పైగా ప్రగతి పనులలో ఆటంకం ఏర్పడుతుందని, దీని నివారణకు జమిలి ఎన్నికలే సముచితం అని తెలియ చేస్తూ సంబంధిత విషయాలను పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లు, కమిటీలోని వారి పేర్లను వెల్లడించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు కీలకమైన విధాన నిర్ణయం కాబట్టి సంబంధిత విషయంపై ముందుగా నిర్ణయాన్ని అధికారికంగా వెలువరించడం, తరువాత నోటిఫికేష్ వెలువరించడం జరిగిందని అధికారులు తెలిపారు.

సింగరేణిలో గులాబీ జెండా ఎగరాలి

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. తెలంగాణ రాకముందు సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల అంశం తీవ్రమైన సమస్యగా ఉండేదని, అప్పట్లో కేవలం 4,000 ఉద్యోగాలు మాత్రమే ఇస్తే, తెలంగాణ ఏర్పడిన తర్వాత 20 వేల ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. సింగరేణిలోని పాఠశాలల టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ మిరియాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15 కొత్త ప్రాజెక్టులు..

(మొదటిపేజీ తరువాయి)

లైన్ మంజూరు చేశామని పేర్కొన్నారు. ప్రతి యేటా 55 కిలోమీటర్లు రైల్వే లైన్ వేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోడీ స్వయంగా ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ ప్రారంభించారని కిషన్ రెడ్డి తెలిపారు. 2022లో తెలంగాణ ప్రభుత్వం, నిర్లక్ష్యం సహాయ నిరాకరణ కారణంగా.. దాదాపు 700 కిలోమీటర్

కాంగ్రెస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరు

- పోరాటం ప్రజలది.. బాగుపడ్డది కేసీఆర్ కుటుంబం
- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌నే మోసం చేసిన కేసీఆర్
- గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లు ఇవ్వాలి
- కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్



హుస్నాబాద్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): కాంగ్రెస్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కరీంనగర్ మాజీ ఎంపీ, బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. అక్కనపేట మండలంలోని చౌటపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ గ్రామానికి కాంగ్రెస్ కార్యక్రమంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రజలు పోరాటం చేస్తే బాగుపడ్డది మాత్రం ఒక్క కేసీఆర్ కుటుంబమే అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌నే కేసీఆర్ మోసం చేసారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చిందని ఆయన గుర్తు చేసారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ కోసం కొట్లాడి తెచ్చుకుంటే ఇప్పటికి ప్రజల జీవితాలు మారలేదన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ఆర్‌తో శంకుస్థాపన చేసాడని ఆయన గుర్తు చేసారు. కుర్చీ వేసుకుని ప్రాజెక్టును కడతామన్న కేసీఆర్ పదేండ్లు గడుస్తున్న ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అసమర్థతతోనే గౌరవెల్లి ప్రాజెక్టులో నీళ్లు రావడం లేదన్నారు. సిద్దిపేట జిల్లాలో గౌరవెల్లి ప్రాజెక్టు తర్వాత ప్రారంభించినా మల్లన్నసాగర్ ప్రాజెక్టును పూర్తి చేసారు కానీ గౌరవెల్లిని పూర్తి చేయడంలో మాత్రం బీఆర్ఎస్ సర్కార్ పూర్తిగా విఫలమయ్యిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ హయంలోనే 80 శాతం పనులు పూర్తి చేసినప్పటికి ఈ పదేండ్లలో గౌరవెల్లి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. యువతకు సకాలంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఒకసారి అవకాశమివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డీసీసీ కార్యదర్శి చిత్తారి రవీందర్, అక్కనపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

బీజేపీని ఓడించడమే మా లక్ష్యం

- తలకాయ కిందికి కాళ్లు మీదికి పెట్టినా జమిలి ఎన్నికలు జరగవు
- మోడీ సర్కార్ కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుంది
- పెట్రో ఉత్పత్తులను జిఎస్టీలోకి ఎందుకు తీసుకురాలేదు
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌ఎరడ్డి

హుస్నాబాద్, సెప్టెంబర్ 03, మనం న్యూస్: బీజేపిని ఓడించడమే ఇండియా కూటమి లక్ష్యమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్‌లో ఆదివారం మీడియా సమావేశం సిపిఐ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅ తిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో జమిలి ఎన్నికల గురించి వాడి వేడిగా చర్చ జరుగుతుందన్నారు. జమిలి ఎన్నికలు గతంలోనూ జరిగాయని, ఇవేమీ కొత్త కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2014లోనూ జమిలి ఎన్నికలు జరిగాయన్నారు. 2018లో కేసీఆర్ ముందస్తుకు పోవడంతో జమిలి ఎన్నికలు దూరమయ్యాయన్నారు. జమిలి ఎన్నికల విషయంలో మోడీ సర్కార్ కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు ఉందన్నారు. రానున్న రెండు మూడు నెలల్లో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనుండగా మిగతా రాష్ట్రాల్లో ముందస్తుకు వస్తేనే జమిలి ఎన్నికలు సాధ్యమవుతాయని తెలిపారు. తలకాయ కిందికి పెట్టి కాళ్లు మీదికి పెట్టినా దేశంలో ఒకేసారి జమిలి ఎన్నికలు జరపడం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఒకే దేశం, ఒకే నినాదం అంటూ మోడీ ఎవరి చెవుల్లో పువ్వులు పెడుతున్నాడు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రో ఉత్పత్తులను జిఎస్టీ పరిధిలోకి ఎందుకు తీసుకురాలేదని ఆయన దుయ్యబట్టారు. జిఎస్టీ పరిధిలోకి తీసుకువస్తే పెట్రోల్ ఉత్పత్తుల ధరలు తగ్గే అవకాశం ఉందని ఆయన తెలిపారు. బీజేపి హటావో దేశ్ కో బచావో అనే నినాదంతో దేశంలో 28 రాజకీయ పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడిందన్నారు. 2018లో బీజేపి కేవలం 37.5 శాతం ఓట్లతనే అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రతిపక్షాల ఓట్లు చీలకుండా ఏకమవడం జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నాడని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ ఏకపక్షంగా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడంతోనే మేము దూరమయ్యామని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌తో పొత్తులకు సంబంధించి ఐదు ఎమ్మెల్యే స్థానాలను అడిగామన్నారు. మునుగోడు, కొత్తగూడెం, హుస్నాబాద్, బెల్లంపల్లి, వైరా స్థానాలు ఇస్తేనే పొత్తుకు ఓకే అంటామన్నారు. సీట్ల సర్ధుబాటు కుదరకపోతే ఒంటరిగానే పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈనెల 17న అనభేరి విగ్రహం నుండి మహమ్మదాపూర్ గుట్టల వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున సిపిఐ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, నాయకులు, యెడల వనేష్, స్వరూప, కోయ్య కొమురయ్య తదితరులున్నారు.

తొమ్మిదేళ్లైనా అల్వాల బ్రిడ్జి కట్టలేదు

- అల్వాల బ్రిడ్జి నిర్మిస్తామని ఫోటోలు దిగిన ఎంపి, ఎమ్మెల్యేలు ఎక్కడ?
- ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వం ఎందుకు
- ముత్యంరెడ్డి ముందుచూపుతోనే వాగ్గడ్డ బ్రిడ్జి నిర్మాణం
- కాన్గల్ ధూంధాంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, సెప్టెంబర్ 03, మనం న్యూస్: వర్షాకాలంలో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న అల్వాల బ్రిడ్జి నిర్మాణం తెలంగాణ తెచ్చుకొని తొమ్మిదేళ్లు గడిచినా పూర్తి చేయకపోవడం తెలంగాణ ప్రభుత్వ వైఫల్యం కాదా అని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం సాయంత్రం తొగుట మండలం కాన్గల్ గ్రామంలో నిర్వహించిన ధూంధాం కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు బషీరొద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఎంతో అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం వర్షాకాలంలో కూడవెల్లి వాగు ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తే మిరుదొడ్డి, దౌల్తాబాద్, రాయపోల్, చేగుంట మండలాలకు చెందిన ప్రజలు సిద్దిపేట జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్య ఎంపి ప్రభాకర్‌రెడ్డికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. కోర్టు కేసు సమస్యను మధ్యవర్తిత్వం చేసి రైతు భాస్కర్‌రెడ్డిని ఒప్పించామని పోటీలు పడి ఫోటోలు దిగిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావులు మూడేళ్లుగా ఎక్కడికి వెళ్లారని, ప్రజా సమస్యలు పట్టని ఈ ఎంపి, ఎమ్మెల్యేలను రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ముత్యంరెడ్డి హయాంలో వెంకట్రావుపేట రోడ్డు గుండా వాగ్గడ్డ వద్ద ఉన్న బ్రిడ్జి వల్ల రోడ్డు దాటడం ఇబ్బందిగా ఉంటే చందాపూర్ రోడ్డు మార్గంలో ఏడాదిలోనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల సమస్యలు తీర్చిన ఘనత మ్యుం రెడ్డికే దిక్కందన్నారు. గడిచిన తొమ్మిదేళలో తొగుట మండలం పూర్తిగా వివక్షకు గురైందని, స్వర్గీయ ముత్యంరెడ్డి ఎంతో ముందుచూపుతో తొగుట మండలం ఏర్పాటు చేస్తే నేడు మండల ఉనికికే ప్రమాదం తెచ్చారని విమర్శించారు. నిరుపేదలు కళ్యాణ మండపంలో వారి బిడ్డల పెళ్లిలు చేయాలంటే ఎంతో ఖర్చవుతుందని గ్రహించి తొగుటలో టిటిడి కళ్యాణ మండపం కట్టిస్తే మల్లన్న సాగర్ ప్రాజెక్టులో పోయిన కళ్యాణ మండపంను ఎందుకు తిరిగి కట్టించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, రెండు లక్షల పంట రుణాలను మాఫీ చేస్తామని, వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు గిట్టుబాటు ధరలు పెంచుతామన్నారు. కావున ప్రజలు వచ్చే ఎన్నికల్లో బీజేపి, బిఆర్ఎస్‌లను ఇంటికి సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతా నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, నాయకులు కొండల్‌రెడ్డి, ముదికె స్వామి, భూపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, చెరుకు విజయ్‌రెడ్డి, బి. స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కుటుంబ పాలన

- గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే
- బిసి బంధు దళితబంధు బిఆర్ఎస్ నేతలకే ఇచ్చారు
- బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి

హుస్నాబాద్, సెప్టెంబర్ 03, మనం న్యూస్: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన నడుస్తుందని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గాంధీనగర్ గ్రామంలో పలువురు యువకులు, గ్రామస్తులు బీజేపిలో చేరారు. వారికి ఆయన బీజేపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కేవలం బిఆర్ఎస్ నేతలకు, కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. పాలిటెక్నిక్ కళాశాలలో అర్హత ఆధారంగా స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో హుస్నాబాద్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు బీజేపి కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, కో కన్వీనర్ జనగామ వేణు గోపాల్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి సంపత్ నాయక్, సీనియర్ నాయకులు సంపత్‌రావు, మండల కార్యదర్శి కుమార స్వామి, మండల కార్యదర్శి పోలు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు సందీప్, శ్రీధర్, గంటల సంపత్, మేదిని రాజ్‌కుమార్, పోలవేణి రవిందర్, పోలవేణి వినయ్, చామంతుల వినేష్, పోలు సునీల్, పండుగ చంద్రం , అన్నవరం శ్రీనివాస్, పెసర సుధాకర్, పేరాల వెంకటేష్, చుంచు సంపత్, నంగునూరు సంపత్ చెంచు కనకయ్య, పండుగ యాదగిరి, గంటల రాజేందర్, పోలు మొండయ్య, గంటల సారయ్య, పోలవేణిరాజు, శివరాత్రి రాకేష్, మైస రాజు, ప్రభాకర్, పోలవేణి రామ, పలువురు మహిళలకు బీజేపి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రాజీయే.... రాజమార్గం

చిన్నకోడూరు, సెప్టెంబర్ 03, మనం న్యూస్: రాజీయే రాజమార్గమని ఎస్ఐ సుభాష్ గౌడ్ అన్నారు. నేటి నుండి తొమ్మిదవ తేదీ వరకు సిద్దిపేట కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉంటుందన్నారు. గొడవలు వద్దు, రాజీలు ముద్దని, వివాదాలు పెంచుకునే కొద్ది జీవితకాలం కొనసాగుతూనే ఉంటాయన్నారు. కలిసి నిర్ణయం తీసుకున్నప్పుడే సమస్యలు సమసిపోతాయన్నారు. వివాదాలు కావాలా, రాజీలు కావాలో ప్రశ్నించుకోవాలన్నారు. క్షణికావేశంలోనే నేరాలు ఎక్కువ జరుగుతాయని, చేసిన తప్పును ఒప్పుకోవడానికి మించిన ప్రాయశ్చిత్తం లేదన్నారు. కక్షిదారులు క్షమగుణం కలిగి క్షమిస్తే చాలా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. లోక్ అదాలత్ గురించి తెలియని వారికి తెలిసేలా చేసి కేసుల పట్ల కాంప్రమైజ్ చేసుకునేలా చైతన్యం తీసుకురావాలన్నారు.

మృతుని కుటుంబానికి గ్రామ సేవా కమిటీ ఆర్థిక సాయం

తొగుట, సెప్టెంబర్ 03, మనం న్యూస్: తొగుట మండలం పెద్ద మాసంపల్లి గ్రామానికి చెందిన వడ్డెర బోదాసు శ్రీనివాస్ అకాల మరణం చెందడంతో గ్రామ సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సేవా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెద్ద మాసంపల్లి గ్రామ సేవా కమిటీ సభ్యులు బృందం మృతుని కుటుంబానికి రూ. 7, 500లు ఆర్థిక సాయంతోపాటు 50కిలోల బియ్యం అందించడం జరిగిందన్నారు. గ్రామంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సొంత డబ్బులతో తమకు తోచిన విధంగా సాయం చేయాలని నిర్ణయించి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, మానవత్వం మరిచిపోతున్న ఈ రోజుల్లో తోటి వారు కూడా కుటుంబసభ్యులు అనుకొని సహృదయంతో బాధిత కుటుంబాలకు సహాయం చేస్తూ తమ ఉదారతను చాటుకున్నామని తెలిపారు. ఈ విధంగానైనా బాధిత కుటుంబానికి సహాయం చేసి వాళ్లకు ఆత్మస్థైర్యం, ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సామాజిక సేవతో ముందుకు వెళ్తున్న గ్రామ సేవా కమిటీని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

చేర్యాలలో పోలీసుల వాహనాల తనిఖీలు

చేర్యాల, సెప్టెంబర్ 03, మనం న్యూస్: చేర్యాల పట్టణ కేంద్రంలో సిఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని 14 వాహనాలను, మైనర్ డ్రైవింగ్ చేస్తున్న ఒకరిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానా వేశారు. సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత ఆదేశానుసారం ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు.

రాష్ట్ర ఖోఖో జట్టులో పాల్గొన్న గుడికందుల బాలిక

తొగుట, సెప్టెంబర్ 03, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఖోఖో జట్టులో తొగుట మండలం గుడికందుల గ్రామానికి చెందిన బాలిక పాల్గొని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. గుడికందుల గ్రామ ఉప సర్పంచ్ మల్లుగారి శ్రీకాంత్‌రెడ్డి కూతురు శ్రీనిధి హైదరాబాద్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలకు చెందిన ఖోఖో మ్యాచ్‌లో పాల్గొనగా తెలంగాణ జట్టు విజయం సాధించింది. సిద్దిపేట జిల్లా తడకపల్లి విద్యారణ్య ఆవాస విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న శ్రీనిధి ఖోఖో క్రీడలో ప్రతిభ కనబరిచి జిల్లా నుండి రాష్ట్ర జట్టుకు ఎంపికై తెలంగాణ జట్టు విషయంలో కీలక భూమిక పోషించింది. ఖోఖో ఆటలో ప్రతిభ కనబరిచిన శ్రీనిధిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

చేర్యాల, సెప్టెంబర్ 03, మనం న్యూస్: చేర్యాల మండల కేంద్రంలోని పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ పోచంపలిల శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం స్థానిక షాదీఖానా ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులతో ఆప్యాయంగా మాట్లాడారు. రాష్ట్రంలో మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించబోతుందన్నారు. కార్యకర్తలు పట్టుదలతో పని చేయాలని కోరారు. వారి వెంట చేర్యాల ఎంపిపి ఉల్లంపల్లి కరుణాకర్, బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ మంగోలు చంటి, ఎంపిటిసిలు మిట్టపల్లి సులోచన శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగుల లక్ష్మినర్సయ్య, బిఆర్ఎస్ మహిళ మాజీ పట్టణ అధ్యక్షురాలు పచ్చిమడ్ల మానస గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎండి. నాజర్, బిఆర్ఎస్ నేతలు బొమ్మగోని రవిచంద్ర గౌడ్, బొమ్మగోని శ్రీనివాస్ గౌడ్, చంద శ్రీకాంత్, బాచి పాల్గొన్నారు.

కళ్యాణం... కమనీయం



చిన్నకోడూరు, సెప్టెంబర్ 03, మనం న్యూస్: ఎంపిపి మాణిక్యరెడ్డి కూతురు వివాహం సిద్దిపేటలోని పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహానికి మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

సిరిసినగండ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

కొండపాక, సెప్టెంబర్ 03, మనం న్యూస్: కొండపాక మండలం సిరిసినగండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, గ్రామ సర్పంచ్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామాధ్యక్షుడిగా చెంది కర్ణాకర్, ఉపాధ్యక్షులుగా డిజే నర్సింలు, కార్యదర్శిగా బాబు, సలహాదారుగా ప్రశాంత్, యువజన అధ్యక్షులుగా కనకమల్లు, ఉపాధ్యక్షులుగా వంశీ, కార్యదర్శిగా వేముల నరేష్, సలహాదారులుగా భాను, నరేష్, మైనార్టీ విభాగం అధ్యక్షులుగా సలీమ్, ఉపాధ్యక్షులుగా కలీల్, కార్యదర్శిగా అఫ్రాఫ్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. సిరిసినగండ్ల మాజీ ఎంపిటిసి నందాల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు గణపతిరెడ్డి, నర్సింలు, సుధాకర్, ఆరిఫ్, నరేష్, సాయి, విజయ్, భాను, మహేష్ పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులకు ఎంపిపి కర్ణాకర్ శంకుస్థాపన

చేర్యాల, సెప్టెంబర్ 03, మనం న్యూస్: చేర్యాల మండలంలోని పాత దొమ్మాట గ్రామంలో ఎంజిఎస్ఆర్‌జిఎస్ నిధుల కింద మంజూరైన రూ. 10 లక్షల నిధులతో ఆదివారం రోజున ఎంపిపి, ఎంపిటిసి, సర్పంచ్‌లు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పుల్లంపల్లి కర్ణాకర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రతి ఎంపిటిసికి రూ. 10 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. వీటి ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తాండ్ర నవీన్‌రెడ్డి, నాయకులు గూడూరు బాలరాజు, మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల లక్ష్మి నర్సయ్య, వెలుముల నరసింహులు, మహిళా అధ్యక్షురాలు మంజుల ఒగ్గు రాములు, దుబాల లక్ష్మారెడ్డి, నర్సింలు, వెంకట నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట గడ్డపై వెలగనున్న పరం'జ్యోతి'

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో మొదటి వరుసలో డా జన్ను పరంజ్యోతి
- కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం

పర్వతగిరి,(వర్ధన్నపేట), సెప్టెంబర్ 03. మనం న్యూస్ : ఓరుగల్లు దళిత బిడ్డ డా జన్ను పరంజ్యోతి స్థానిక ప్రాంతంపై, సంస్కృతీ, సంప్రదాయాలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి తాను నెలకొల్పిన విద్యాసంస్థల ద్వారా లక్షలాది మంది విద్యార్థులను ప్రత్యక్షంగా, పరోక్షంగాను తీర్చిదిద్దిన విద్యావేత్త. జాతీయ అంతర్జాతీయ స్థాయి వేదికలపై స్ఫూర్తి దాయకమైన ఉపన్యాసాలతో యువతను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, విద్యావేత్తలను కార్యసాధకులుగా దిశానిర్దేశనం చేసిన మార్గదర్శకులుగా వీరు సుపరిచితులు. విద్యావేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, అణగారిన వర్గాల పక్షపాతిగా జనమెరిగిన వ్యక్తి పరంజ్యోతి.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నేపథ్యం :

దోపిడికి, వంచనకు గురైన తెలంగాణలో అణగారిన దళిత, బడుగు బలహీన వర్గాల వెనకబాటుతనానికి శాశ్వత పరిష్కారం ప్రత్యేక రాష్ట్రం అని పరంజ్యోతి భావించారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ వద్ద శిష్యరికంలో విద్యార్థి దశ నుంచే సీకేఎం కళాశాలలో తెలంగాణ ఉద్యమ సాధనలో వీరు భాగస్వామ్యం అయ్యారు. తెలంగాణ భాష, సంస్కృతి, సాహిత్యాలపై మక్కువతో, ప్రజాకవి కాళోజీ, దాశరథీ, దేవులపల్లి రచనలతో ప్రభావితమై, ప్రొ.జనార్దన్ తో సహచర్యం, కొండా లక్ష్మణ్ బాపూజీల సారథ్యంలో రాష్ట్ర సాధన కోసం తన వంతు పాత్రను పోషించారు. పరంజ్యోతి మంచికవి, ఉపన్యాసకులు, గేయ రచయితకూడా. తనకలం, గళంతో రెండింటిని సమన్వయ పరిచిన ఉద్యమ ఉక్రోశంతో ఉవ్వెత్తునలేచిన ఉద్యమ కెరటంలా రాష్ట్ర సాధనకై చేపట్టిన ఉద్యమంలో వీరు ముందువరుసలో నిలిచి, నడిచారు. సామాజికస్పృహతో సమసమాజ స్థాపన సంకల్పంతో మేధావులను, సామన్యులను సమన్వయం చేస్తూ ఉద్యమంలో నడిపించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలను ఐక్య పరిచి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సకల జనుల సమ్మెలో విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనేలా కృషి చేశారు.

తెలంగాణ మేధావుల ఫోరంతో ఢిల్లీలో ..

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ మేధావుల ఫోరం ద్వారా ఢిల్లీలో నిర్వహించిన పలు సదస్సులలో పాల్గొని వివిధ రాజకీయ పార్టీల నేతలను, పత్రికలు, మీడియా అధిపతులను తెలంగాణకు అనుకూలంగా మార్చడంలో విశేష కషి సల్పినారు. ఈ సదస్సులలో వీరు ప్రసంగించిన తీరును, స్పష్టతను సభికులు ఎంతగానో ప్రశంసించేవారు.

మొదటి నుంచి కాంగ్రెస్ వైపే :

ఉమ్మడి వరంగల్ జిల్లాలో డా. జన్ను పరంజ్యోతి కుటుంబం మొదటి నుంచీ కాంగ్రెస్ పార్టీ కుటుంబంగా సుపరిచితులే. 1980లో కేంద్ర మాజీ మంత్రి కమాలుద్దీన్ అహ్మద్, ఎంపి రామసహాయం సురేందర్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీలో వీరు క్రియాశీల సభ్యులుగా ప్రతి ఎన్నికలలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారు. వీరందించిన సేవలకు గుర్తింపుగా, వీరి నాయకత్వ లక్షణాల వల్ల ఎన్నో పదవులను, నియామకాలను పొందారు. ఆంధ్రప్రదేశ్ టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు, సీకేఎం కాలేజ్ స్టూడెంట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, వరంగల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, నేషనల్ ఇనిషియేటివ్ ఫర్ క్వాలిటీ స్కూల్స్ కమిటీ కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రధాన సలహాదారుడు, దళిత రత్న విద్యావేత్త, తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహరించారు. జన్ను పరంజ్యోతి ప్రస్తుతము నేషనల్ ఇండిపెండెన్స్ స్కూల్స్ అలయెన్స్ ఉపాధ్యక్షునిగా కొనసాగుతున్నారు.

విదేశాలలో విద్యారంగంపై అధ్యయనాలు :

విద్యా విధానంలో నిరంతరం కొత్త ఒరవడిని తెలుసుకొని నూతన ఆవిష్కరణలు చేయడానికి సామాజిక, రాజకీయ సేవారంగాల్లోని వైఫల్యాల వలన నష్టపోతున్న పట్టణ, గ్రామాల్లో సామాన్య ప్రజలను చైతన్య పరచడానికి డా. జన్ను పరంజ్యోతి ఎన్నో విదేశాలలో పర్యటనలు చేశారు. నేపాల్, కెన్యా, సింగపూర్, మలేసియా, అమెరికా, మెక్సికో, థాయిలాండ్, శ్రీలంక, రష్యా, అజర్ బైజాన్, ఇంగ్లాండ్ తదితర దేశాలను సందర్శించి, పరిశీలన, అధ్యయనం ద్వారా నేర్చుకున్న జ్ఞానంతో వారి అనుభవాన్ని రంగరించి ఆవిష్కరించిన నూతన విధానాలు విద్యార్థులకు, విద్యా సంస్థలకు, సమాజంలోని సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేశాయి. ప్రపంచంలోని అత్యుత్తమ యూనివర్సిటీలు లండన్ లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో, ఆక్స్ఫర్డ్, అమెరికాలోని హార్వర్డ్, ఎంఐటీ యూనివర్సిటీల్లో వీరిచ్చిన ఉపన్యాసాలు అక్కడి న్యూరాలజీ సైంటిస్ట్ లతో వీరు చేసిన చర్చలు విద్యారంగానికి భవిష్యత్తులో తప్పక ఉపయోగపడగలవని పేర్కొన్నాడు.

ఆచరణలో డా బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలు పొందిన అవార్డులు :

డా బాబా సాహెబ్ అంబేడ్కర్ రచనలు జీవితాన్ని అధ్యయనం చేసిన డా. జన్ను పరంజ్యోతి వారి అడుగు జాడలలో నడుస్తూ అంబేడ్కరిజం, జ్యోతిబాపు పూలే, కాన్షిరాం మహాశయుల బాటలో పయనిస్తున్నారు. వీరు అందించిన సేవలను గుర్తించి అనేక అవార్డులను ప్రభుత్వాలు ప్రభుత్వేతర సంస్థలు అందించి సత్కరించారు.

వాటిలో కొన్ని ముఖ్యమైనవి..

1997లో ఉత్తమ విద్యాలయం అవార్డు
2000లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు
2007లో హనరరీ డాక్టరేట్, ఎమరె టీస్ స్కాలర్స్ అవార్డు
2014లో ఆచార్యదేవోభవ అవార్డు.
2015లో తెలంగాణ ప్రభుత్వంచే దళిత రత్న అవార్డు.
2015లో 'అంతర్జాతీయ విద్యావేత్త' అవార్డు థాయిలాండ్‌లో.

టీవీ చర్చా వేదికల్లో ..

విద్యారంగ సమస్యలపై ప్రముఖ టీవీ చానళ్ళలో జరిగేచర్చా గోష్ఠిలో విద్యారంగ నిపుణులు ఐఐటీ రామయ్య, విశ్రాంతి ఐఏఎస్ ఆఫీసర్లు జయప్రకాశ్ నారాయణ, జేడి లక్ష్మినారాయణ వంటి ప్రముఖులతో పాటు పలుఅంశాలపై, విద్యారంగ సమస్యపై, విధివిదానాలపై, కీలక సూచనలను ప్రతిపాదిస్తూ మన్ననలు పొందారు డా.జన్ను పరం జ్యోతి. 1990 నుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభ్యసన విధానాలపై, నైపుణ్యాల పెంపుదలపై, బోధనా పద్ధతులపై, పిల్లల పెంపకంపై వందలాది సదస్సులు నిర్వహించారు.

స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు

నోబెల్ హ్యూమన్ (మానవవనరులు ఆర్గనైజేషన్) సంస్థ అధ్యక్షుడిగా, బేస్ అధ్యక్షుడిగా, శ్యామారి ఫౌండేషన్ చైర్మన్ కొనసాగుతూ పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డా.జన్ను పరంజ్యోతి కరోనా సమయంలో అందించిన 45 రోజుల ఆహార కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. డా బిఆర్ అంబేడ్కర్ ఆలోచన విధానాలను, వారి ఆశయాలను అనుసరిస్తూ ప్రభుత్వ ఫలాలను ప్రతీ ఒక్కరు అనుభవించాలంటే చిన్న రాష్ట్రాలతోనే సాధ్యమని భావించారు. సోనియాగాంధీ తోనే తెలంగాణ రాష్ట్ర కల సాకారమైన సత్యాన్ని సామాజిక న్యాయంగా మార్చి తెలంగాణ ప్రజలకు అందించే శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. కాగా వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డా జన్ను పరంజ్యోతి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో అందరి మద్దతు కోరుతున్నారు. నిజాయితీ, నిబద్ధత గల డా. జన్ను పరంజ్యోతిని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అహ్వానిద్దాం. ఆదరిద్దాం. గెలుపు బావుట ఎగురవేద్దాం. సోనియమ్మకు, రాహుల్ గాంధీకి, రేవంత్ రెడ్డికి జన్ను పరంజ్యోతి విజయాన్ని ఒక అపురూప బహుమతిగా వర్ధన్నపేట ప్రజల పక్షాన సమర్పిద్దాం అని అన్నారు. వర్ధన్నపేటగడ్డపై పరంజ్యోతి విజయం తథ్యమని, కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజలు, జన్ను పరంజ్యోతి అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్మెట్ట, సెప్టెంబర్ 03, మన న్యూస్ : మండలంలోని హనుమంతపూర్‌కు చెందిన ఇరుగుసిద్ధి మల్లయ్య 69 అనారోగ్యంతో ఇటీవల మతి చెందాడు కాగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి మతుని కుటుంబానికి ఆదివారం రూపాయలు పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు బనక శివరాజ్ యాదవ్, జిల్లా సీనియర్ నాయకులు జిల్లెల్ల సిద్ధారెడ్డి, మోటే శ్రీను, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

పర్వతగిరి, సెప్టంబర్ 03, మనం న్యూస్ : మండలంలోని వడ్లకొండ గ్రామంలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన స్థానిక సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన సుజాత పాఠశాల యాజమాన్యం విద్యార్థులు

హసన్‌పర్తి, ఆగస్టు 03, మనం న్యూస్ : హైదరాబాదులోని గాంధీ భవన్‌లో గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్‌ను శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణతో ఆమెను కలిశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గవర్నర్కు సంకల్ప కంకణం కట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ గవర్నర్ను హసన్పర్తికి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్కు ప్రిన్సిపల్ శాంతంగా పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన హరిత మిత్ర ,పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా చేస్తున్న పర్యావరణహిత కార్యక్రమాలకు పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో తెలిపారు. ఈ సందర్భంగా శాంతారాం కర్ణ మాట్లాడుతూ తమ పాఠశాల, పర్యావరణ మిత్రఆధ్వర్యంలో 22 సంవత్సరాల నుండి వివిధ గ్రామాలలో దేవాలయా విద్యార్థుల ఇండ్లలో సుమారు 24 వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచిత పంపిణీ కాలుష్య నివారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను చేపట్టినందుకు నాని మాజీ

రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చేతుల మీదుగా పర్యావరణ మిత్ర అవార్డు అందుకున్నట్లు తెలిపారు.

రేపు ఆరూరి గట్టు మల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

హసన్‌పర్తి, ఆగస్టు 03, మనం న్యూస్ : మనబడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఈనెల ఐదున వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా గురుపూజోత్సవం భాగంగాఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు మనబడి మన బాధ్యత కన్వీనర్ దోమ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట శాసనసభ్యులు రమేష్ ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరిగే గురుపూజోత్సవం కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్, మల్లారెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, 55వ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, సీతంపేట సర్పంచ్ జనగాం శరత్ కుమార్, సీతంపేట మాజీ సర్పంచ్ భర్త మండల

పార్టీ ప్రధాన కార్యదర్శి చిర్ర తిరుపతి గౌడ్, హసన్పర్తి పిఎసిఎస్ డైరెక్టర్ మేక భగవాన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుభాష్ గౌడ్, నాయకులు మదన్ గౌడ్, కథలు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

- తహసీల్దారు మున్న నూరి వెంకన్న

నర్మెట్ట, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసు కోవాలని తహసిల్దారు మున్ననూరు వెంకన్న తెలిపారు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆదివారం పరిశీలించిన ఆయన బి ఎల్ఓలకు పలు సూచనలు చేశారు. ఓటర్ జాబితాలో సవర ణలకు కొత్త ఓటరుగా నమోదుకు ఈ నెల 19 వరకు అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన ఆర్ఐ సాయిబాబా బిఎల్ఓలు చిర్రా వెంక ట్ రెడ్డి, శ్వేత, శ్యామల, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

నర్మెట్ట, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : మండలంలోని మల్కాపేటలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు యూత్ అధ్యక్షుడిగా లకావత్ రామన్ ఉపాధ్యక్షుడిగా కిరణ్ ప్రధాన కార్యదర్శిగా భానోత్ తిరుపతి కోశాధికారి లకావత రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట మల్కాపేట గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్ లకావత్ లాలు నాయక్, ఉపసర్పంచ్ బాల్ సింగ్, మండల నాయకులు తేజావత్ మోహన్, బానోతు రమేష్, మాజీ సర్పంచ్ ఆరూరి అంజయ్య, బానోత్ సిద్దులు, తేజావత్ రాజ్, బానోత్ సురేందర్, దేవలపల్లి నవీన్, నందకిషోర్, దేవా నాయక్, బిచ్చ వెంకటేష్, భగవాన్, నాగేష్, రాజేష్, వంశీ పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి పరామర్శ

నర్మెట్ట, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : మచ్చుపహాడ్ కుచెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నూనె వెంకటయ్య (70) అనారోగ్యంతో ఆదివారం మతిచెందాడు కాగా జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి కొమరవెల్లి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమార స్వామి, హనుమంతపూర్ మాజీ సర్పంచ్ నాగంపల్లి శ్రీనివాస్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బుర్ర రాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి అంజయ్య, నర్మెట్ట యూత్ అధ్యక్షుడు ప్రజ్ఞా పురం శ్రీధర్ తదితరులు మతుని కుటుంబాన్ని పరామర్శించారు

బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

ఆత్మకూర్, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : బీఆర్ఎస్‌లోకి చేరికల పర్వం కొనసాగుతోంది. సీఎం కేసీఆర్ నేతత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు వచ్చి గులాబీ కండువాలు కప్పుకుంటున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం ఆగ్రంపాడ్ గ్రామానికి చెందిన బిజెపి గ్రామ అధ్యక్షులు నాంపల్లి రమేష్‌తో సహా పలువురు యువ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు కొత్తపల్లి నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపటిన అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు.పార్టీలో చేరిన వారిలో నాంపల్లి రమేష్‌తో పాటు విష్ణు వర్ధన్, మహేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తోట కిరణ్, గంగుల అనిల్, వంశీ యాదవ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌కు పెళ్ళి రోజు శుభాకాంక్షలు తెలిపిన చాగంటి రమేష్

బాలసముద్రం, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : బాలసముద్రం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ భారత రాష్ట్ర సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం రేవతి వినయ భాస్కర్ పెళ్లిరోజు సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల చాగంటి రమేష్ పూల మొక్కనందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సెలవులు తక్షణమే రద్దు చేయాలి

నర్మెట్ట, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి బ్రెమ్మోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలలకు ప్రకటించిన సెలవును తక్షణమే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం డిమాండ్ చేశారు. మం డలంలోని మల్కాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్త ల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజల కోసం పని చే యాల్సిన అధికారులు సీఎం కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందన్న నేపంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు సెలవు ప్రకటించడం అధికారులు పునరాలోచించి అవసరమైతే వల్మిడికి చుట్టుపక్కల గ్రామాల పాఠశాలలకు మాత్రమే సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ఓ జిల్లా నాయకులు రాంసింగ్ అనిల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యాకన్నా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- జిల్లాలో పోలింగ్ శాతం పెంచాలి
- ఆన్‌లైన్ ద్వారా లేదా ఫారం-6 ద్వారా గాని బిఎల్ఓ లను సంప్రదించి నమోదు చేసుకోవాలి
- ఈ నెల 19 వరకు అవకాశం : జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

వికారాబాద్, సెప్టెంబర్ 03, మనం ప్రతినిధి: అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి .నారాయణ రెడ్డి అన్నారు. ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పూడూరు మండలంలోని పూడూర్, మన్నెగూడ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కానీ యువతి యువకులను గుర్తించి ఓటరుగా వంద శాతం నమోదు చేయించాలన్నారు. సెప్టెంబర్, 19 వరకు అవకాశం ఉన్నందున ఇట్టి అవకాశాన్ని అందరూ వినియోగించుకునే విధంగా ఫారం -6 ద్వారా గాని లేదా వెబ్ సైట్ ఆన్ లైన్ ద్వారా గాని ఓటును నమోదు చేయించాలన్నారు. ఫారం -7 ద్వారా తొలగింపులు, ఫారం -8 ద్వారా మార్పులు చేర్పులు చేపట్టి సెప్టెంబర్,19 వరకు స్పష్టమైన తప్పులులేని ఓటరు జాబితాను రూపొందించాలని బిఎల్ఓలను కలెక్టర్ ఆదేశించారు. ముసాయిదా ఓటురు చెబుతాను ప్రజలు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉంచి పక్కా ఓటర్ జాబితా రూపకల్పనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిఎల్ఓలు నిర్వహించే రిజిస్టర్ లను, ఓటరు చెబుతాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డిఓ విజయ కుమారి, పూడూర్ తహసిల్దార్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ షెడ్ నిర్మాణానికి కొమ్ము కాస్తున్న అధికారులు?

- ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా షెడ్ నిర్మాణం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 3 (మనం న్యూస్): అక్రమ నిర్మాణాలకు ఎల్బీనగర్ జోన్ కేంద్ర బిందువుగా మారిపోయింది. చట్టం నియమ నిబంధనలు తుంగలో తొక్కుతూ అందిన కాడికి చీకటి ముడుపులు తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం పరిపాటి గా మారిపోయింది. ఎల్బీనగర్ నియో జకవర్గం బి.ఎన్.రెడ్డి డివిజన్ పరిధిలోని ప్లాట్ నెంబర్ 152, సర్వే నెంబర్ 38,39 సామ నగర్‌లో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి యదేచ్ఛగా తమ ఇష్టాను సారంగా షెడ్ నిర్మాణం పనులు కొనసాగిస్తున్నారు కొందరు అక్రమ నిర్మాణదారులు ఈ అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు వచ్చిన అటు వైపు కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు. అందుకు కారణం అందు కున్న చీకటి ము డుపులేనా అని కొందరు సామాజిక కార్యకర్తలు టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ షెడ్ నిర్మాణంపై అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.ఈ అక్రమ షెడ్ నిర్మాణం పట్ల అధికారులు ఏ విధంగా స్పందిస్తారో....చట్టం.. చూట్టంలా మారిపోతుందా? లేక, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందా మరో కథనంలో చూద్దాం.

దశాబ్ది ఉత్సవ నాయిని బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

ఎల్బీనగర్, సెప్టెంబర్ 03. (మనం న్యూస్): తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం దశాబ్ది ఉత్సవ నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం సభ పోస్టర్‌ను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాసమల్ల బాలకృష్ణ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రాం భవనంలో ఆత్మీయ సమ్మేళనం సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలో నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ముకుంట్ల అరవింద్ శర్మ, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

- ఘటన స్థలాన్ని పరిశీలించిన పట్టణ పోలీసులు

తాండూరు. సెప్టెంబర్ 03. మనం న్యూస్: వికారా బాద్ జిల్లా తాండూరులో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తిమృతి చెందిన ఘటన ఆదివారం రోజు చేటు చేసు కుంది. పట్టణ ఎస్సై అబ్దుల్ రావు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు పట్టణం కోడంగల్ రోడ్డు మార్గంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీ సమీపంలో సుమారు 30 ఏండ్ల వయస్సున్న యువకుడి శవం లభ్యమైనట్లు తెలిపారు. మృతుడు పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన బ్యాగరి లక్ష్మ ప్ప (30)గ గుర్తించామని చెప్పారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ వెల్లడించారు.

బంట్వారంలో పొంగి పొర్లిన వాగులు

బంట్వారం, సెప్టెంబర్ 03. మనం న్యూస్: వికారాబాద్ జిల్లా బంట్వారం మండల పరిధిలోని వాగులు వంకలు ఆదివారం ఉదయం నుండి చుట్టుపక్కల గ్రామాల నుండి మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర సమయంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.బంట్వారం నుండి రొంపల్లి గ్రామానికి వెళ్లాలి అంటే రెండో వాగోలు నాగవరం మరియూ రొంపల్లి గ్రామం వద్ద వాగులు దాటవలసి ఉంటుంది.బంట్వారం నుండి యాచారం గ్రామానికీ వెళ్ళే పరస్థితి ప్రస్తుతం లేదు. చిన్న చిన్న వాగులపై వంతెనలు లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి చిన్నచిన్న వాగులపై వంతెనలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించాలి

- డిఎస్పి శేఖర్ గౌడ్ నేతృతంలో సమీక్ష సమావేశం

తాండూరు, సెప్టెంబర్ 03. మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపత్యంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాండూరు డిఎస్పి శేఖర్ గౌడ్, చించోల్లి డీఎస్పీ బస్వరాజ్‌లు పేర్కొన్నారు. ఆదివారం తాండూరు డీఎస్పీ కార్యాలయంలో తాండూరు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో, కర్ణాటక రాష్ట్రం చించొల్లి, ముధేల్ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాండూరు డీఎస్పీ జి.శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో ఎన్నికలు ముగిసే వరకు బార్డర్ గ్రామాలన్ని నిఘా నీడలో ఉండాలన్నారు. మద్యం డబ్బులు, ఇతర అనుమానిత సామాగ్రి తరలించెందుకు ప్రయత్నిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గుర్తించిన అన్ని చెక్ పోస్ట్ ల వద్ద పోలీసు భద్రత సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో కర్ణాటక రాష్ట్రం ముద్గల్ సీఐతో పాటు, తాండూరు పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి, రూరల్ సీఐ రాంబాబు, ఎస్సులు, కర్ణాటక రాష్ట్ర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ రంగాన్ని కేంద్రం విస్మరించినా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

- ఆర్థికంగా ఎదుగుతేనే రాజకీయంగా రాణిస్తారు
- ఎం ఎల్‌సి ఎల్ రమణ

ఎల్బీనగర్, సెప్టెంబర్ 03. (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం టెక్స్ టైల్ ,హ్యాండ్లూమ్ రంగాన్ని విస్మరించిన, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని అండగా ఉంటుందని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. ఆదివారం సరూర్ నగర్ స్టేడియంలోనీ కొండా లక్ష్మణ్ బాపూ జీ ప్రాంగణంలో పద్మశాలి రాజకీయ శంఖారావం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్ రమణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ రమణ మాట్లాడుతూ రాజకీయ రంగంతో పాటు వ్యాపార రంగంలో కూడా పద్మశాలీల ఐక్యతగా ఉండాలి అన్నారు. ఐక్యతతోనే సత్ఫలితాలు సాధిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కుటుంబ సర్వేలో దాదాపు 17 లక్షల మంది పద్మశాలీలు ఉన్నట్లు తెలిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్ సహకారంతో రాష్ట్రంలోని చేనేత రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరిం చమన్నారు. రాజకీయ సామాజిక నిర్ణయాలను, సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే సహకరించే విధంగా కృషి చేస్తామన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమాల్లో కూడా పద్మశాలీల పాత్ర కీలకమన్నారు. మొట్టమొదటి చట్టసభల్లో ముగ్గురు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతో క్రియాశీలకంగా ఉంటూ రాష్ట్రం కోసం పోరాడరని వారి ఆశయ సాధన కృషి చేద్దాం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ నేతన్నలకు సెప్టెంబర్ నెల నుండి 3000 రూపాయలు ఇస్తున్నారు అని అన్నారు. మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్ మాట్లాడుతూ సరూర్నగర్ అంటేనే సిరిపురం యాదయ్య గుర్తొస్తాడని అన్నారు. పద్మశాలీల రాజకీయ చైతన్యం ఉన్నప్పుడే పార్టీలు పిలిచి టికెట్లు ఇస్తాయన్నారు. పద్మశాలీల బతుకులు బాగుపడాలంటే రాజ్యాధికారం తప్పనిసరి అన్నారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉంటేనే ఆత్మగౌరము ఉంటుందన్నారు. తీర్మానాలు: 8 శాతం జనాభా కలిగి ఉన్న పద్మశాలీలకు ఆరు అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలు, రాజకీయ పదవులను సమచిత వాటా. పంచాయతీ నుండి పార్లమెంటు స్థాయి వరకు సమచితస్థానం కల్పించాలి. పద్మశాలి సమాజాన్ని గుర్తించే రాజకీయ పార్టీలను మాత్రమే పద్మశాలి సమాజం గౌరవిస్తుంది ఆదరిస్తుంది. పద్మశాలిలకు అండగా ఉండనీ పార్టీలకు యావత్ పద్మశాలి సమాజం తమ ఓటు నోటాకు వేయాలని తీర్మానించారు. గతంలో ఉన్నటువంటి చేనేత జోలి శాఖను పునరుద్ధరించాలి.సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి. పద్మశాలి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వృత్తుల్లో కొనసాగుతున్న 90 శాతం పద్మశాలీలకు ఉపాధి, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపరచాలి. ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ రావు, కటకం నర్సింగరావు, గుజ్జ సత్యం, రాష్ట్ర మహిళా కార్యదర్శి రావిరాల సంధ్యారాణి, అఖిలభారత మహిళా అధ్యక్షురాలు వనం దుష్యంతుల, పున్నా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన నిరాహార దీక్ష

- పలు పార్టీల నుండి వస్తున్న మద్దతు

ఎల్బీనగర్ సెప్టెంబర్ 03, (మనం న్యూస్): స్థానికులకే అక్కడ ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ళులు మంజూరు చేయాలనిలేని పక్షంలో అక్కడ ఉన్న బాధితులకు అండగా ఉంటామని యల్‌బి నగర్ కాంగ్రెస్ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, యల్ బి నగర్ టీడీపీ ఇంచార్జి ఎస్ వీ కృష్ణ ప్రసాద్, యల్ బి నగర్ జనసేన ఇంచార్జి సాయి షీరీషా, యల్‌బి నగర్ బీఎస్ పీ ఇంచార్జి జక్క యాదగిరిలు డిమాండ్ చేశారు. నాగోల్ డివిజన్ పరిధిలో మిగిలిన ఇండ్లు అక్కడే ఉన్న బాధితులకు ఇవ్వాలని చేపట్టిన నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. అట్టి దీక్షకు మద్దతుగా నిలిచిన తదనంతరం వారు మాట్లాడుతూ ఎరుకల నాంచారమ్మ బస్తీలో గత 30 సంవత్సరాల నుంచీ నివాసం ఉంటున్న పేదలకు గత ఎలక్షన్‌లకు ముందు ప్రభుత్వ అధికారులు ఇక్కడ నివాసముంటున్న ఈ స్థలములో డబుల్ బెడ్రూం ఇల్లులు కట్టి, ముందు ఇక్కడ ఉన్న ఎరుకల కులస్థులకు డబుల్ బెడ్రూం ఇళ్లులు మంజూరు చేసిన తరువాత ఇతరులకు ఇస్తామని చెప్పి వారిని అక్కడినుంచి తరలించి ఇప్పుడు వారికి ఇవ్వక లాటరీ విధానంలో ఇస్తామని చెప్పడం దుర్మార్గమని, కచ్చితంగా మాటిచ్చిన విధంగా ఇక్కడ ఉన్న బహుజనుల కుటుంబాలకు మంజూరు చేసి స్థానికులకే డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని ప్రభుత్వంను కోరారు.లేని పక్షంలో వారికి అండగా ఉంటామని ధీమా వ్యక్తంచేశారు.ప్రభుత్వం జీహెచ్ ఎంసీ పరిదిలో లాటరీ రూపంలో విడుదల చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఎరుకల నాంచారమ్మ బస్తి వాసులకు కేటాయించకపోవడం తీవ్ర ఆందోళన కల్గించిందని, 288డబుల్ ఇండ్లలో ప్రస్తుతం 200 ఇండ్ల వరకు అందజేశా రని, మిగిలిన ఇండ్లను అక్కడే నివాసం ఉంటున్న ఇండ్లు రాని వారికే ఇవ్వాలనిలేని పక్షంలో తమ ఉద్యమం ఆగదని ఆగ్ర హం వ్యక్తంచేశారు. ఇక్కడ ఉన్న మిగిలిన ఇండ్లను స్థానికులకే ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత అధికార ప్రతినిధి సింగి రెడ్డి మురళీ దర్ రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, బుడ్డా సత్యనారాయణ దీక్షలో గంగయ్య, స్వామి, మల్లేష్, పాపమ్మ, వెంక న్న, రామకృష్ణ, అంజి , బుజ్జన్న, నాగయ్య, నర్సింహ, హేమలత, విజయశాంతి, అనిత, గురవమ్మా, కుమారి, వీరయ్య, వెంకన్న, రామంజి పాల్గొన్నారు.

కురిసిన వర్షం- రైతుల్లో హర్షం

- వికారాబాద్ జిల్లాలో భారీ వర్షం జిల్లాలో
- సగటున 54 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- నెల రోజుల తర్వాత కురిసిన వర్షంతో రైతుల్లో సంతోషం
- ఆలుగు పారిన కోటపల్లి ప్రాజెక్ట్

వికారాబాద్, సెప్టెంబర్ 03, మనం ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున 2:30 గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకు భారీ వర్షం కురిసింది. జిల్లాలోని కొటపల్లి, మోమిన్పేట, ధారుర్ పూడుర్, బంటవారం, మర్పల్లి మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదయింది. జిల్లాలను కోటిపల్లి మండలంలో అత్యధికంగా 104 మిల్లీ మీటర్ల వర్షపాతం కురిసింది. దీంతో ఈ మండలంలో ఉన్న జిల్లాలోని ప్రధాన మధ్యతరహ సాగునీటి ప్రాజెక్టు కోటపల్లి ప్రాజెక్టుల్లో పూర్తిస్థాయిలో నీరు చేరి ఆలుగు పారింది. సరిగ్గా నెల రోజుల క్రితం కనుమరుగైన వర్షం తిరిగి నెల రోజుల తర్వాత జిల్లాను పలకరించింది. దీంతో జిల్లాల్లో ముఖ్యంగా ఖరీఫ్ పంటలు సాగు చేస్తున్న రైతుల్లో ఆనందోత్సవాలు వ్యక్తమైనాయి. ముఖ్యంగా పత్తి కంది వరి తదితర ప్రధాన పంటలు రైతులు సాగు చేస్తున్నారు. జిల్లాల్లో దాదాపు 5 లక్షల ఎకరాల విస్తీర్ణంలో రైతులు ఖరీఫ్ పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో పత్తి పంట కూడా దాదాపు లక్ష 70 వేల ఎకరాల వరకు ఉండగా కంది పంట కూడా దాదాపు రెండు లక్షల ఎకరాల వరకు ఫాలో అవుతోంది. అలాగే వరి పంటను కూడా జిల్లాల్లో దాదాపు లక్ష ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. గత ఆగస్టు నెల చివరి వరకు జిల్లాల్లో రైతులు నాట్లు పూర్తి చేశారు. అయితే వర్షాలు జాడలేక బోర్లలో నీరు కూడా అంతంతంగా రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పంటలకు నిరం అందించలేక నానా అవస్థలు పడ్డారు. ముఖ్యంగా పత్తి కంది ప్రధాన పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. జూన్ రెండవ వారంలో విత్తుకున్న కంది పత్తి ట్రైర్లు ప్రస్తుతం రెండు నెలల దశలో ఉన్నాయ. ఈ తరుణంలో ముఖ్యంగా పత్తి పంటల్లో పూత కట్టే దశ అవడంతో ఈ దశలో నీరు అందగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు పలుచోట్ల పంటలు ఎండిపోయాయి. అయితే ప్రస్తుతం జిల్లాల్లో కురిసిన వర్షం వల్ల కాస్త పంటలకు ఉపశమనం కలిగినట్లయింది. జిల్లాలోని కోట్పల్లి ప్రాజెక్టులో 24 అడుగుల పూర్తిస్థా యి నీటిమట్టం చేరి ఆలుగు పారింది. ఈ ప్రాజెక్టు కింద 9,000 ఎకరాల ఆయకట్టు ఉంది. దీంతో ప్రస్తుతం రెండవ పంటకు రబీలో 5వేల ఎకరాల ఆయకట్టుకుంది అవకాశం ఉంది.

పేదరికానికి పెద్దదిక్కైన సన్నగారి కొండల్ రెడ్డి

మర్పల్లి, సెప్టెంబర్ 03. మనం న్యూస్ : వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోనీ దామస్తపూర్ గ్రామానికి చెందిన మంగలి అంజయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న యస్‌కేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సన్నగారి కొండల్ రెడ్డి. అయిదు వేల రూపాయలు పంపి ఆర్థిక సహాయం చేసి పూట గడవని ఎంతో మందికి పెద్ద కొడుకై నడుస్తున్నారు.అదే విధంగా నన్ను నమ్ముకున్న ప్రజలకు ఎల్లపుడూ దరిద్ర రేఖకు దిగువన ఉన్న వరెందేరికో యస్‌కేఆర్ ట్రస్ట్ ఎల్లపుడూ ఎలాంటి సహాయం చేయటానికి వెనకడుగు వేయదు అని ఆయన అన్నారు. అలాగే దామాస్తపూర్ మాజీ సర్పంచ్ స్వరూప యాదావ రెడ్డి, రెండు వేల అయిదు వందల రూపాయలు అలాగే బుచన్ పల్లి ఎంపీటీసీ అవుజిగారి బాల్ రెడ్డి.తనవంతు సహాయంగా రెండు వేల రూపాయలు స్థానిక మాజీ సర్పంచ్ స్వరూప యాదవ రెడ్డి. చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు నగదును అందజేసి ధైర్యం చేపడం జరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, మాణిక్యం, షాపురం అశోక్ రెడ్డి, పాశం రాములు, గడిల మోహన్ రెడ్డి.బేగారి మోహన్ గడిల, జైపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

బిఎల్ఓ కిట్లను అందజేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్

దౌల్తాబాద్, ఆగస్టు 03. (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని గోకఫసల్వాద్ గ్రామంలోని స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఏర్పాటుచేసిన ఓటరు నమోదు కేంద్రాలను ఆదివారం రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తనిఖీ చేశారు. అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకునేవారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకుని సంబంధిత కాపీని బిఎల్ఓలకు సమర్పించాలన్నారు. అనంతరం బిఎల్ఓలకు కిట్టను అందజేశారు .ఎమ్మార్వో విజయ్ కుమార్, ఆర్ ఐ చంద్రశేఖర్, కార్యదర్శి శ్రీధర్, బిఎల్ఓలు ఉన్నారు.

భారీ వర్షం.. పొంగి ప్రవహిస్తున్న వాగులు వంకలు

వికారాబాద్, సెప్టెంబర్ 03. మనం న్యూస్: వికారాబాద్ జిల్లాలో శనివారం సాయంత్రం నుండి ఆదివారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రధానంగా వికారాబాద్ పట్టణంలో దాదాపు ఏకధటి గారెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది. ఈ సందర్భంగా పట్టణంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. ధారూర్ మండలం దోర్నాల స్టేషన్ ధారూర్ గ్రామాల మధ్యలో ఉన్న కాగ్నానది కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు ఉధృత్వంగా ప్రవహించడంతో ధారూర్ నాగ సముందర్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలో వివిధ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షంతో వాగుల వంకలు పెద్ద ఎత్తున పొంగి పొర్లాయి. ఆదివారం సైతం వర్షం కురడంతో ప్రజలు బయటికి రాని పరిస్థితిఏర్పడింది. అకాల వర్షం కురవడంతో పంటలన్నీ నీటిలో మునిగిపోయాయి.

బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలి: మంత్రి

సూర్యాపేట, సెప్టెంబర్ 03, మనం ప్రతినిధి: రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేలా ముత్యలమ్మ చల్లని దీవెనలు ఉండాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ ఇంద్రవెల్లి ముత్యలమ్మ బోనాల సందర్భంగా బోనం ఎత్తి, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని, గ్రామ దేవతలను తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్టమైన ఆచారం కేవలం తెలంగాణలోనే ఉందని అన్నారు. బోనాల సమయంలో అమ్మవార్లు తమ ఇంటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులన్ని అమ్మ ఆశీస్సులతోనే దిగ్విజయంగా అమలు చేసుకుంటున్నామని తెలిపారు. గత పాలకుల హయంలో తాళ్లగడ్డ అభివృద్ధికి నోచుకోలేదని, ఇప్పుడు బంగారుగడ్డగా మారిందన్నారు. శాంతి భద్రతలు అధుపులో ఉన్నాయని, వీటికి తోడు వ్యాపారంగంలో సూర్యాపేట దినదినాభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇలాగే అభివృద్ధిలో రాష్ట్రం, పేట జిల్లా దూసుకుపోవాలని, అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఆయనతో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ గొపగాని వెంకటనారాయణ, చిరువెళ్ల శభరి, దుర్గయ్య, వెంకన్న, నాగయ్య, బాలసైదులు, శ్రీనివాస్, యాదగిరి, వేణు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

తిరుమలగిరి, సెప్టెంబర్ 03, మనం న్యూస్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి చట్టభద్రతను కల్పించాలని మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లగుంట్ల సోమయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారం వచ్చిన వందరోజుల్లోనే ఎస్సీ ఎబీసిడి వర్గీకరణ చేపడతానని బాజాపా హామీ ఇచ్చి నేటికి 9 సంవత్సరాలు గడుస్తున్న ఉలుకు పలుకులేకుండా కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజేపి మాట తప్పిందని తెలిపారు. ఈనెల 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో కచ్చితంగా వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా ఎస్సీ వర్గీకరణకు ప్రతిపక్ష పార్టీలు కుల సంఘాలు మద్దతు తెలపాలని కోరారు. 19న చలో డీల్లీ కార్యక్రమాన్ని మాదిగ ఉద్యోగులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంద్రవెల్లి ముత్యాలమ్మను దర్శించుకున్న పటేల్

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 03, మనం న్యూస్: జిల్లాకేంద్రం లోని తాళ్లగడ్డలో ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల వేడుకలలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆదివారం పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అమ్మవారి దీవెనలతో రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుస్తునాని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తానని హామి ఇచ్చారు. ఆయనతో ఆ పార్టీ నాయకులు పెద్ది రెడ్డి రాజా, గట్టు శ్రీనివాస్, శనగాని శ్రీనివాస్, పిల్లల రమేష్‌నాయుడు, నేరేళ్ల మధు, గిరి, సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్‌స్థాయి అధికారి అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సౌరశక్తి పరికరాలపై అవగాహణ

గరిడేపల్లి, సెప్టెంబర్ 3, మనంన్యూస్: మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో ఆదివారం సామాజిక విజ్ఞాన కళాశాల హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు రైతులకు సౌరశక్తి పరికరాల పై అవగాహణ కల్పించారు. సోలార్‌లైట్, సోలార్ ఇరిగేషన్ సిస్టం, సోలార్‌డ్రైయర్ ఏ విధంగా పనిచేస్తాయి, వాటి వలన కలిగే ఉపయోగాలు తదితర అంశాలపై రైతులకు అవగాహణ కల్పించారు. సౌరశక్తి వాడడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ రైతులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా పోతురాజు పునః ప్రతిష్ట

కోదాడ, సెప్టెంబర్ 03, మనం న్యూస్: మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో ఆదివారం పోతురాజు పునఃప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు వడ్డెర, గిరిజన,సంచార జాతుల సంఘం జాతీయ అధ్యక్షులు ఓర్సు వేంకటి రాజు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లబండ గూడెం గ్రామంలో మాల సోదరులు ఏర్పాటు చేసిన పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు, గ్రామ అభివృద్ధి కోసం మరియు సామాజిక. సేవా. ఇలాంటి దైవ. కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గుర్తు చేశారు, అంతే కాకుండా తనకు కోదాడ నుంచి బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ప్రకటిస్తే నల్లబండ గూడెం గ్రామంలో పోతురాజు గుడిని అద్భుతంగా నిర్మించి తన భక్తిని చాటూకుంటనని నల్లబండగూడెం గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.అనంతరం వేలంగి రాజు సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ మరియు ఈ కార్యక్రమ ఇంచార్జ్ గాధరి పుల్లారావు మరియు వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు మరియు బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఒకవైపు పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

- మరోవైపు కోటి వృక్షార్చన

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 3, మనం న్యూస్: నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ పిల్లర్ నుంచి జన్కో గెస్ట్ హౌస్ వరకు 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ రోడ్డు విస్తరణ పనులకారణంగా పచ్చనిచెట్లు నేలమట్టమవుతున్నాయి ఒకవైపు పచ్చని చెట్లపై గోడ్డలి వేటు పడుతుంటే మరోవైపు కోటి వృక్షార్చన చేసి చెట్లను నాటడం ఏ విధంగా సభబా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నో ఏళ్లకాలం నాటి చెట్టు సైతం ఆనవాళ్లను కోల్పోవాల్సి వస్తోంది.కాలని వాసులకు స్వచ్ఛమైన గాలిని అందించే దశాబ్దాల కాలం నాటి చెట్లు కనుమరుగవుతున్నాయి. స్వచ్ఛమైన గాలి, నీడను అందించే చెట్లు ఇప్పుడు రోడ్డు విస్తరణ పనుల కారణంగా నేలకొరగాల్సి వస్తోంది. 10 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ రోడ్డు మోడిఫికేషన్ పనులతో కాలనీ యొక్క రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి.మధ్యలో డివైడర్ తో ఈ రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. కార్యక్రమాన్ని మూడు నెలల్లో పూర్తి చేయనున్నారు.

వైభవంగా గంగమ్మతల్లి జాతర

- పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 3, మనం న్యూస్: యాదవుల ఆరాధ్యదైవమైన గంగమ్మతల్లి పండుగను ఆదివారం యాదవ కులస్తులు సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. పట్టణంలోని గోవిందపురం రోడ్డులో ఉన్న గంగమ్మ గుడి వద్ద తెల్లవారుజాము నుండే భక్తులు మొక్కులు చెల్లించి దర్శనం చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గంగమ్మతల్లి అమ్మవారిని పట్టువస్త్రాలతో, గజపూలమాలలతో అలంకరించి పసుపు కుంకుమ, పంచామృతాలతో అభిషేకాలు, పూజలు చేశారు. గంగమ్మతల్లికి మొక్కులు చెల్లించేందుకు డప్పుల నృత్యాలతో, మేళతాలాలతో నత్యాలు చేస్తూ, మహిళలలు బోనాలు, నీటి బిందెలు,గంపలు ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో గొర్రెపోతులను, మేకపోతులను, కోళ్లను అమ్మవారికి బలిహరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య,కౌన్సిలర్లు జక్కుల వీరయ్య, జక్కుల శంభయ్య, యాదవ సంఘం కుల పెద్దలు గొట్టే వెంకటరామయ్య, జక్కుల మల్లయ్య, యల్లావుల రాము, సైదులు, పచ్చిపాల ఉపేందర్, పాశం రామరాజు, సుంకరి శివరాం, జక్కుల నరేష్, గొట్టే నాగరాజు, గడ్డం వీరయ్య, పేరం నర్సింహ, జడ అంజి, కటారి శ్రీనివాస్, బొంబోతు శంభయ్య, పట్టణ ప్రముఖులు, భక్తులు, పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే.... గంగమ్మతల్లి జాతర సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్ గుండా ఫణికుమారి, బెల్లంకొండ అమర్, మీసాల కిరణ్, జడ అంజి, జక్కుల నరేందర్, పల్లపు రామకృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలను పరిశీలించిన కలెక్టర్

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 3, మనం న్యూస్: ఆదివారం నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ పట్టణం హిల్ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గల 97, 98,99, 100, 101 పోలింగ్ స్టేషన్లనకు సంబందించి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓటర్ నమోదు కార్యక్రమం ద్వారా పటిష్ట ఓటర్ జాబితా రూపొందించాలని అన్నారు.ఓటర్ నమోదు,ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అడిగి తెలుసుకొని రిజిస్టర్ లను పరిశీలించారు.డబుల్ ఓటర్లను ఎట్టి పరిస్థితిలోనూ ఓటర్ జాబితాలో లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా చనిపోయిన ఓటర్లకు సంబంధించిన వివరాలు మరణం పత్రము లేదా కుటుంబ సభ్యుల చేత నిర్ణీత ఫారంలో వివరాలు సేకరించి తొలగించాలన్నారు.1 అక్టోబర్ 2023 నాటికి18 సం.లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా బి.ఎల్. ఓ లుకృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, తహశిల్దార్ సరోజ పావని, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో ఘనంగా బోనాలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 03, (మనం న్యూస్) :నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ లో కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మైసమ్మ, ఎల్లమ్మ తల్లి ఆలయాల వద్ద ఆదివారం ఘనంగా బోనాల వేడుకలు జరిగాయి. తెల్ల వారు జాము నుంచే ఈ బోనాలతో ఆలయాల వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్న భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడారు. ప్రతి ఏడాది ఇందిరమ్మ కాలనీ లో ఇక్కడి టెంపుల్స్ నిర్వాహకులతో కలిసి బోనాల వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తుల కోరికలు నెరవేరి వారి ఫ్యామిలీలు ఆనందంగా జీవించాలని కౌన్సిలర్ ఆకాంక్షించారు. కార్యక్రమములో నక్క శ్రీనివాస్, పతాని కృష్ణ, పసుపులేటి రాము,జాంగా లక్ష్మణ్ యాదవ్, కావలి వెంకన్న ,నక్క పాపయ్య,పులిపలుపుల శ్రీనివాస్, కొండల్ రెడ్డి, సోమిరెడ్డి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పెరిక గోపాల్ ఎప్పుడు ప్రజల మనసులో నిలిచి ఉంటారు

- నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నల్గొండ, సెప్టెంబర్ 3, (మనం ప్రతినిధి): పెరిక గోపాల్ ఎప్పటికీ ప్రజల మనసులో నిలిచి ఉంటారని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం వేరుగోపాల్ 21వ వర్ధంతి సందర్భంగా ప్రకాశం బజార్ లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ పట్టణంలోని ప్రకాశం బజార్ వ్యవస్థాపకులలో ఒకరైనటువంటి పెరిక గోపాల్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెరిక గోపాల్ గారి కుమారులు పెరిక ఉమా మహేశ్వర్ రాజ్, పెరిక కరణ్ జయ రాజ్, పెరిక వినాయక రాజ్ తో పాటు నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైది రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, బి ఆర్ యస్ పట్టణ అధ్యక్షులు భోనగిరి దేవేందర్, బొర్ర సుధాకర్, బి ఆర్ యస్ పట్టణ నాయకులు రావుల శ్రీనివాస రెడ్డి, బి ఆర్ యస్ నాయకులు మునాస వెంకన్న, కౌన్సిలర్ ఖయ్యుమ్ భేగ్, పెరిక రమేష్, పెరిక రాజు, పెరిక నర్సింహ తదితరులు పాల్గొన్నారు అనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కత్తుల జగన్ అఖిల అధ్యక్షుడు, దళిత సంఘాల ఐ కా స రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిదల. నవీన్ కుమార్, మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు రేఖల సైదులు ఎమ్మార్పీఎస్ నాయకులు కొండేటి మహేష్ ,సీనియర్ నాయకులు ముంతాజ్ అలీ, టఛి, ట్టవిద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివ, యునైటెడ్ ముస్లిం మైనారిటీ హక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి షేక్ యూసుఫ్, బిసి సంఘ నాయకులు నగేష్, దుర్గా పాల్గొన్నారు.

జమీయత్ ఉలేమా భారతీయ ముస్లింలలో అతిపెద్ద బలమైన సంస్థ

- ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు మౌలానా ఏసనుద్దీన్ ఖాస్మి

నల్గొండ, సెప్టెంబర్ 3, (మనం న్యూస్): జమియత్ ఉలేమా భారతీయ ముస్లింలలో అతిపెద్ద బలమైన వ్యవస్థీకృత వందల సంవత్సరాల సమూహంలో ఒకటి అని జమీయత్ ఉలేమా జిల్లా అధ్యక్షులు మౌలానా ఎస్సానుఉద్దీన్ ఖాస్మి అన్నారు. ఆదివారం పట్టణంలో నిదారులు ఉలుం ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన సంస్థ. ఈ సంస్థ వివిధ రంగాలలో దేశంలోని ముస్లింలకు మార్గదర్శకత్వం మరియు నాయకత్వం కోసం పనిచేస్తుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ముస్లింలు దాని సభ్యులు. ముస్లింల సమస్యలు, వారికి జరిగిన అన్యాయంపై ఈ పార్టీ గళం విప్పుతుంది. మైనారిటీలకు సంబంధించి జమియత్ ఉలేమా యొక్క ముఖ్యమైన సమావేశం సెప్టెంబర్ 10 సాయంత్రం 6 గంటలకు ఆర్ అండ్ బి మైదానం, క్లాక్ టవర్ సమీపంలో జరుగనుంది. ఇందులో రాష్ట్ర ముస్లింల సమస్యలపై డిక్లరేషన్ను ఆమోదించనున్నారు. ఈ కార్యక్రమం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు మరియు జమియత్ ఉలేమా ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు.ఈ బహిరంగ సభలో రాష్ట్ర అధికారులు మరియు జమియత్ ఉలేమా హింద్ అధ్యక్షుల ప్రకటనలు ఉంటాయి. ఐక్య జిల్లా నల్గొండ ముస్లిలందరూ అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా మనవి. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఉపాధ్యక్షుడు ముఫ్తీ సిద్ధిక్ అహ్మద్, ప్రధాన కార్య దర్శి మౌలానా అక్బర్ ఖాన్, హఫీజ్ పుర్కాన్, హఫిజ్ అతీఖ్, మౌలానా వాహిద్, మౌలానా యాసిర్, హఫీజ్ శంసుద్దీన్ పాల్గొన్నారు.

చింతపల్లి బైపాస్ క్రాస్ రోడ్డుపై భద్రతా చర్యలు చేపట్టాలి.!

నేషనల్ హైవే అథారిటీకి కౌన్సిలర్ విజ్ఞప్తి ..!

మిర్యాలగూడ, సెప్టెంబర్ 03, (మనం న్యూస్) : నిత్యం వేల వాహనాల రాకపోకలు, దగ్గర్లో స్కూల్స్, ఫంక్షన్ హాల్స్ తో నిత్యం రద్దీ గా ఉండే చింతపల్లి బైపాస్ క్రాస్ రోడ్డు వద్ద ఎటువంటి స్పీడ్ బ్రేకర్ లు కానీ, బారికేడ్లు కానీ లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి వెంటనే అక్కడ స్పీడ్ బ్రేకర్లను, బారికేడ్లను ఏర్పాటు చెయ్యాలని నేషనల్ హైవే అథారిటీ మెయింటెనెన్స్ మేనేజర్ ఎండి షాహీద్ కు శనివారం స్థానిక 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. చింతపల్లి బైపాస్ కు దగ్గర్లో ఉన్న గూడూరు క్యాంపు తండా, దిలావర్పూర్, చింతపల్లి, వాల్య తండా,బండమీది తండా మహేశ్ పురం,బాపూజీ నగర్, ఇందిరమ్మ కాలనీ ల నుండి నిత్యం ప్రజలు వ్యాపార కార్యకలాపాల నిమిత్తం , నిత్యావసరాల నిమిత్తం, జీవనోపాధి నిమిత్తం చింతపల్లి బైపాస్ క్రాస్ రోడ్డు నుండి రాకపోకలు సాగిస్తుండగా ఇక్కడ ఎటువంటి ప్రమాధ సూచికలు కానీ, స్పీడ్ బ్రేక్ లు కానీ లేకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. గతంలో ఏర్పాటు చేసిన బారికేడ్లు,గార్డ్ పోస్ట్ లు ధ్వంసం అయ్యాయి. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి భద్రత చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురళి చారీ,పల్ల శ్రీను,నాగేశ్వర్ రావు,నాగరాజు,వి వి రావు, సత్యనారాయణ, రామాచారి, నవీన్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేదాజ్ఞలు కొనసాగింపు

- పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు

కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 03, (మనంన్యూస్): సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 30 వరకు పొడిగించడం జరిగిందని పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపధ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందన్నారు. మద్యంప్రియుల ఆగడాలకు కళ్ళెం వేయడంతో పాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

- డిపివో వీర బుచ్చయ్య

కరీంనగర్, సెప్టెంబర్ 3, (మనం న్యూస్): హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'మన గణపతి మట్టి గణపతి 'అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్‌ను కరీంనగర్ డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసర్ వీర బుచ్చయ్య పటేల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు గ్రహించాలని అని తెలిపారు.గత తొమ్మిది సంవత్సరాల నుండి హమ్ స్వచ్ఛంద సంస్థ ప్రతి ఏటా వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలలో పిఓపితో తయారుచేసిన గణేశులు వద్దు మట్టి గణపతి ముద్దు అనే నినాదంతో ప్రచారం నిర్వహిస్తూ వారిలో చైతన్యాన్ని కలుగజేస్తున్నారని తెలిపారు. వారికి మా అభినందనలు అని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలను మాత్రమే పెద్ద పెద్ద మండపాల్లో ప్రతిష్టించాలని తద్వారా అందరం పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించిన వాళ్ళం అవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య పటేల్, సంస్థ అధ్యక్షులు ధనపురి సాగర్, నక్క రాఘవేందర్, తోట అనిల్, తొడ్పునూరి తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

సెల్ఫీమాతో వరిలో అధిక దిగుబడి

వీణవంక, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): ఇటీవల వాతావరణ మార్పుల వల్ల వరిపంటలో పంటనాణ్యత దిగుబడిపై రైతులకు పూర్తి భరోసా లేదని అభ్యుదయ రైతు తీగల సంపత్ అన్నారు. ఆదివారం మండలంలోని కిష్టంపేట గ్రామంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా రైతులు బిఏఎస్ఎఫ్ కంపెనీ ఉత్పాదనలు వివిధ పంటలపై క్రిమిసంహారిణిలా వాడుతున్నారని, ప్రస్తుతం వరి పంటలో కంకులు(వరిగొలుసు) సమానంగా ఏర్పడడానికి ఆకుపై అగ్గితెగులునుండి రక్షణకు,గొలుసు మొత్తం నిండుగా గింజలు ఏర్పడడానికి కంపెనీ వారు నూతన ఉత్పాదనైనా ''సెల్ఫీమా లిక్విడ్'' ను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారని, ఇది ఎకరాకు 400 ఎం. ఎల్ పొలంలో పిచికారి చేయాలని, దీని వినియోగం వల్ల పంట దిగుబడి బాగా వస్తుందని తన అనుభవాలను వివరించారు.

కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

వీణవంక, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): రాబోయే శాసనసభ సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కౌశిక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ముస్లింమైనార్టీ వర్గాలకు మైనార్టీ సంఘం నాయకులు ఎండి. ఖాజా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసీఆర్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి చేరుతున్నాయని, ప్రజల ఆకాంక్షలను నెరవేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు మళ్లీ పట్టం కడుతారని అన్నారు. యువనాయకుడు కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న కౌశిక్‌రెడ్డి గెలుపు ఖాయమని, హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురడం తథ్యం అని అన్నారు.

సిద్ధాంతం కోసం పని చేసే కార్యకర్తలే బీజేపీకి బలం

- బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం
- బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి

పెద్దపల్లి, సెప్టెంబర్ 03, (మనం ప్రతినిధి): రానున్న ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో 27,51,18,27 బూతు స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై గుజ్జుల రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తలు బీజేపీలోనే కనిపిస్తారని, అలాంటి త్యాగదనులే పార్టీకి పట్టుకొమ్మలని ఆనందం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని తెలంగాణలో అధికారం తీసుకరావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఠాకూర్‌రాంసింగ్, పిన్నింటి రాజు, ఠాకూర్ రాజా రాంసింగ్, ములుగురి సాగర్, రామగిరి అఖిల్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండీఫహీం, పెండ్యాల కుమార్, మంతన కృష్ణ, బొడ్డుపల్లి రాజేష్, సమ్మయ్య, ములుగురి లక్ష్మణ్, మౌటం నర్సింగం, భూతగడ్డ సారయ్య, బంగ్లా రాజేశం, మౌటం శంకర్, మౌటం ఆశాలు, జక్కుల మొగిలి, జక్కుల రమేష్, భూతగడ్డ మధు, నరేష్, రాజకుమార్, శ్రీహర్ష, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కోల్ ఇండియా చైర్మన్‌కు వినతి

మంచిర్యాల, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): కోల్ ఇండియా పరిధిలోని బొగ్గు గనుల్లో పనిచేసి పదవి విరమణ పొందిన రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ సి.ఎం. పి. ఎస్ -1998 సమస్యలను పరిష్కరించాలని ఫెడరేషన్ ఆఫ్ కోల్ ఇండస్ట్రీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఫ్.సి.ఐ. ఆర్.ఇ.ఏ) నాయకుల బృందం కోల్ ఇండియా చైర్మన్ పి.ఎం. ప్రసాద్ ను కోల్ కతాలో కలసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ బృందం లో సి. ఐ. ఎల్. మాజీ చైర్మన్ ఎన్. సి. ఝా ఎఫ్. సీ. ఐ. ఆర్. ఈ. ఏ.అధ్యక్షులు ఆర్. బి. ఉపధ్యాయ స్థానిక ప్రతినిధి భీమన్ మిత్రా, ఎస్.సి.సి. ఎల్. జనరల్ సెక్రటరీ జ. వి. దత్తాత్రేయలు ఉన్నారు. సి. ఎం. పి. ఎస్.పెన్షన్ సమస్య ను కేంద్ర బొగ్గు గనుల శాఖా మంత్రి దృష్టిలో పెట్టాలని, పెన్షన్ స్కీం ప్రకారం దాంట్లో ఉన్న పెన్షన్ ఫండ్ వివరాలు సమీక్షించాలనికోరారు. పెన్షన్ ఫండ్ కు ప్రతి తన్ను బొగ్గు కు విరాళాలాన్ని సముచితంగాపెంచడానికి లేదా జూన్,2018 లో జరిగిన సి.ఎం.పి. ఎఫ్. ఓ. బోర్డు ఆఫ్‌ట్రస్టీ లో సబ్ కమిటీ సిఫార్స్ చేసిన వాటిని అమలు పరిస్తే గ్రేడ్ లేదాపోస్ట్ లో ఉంది రిటైర్డ్ అయిన పాత పెన్షన్ పొందున్నవారు కొత్త పెన్షన్‌లో 50 శాతం కంటే తక్కువ కాకుండా పెన్షన్ పొందవచ్చని అన్నారు. వితంతు పెన్షన్‌లో ఇలాంటి అవాంతరాలు రాకుండ మంజూరు అయ్యేలా పెన్షన్ స్కీం -1998 ను సవరించి పెన్షన్ పేమెంట్ ఆర్డర్స్ ను ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బొగ్గు పెన్షనర్స్ ప్ర యోజనాలను సూచించడానికి సీ. ఎం.పి ఎఫ్ యొక్క బి. ఓ. ట్రస్ట్ లో మా అసోసియేషన్ నుంచి ఒకరిని నామినెటేచేయడానికి బొగ్గు మంత్రిత్వ శాఖకు సిపార్స్ చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. పదవి విరమణ పొంది 70 లేదా 75 ఏళ్ళు నిండిన వారికి ఓ ఎన్ జి సీ, ఇతర ప్రభుత్వ రంగ చమురు కంపెనీ ల్లో అమలు చేస్తున్న ఫెలిసిటేషన్ పథకాన్నితమకు కూడా అమలు చేయాలని కోరారు. కోల్ ఇండియా చైర్మన్ తమ సమస్య ల పై శానుకూలంగా స్పందించారని, సమస్య లను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖకు సిపార్స్ చేయడానికి హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

మత్స్య కార్మికుల సంక్షేమ సంఘాలకు కృషి చేస్తా

- రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ రవీందర్

శంకరపట్నం ,సెప్టెంబర్ 3, (మనం న్యూస్): శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ కొరిమి వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్ పుట్టిన రవీందర్ కలిసి ఆయనను శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పిట్టల రవీందర్ మాట్లాడుతూ వెంకటస్వామి జిల్లావ్యాప్తంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో మత్స్య కార్మిక సంఘాల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఒరిస్సా రాష్ట్రం మాదిరిగా ఎల్ఎండి నుండి హుజురాబాద్ వరకు గల కాకతీయ కాలువలలో పైలట్ ప్రాజెక్టుగా చేపల పెంపకాల చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కిలోమీటర్ నుండి రెండు కిలోమీటర్ల మధ్యలో స్టాపర్లను నిర్మిస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి చేపలను అందించే బాధ్యత తనదని చెప్పారు వాటిని పెంచి ఆర్థిక లాభాలు పొందే బాధ్యత మత్స్యకారులదని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారులకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, కానీ కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన ప్పటి నుండి మత్స్యకార్లకు పూర్తి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. చెరువులు కుంటలు కబ్జా కు గురి కాకుండా హద్దులు నిర్మిస్తామ ని సంఘ నాయకులకు హామీ ఇచ్చారు.కేసీఆర్ ప్రభుత్వం హయాంలో తనకు మత్స్య సహకార సంఘాల సమైక్య చైర్మన్ పదవి కట్టబెట్టడం ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మత్స్య కార సంఘం నాయకులు కీసర సంపత్, అరిగే ప్రభాకర్, దాట్ల తిరుపతి, తాళ్ల సమ్మయ్య, మాజీ ఎంపిటిసి దొంగల రాములు, పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్

కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 3, (మనం న్యూస్): రాష్ట్రంలో 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్డీవోలు సురేష్, రాజేశ్వర్ లతో కలిసి సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ ఓటరు జాబితా సంక్లిష్ట సవరణ కార్యక్రమంలో భాగంగా గత నెల 21 నుండి ఈ నెల 19 వరకు నిర్వహిస్తున్న నూతన ఓటరు నమోదు, ఓటర్ జాబితా మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ఫారం 6, 7 ,8 ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా సరిహద్దులలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలను పర్యవేక్షించడం జరుగుతుందని, పి వి టి జి లు, ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, ఆదివాసిలు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ఇంటింటికి తిరుగుతూ ఓటరు నమోదుపై అవగాహన కల్పించడం జరుగుతుందని, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలను వయసు అర్హత గల వారిని గుర్తించి వివరాలు నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి ప్రకారంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేక మార్కింగ్ చేయడం జరుగుతుందని, తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 3, (మనం న్యూస్): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఆర్‌డి ఓ రాజేశ్వర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వయసు అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకోవాలని, నూతన ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపులకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- శాంతియుత రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఉద్యమకారులు

పెద్దపల్లి, సెప్టెంబర్ 03, (మనం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ కారులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం శాంతియుత రీలే నిరాహార దీక్ష చేపట్టారు. అలాగే అన్ని రాజకీయ పార్టీలు మేన్‌పేస్టేలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 33జిల్లా కేంద్రాలలో ఒక్క రోజు జరిగే శాంతియుత రీలే నిరాహార దీక్ష విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద ఒక్కరోజు శాంతియుత రీలే నిరాహార దీక్ష చేపటారు. తెలంగాణ ఉద్యమకారులు జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులు వానను కూడా లెక్కచేయకుండా సకాలంలో వచ్చి దీక్షను విజయవంతం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం దృష్టికి వెళ్లే విధంగా తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సంక్షేమబోర్డు సాధించే వరకు దశలవారిగా పోరాటాలు సాగించాలన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలపాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారులు నూనె రాజేశం, పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దెబ్బెట చంద్రకళ, యండీ కతీజా,ఆలేటి ఎల్లమ్మ, బొసెల్లి శాంతా,గనవేన రాజేశ్వరీ, సంటి నర్సమ్మ, లలితా, టాగూర్, యండి ఫాతిమా, రమాదేవి, కోండ్ర లక్ష్మి, మండలాధ్యక్షులు కలువల తిరుపతి, అడ్వజర్ డా.శ్రీనివాస్, చిట్కాల యాకూబ్, రాష్ట్ర, జిల్లా మండలాల తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం

కరీంనగర్, సెప్టెంబర్ 3, (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసన గా ఈ నెల 4న హైదరాబా దులోని ఇందిరా పార్క్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు మహాధర్నాను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, మైనార్టీలు, బిసిలు, గిరిజనులు, దళితులకిచ్చిన హామీలను అమలుపరచడం లో పూర్తిగా విఫలమైం దన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ లను కట్టించడం లో విఫలం చెందిన కేసీఆర్, గృహలక్ష్మి పేరుతో మూడు లక్షలు ఇస్తామంటు మరో మోసానికి తెరలేపారన్నారు. గృహలక్ష్మి ధరఖాస్తులకు మూడు రోజుల గడువు ఇచ్చిన ప్రభుత్వం వైన్ షాపులకు మాత్రం 15 రోజుల గడువు ఇచ్చారన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామంటూ గత ఐదు సంవత్సరాలుగా ఆశ చూపిస్తూ ఓట్లు వేయించుకుంటున్నారన్నారు. ఐదేళ్లుగా రుణమాఫీ చేయకపోవడం వల్ల వడ్డీ రెండింతలు అప్పు రైతుల మెడకు చుట్టుకుందన్నారు.ఇప్పటికే 20 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ధోరణిలో లోపాల వల్ల నాలుగు లక్షల మంది రైతులు భూహక్కుల పై ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. భూమిలేని దళితులు, గిరిజనులకు మూడెకరాల భూమి హామీ ఇచ్చిన కెసిఆర్ గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను లాకుంటున్నారని ధ్వజమెత్తారు. 2018 నుంచి మహిళా సంఘాలకు ఇస్తానన్న పావలా వడ్డీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా మారిం దని విమర్శించారు. మహిళలకు తీసుకున్న అప్పుకు ఇప్పటికే నాలుగు వేల కోట్ల రూపాయల వడ్డీలు చెల్లించారని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఇటీవల దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధు అంటూ గ్రామానికి ఒకరికి చెక్కు ఇచ్చి ప్రజలందరి ఓట్లను కొల్లగొట్టే మోసానికి తెగబడ్డారని సత్యం ఆరోపించారు. ఎన్నికలు వస్తే తప్ప సంక్షేమ పథకాలు కేసీఆర్ కు గుర్తు రావడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేయడానికి నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఐక్యతతోనే పద్మశాలీల సమస్యల పరిష్కారం

తొర్రూరు, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): ఐక్యతతోనే పద్మశాలీల సమస్యల పరిష్కారం సాధ్యమని పద్మశాలి సంఘం జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్ అన్నారు. హైదరాబాదులో జరిగిన పద్మశాలీల రాజకీయ శంఖారావం సభకు ఆదివారం డివిజన్ కేంద్రం నుంచి పద్మశాలి ప్రతినిదులు తరలి వెళ్లారు. స్థానిక విశ్రాంతిభవనం ఎదుట శంఖారావం సభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో ముందున్న పద్మశాలీలు రాజకీయ రంగంలో వెనుకం జలో ఉన్నారని, రానున్న రోజుల్లో ఐక్యతను చాటి రాజ్యాధికారం సాధించుకుందామని అన్నారు. బీసీ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న పద్మశాలీకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేదని, అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని చట్టసభలకు ప్రాతినిధ్యం కల్పించకుండా విస్మరిస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో వార్డు సభ్యుడి నుంచి అసెంబ్లీ వరకు పద్మశాలీల ప్రాతినిధ్యం ఉండే విధంగా రానున్న రోజుల్లో క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.బడుగు వర్గాలు, పద్మశాలీలు మరింత అభివృద్ధి చెందాలంటే చట్టసభల్లో పద్మశాలీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ అమరేందర్, చందా రాజు, బుదారపు చంద్రమౌళి, మార్గం ఉపేందర్, గుండా ప్రభాకర్, కొండబత్తుల వీరయ్య, జిగిజెర్ల శ్రీను, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, బొమ్మ వెంకటేశ్వర్లు, ములక కృష్ణమూర్తి, కేసముద్రం నుండి మండల అధ్యక్షులు సామల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

మరిపెడ, సెప్టెంబరు 03, (మనం న్యూస్): మరిపెడ మండలం,గిరిపురం గ్రామం నుంచి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలోకి భారి చేరికలను మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ స్వాగతించారు. గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పివీఆర్ఎన్ శాస్త్రీ గిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 2వ వార్డు మెంబర్ సయ్యద్ జెరీన-యాక్షాలి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాక్షాలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వర్, ఖలీల్, సుబహాన్, సలీం, నలీన్, నరేష్, సాయి, సుమారు పది కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బురహాన్ పురం బీఆర్ఎస్ నాయకులు మచ్చా వెంకట నర్సయ్య, బీఆర్ఎస్ గిరిపురం పార్టీ అధ్యక్షులు పట్ల మల్లయ్య, ఉపాధ్యక్షుడు బాలాజీ, ఉప సర్పంచ్ భాషిపంగ సుమలత సురేష్, మండల బీసీ అనుబంధా సంఘాల నాయకులు పెద్దబోయిన కుమారస్వామి, వార్డు మెంబర్ అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు బాదావత్ వెంకన్న, సమ్మయ్య, వెంకన్న, సత్యం, రెడ్యా,సాలయ్య, మైసయ్య, మహేష్, పాష, సాంబశివరావు, స్వామి, కరీం, సోషల్ మీడియా పట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): తొర్రూర్ లోని శ్రీ మురళీకృష్ణ మందిర త్రయోదశ వార్షికోత్సవాలలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతః సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ, శ్రీకృష్ణ తత్వాన్ని అర్థం చేసుకోవడం కష్టమని కానీ భగవద్గీతలో కృష్ణ భగవానుడు చెప్పిన జీవిత సత్యాలను పోతనమధ్యుడు అత్యంత సహజంగా మధురంగా మనసుకు హత్తుకునే విధంగా అర్థం చేశాడని అన్నారు. గీతా సారం జీవితానికి సోపానంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని భగవద్గీత మార్గాన్ను ఎంచుకొని, జీవిస్తే జీవితం పరమానంద భరితంగా మారుతుందని సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని ఆయన అన్నారు తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు నిర్వాహకులకు శుభాకాంక్షలు అభినందనలు అందజేశారు.

గంజాయి సేవిస్తున్న వ్యక్తి అరెస్ట్

- 120 గ్రాముల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం
- సిఐ ఉపేందర్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): అక్రమంగా గంజాయి సేవిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి, 120 గ్రాముల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు సిరిసిల్ల పట్టణ సీఐ ఉపేందర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెడ్డి మల్ల నవీన్ శ్రీనివాస్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా గంజాయి తాగడానికి అలవాటు పడి గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయి కొనుగోలు చేసి తాగుతూ, తాగే వారికి అమ్ముతుండగా శనివారం రాత్రి పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లోఅదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 120 గ్రాముల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

10న బీసీ సింహ గర్జన

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు

మరిపెడ, సెప్టెంబరు 03, (మనం న్యూస్): రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు సరైన విధంగా సీట్లు ఇవ్వకుంటే పార్టీలను రాజకీయ సమాధి చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు హెచ్చరించారు. ఆదివారం మరిపెడ మున్సిపాలిటీలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ నిర్వహించిన బీసీ సింహ గర్జన సన్నాక సమావేశంలో మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీలకు 23 సీట్లు బిఆర్ఎస్ పార్టీ కేటాయించడం, ఐదు శాతం ఉన్న రెడ్లకు 40 సీట్లు కేటాయించడం,అరశాతం ఉన్న వెలమలకు 11 సీట్లు కేటాయించడం దారుణం అన్నారు, కాంగ్రెస్ బిజెపి పార్టీలైన జనాభా దమాషా ప్రకారము బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు, హైదరాబాదులో సెప్టెంబర్ 10న తలపెట్టిన బీసీ సింహ గర్జనను విజయవంతం చేయాలని అన్ని కుల సంఘాలకుత్ పిలుపునిచ్చారు మరియు బీసీ సింహ గర్జన గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది, కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షులు రాంపల్లి అబ్బయ్య, మరిపెడ మండల గౌరవ సలహాదారులు డాక్టర్ బి ఎస్ రాజు,మండల ఉపాధ్యక్షులు ఉప్పల రమేష్, మండల కార్యదర్శి కొత్త కొండ భరత్, నరసింహుల పేట మండల యూత్ అధ్యక్షులుకు చల్ల మల్ల పవన్, మరిపెడ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ సోమ గాని సాయి, మరిపెడ మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ కేసోజు సాయి, గుమ్మడల్లి లింగమూర్తి, పులుసు కుమార్, కాసబోయిన నాగార్జున, నాయిని వీర బాబు, జక్కుల అశోక్, అలువాల విష్ణు, రామచంద్రయ్య, తాడూరు రమేష్, ఏదులాపురం ప్రవీణ్, వెంకటేష్ , దిలీప్, ఉదయ్, మరియు బిసి సంఘం యువ నాయకులు పాల్గొన్నారు.

సందేశాత్మక చిత్రాలు రావాలి

తొర్రూరు, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): సమాజానికి మేలు చేకూర్చే సందేశాత్మక చిత్రాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు తెలిపారు.స్థానికుడు పాలిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గత పది రోజులుగా పట్టణంలో శారద మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఓ చిత్రం షూటింగ్ ఉత్సాహంగా సాగుతోంది. ఆదివారం తొర్రూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో చిత్ర దర్శకుడు నాగ్ అద్దంకి పర్యవేక్షణలో హీరో రాజ్యం, హీరోయిన్ కాజల్ కిరణ్, ఇతర నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.సినిమా షూటింగ్ స్పాట్‌కు ఉషా దయాకర్ రావు చేరుకొని చిత్రీకరణను వీక్షించారు. చిత్ర యూనిట్ సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ...సమాజానికి దారి దివిటీగా వ్యవహరిస్తూ ప్రజలను జాగృత పరచడంలో సినిమా పాత్ర ఎనలేనిదని కొనియాడారు. కదిలే సమాజపు రూట్ మార్కర్లుగానూ టార్చ్ బియర్లుగానూ సినిమా వాళ్లు నడుస్తారని, సమాజ రుగ్మతలను అంతం చేసేందుకు తగిన పరిష్కారాల పనిలో వారు ఉంటారని తెలిపారు.సమాజ మార్పులో సినిమా పాత్ర కీలకమని తెలిపారు.మానవ సంబంధాలు, కుటుంబ విలువలు, దేశభక్తిని రగిలించే చిత్రాలు మరెన్నో రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఏఎంసీ చైర్ పర్సన్ పసుమర్తి శాంత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, కెమెరామెన్ నరసింహ, మ్యూజిక్ డైరెక్టర్ సంతోష్, మేనేజర్ రమేష్, కాస్ట్యూమ్స్ మైహి, ఆర్టిస్టులు భార్గవి, అల్లం చిన్నకోటయ్య, ధారావత్ దేవి, బిక్షపతి నాయక్, సోమారపు శ్రీకాంత్,చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి

- పెంచిన నిత్యావసర ధరలు వెంటనే తగ్గించాలి
- సిపియం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

కొమురవెల్లి, సెప్టెంబర్ 03, మనం న్యూస్: కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ హయాంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల నిత్యావసరాల ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై పెనుభారం మోపుతుందని, వెంటనే నిత్యావసరాల ధరలు గ్గించాలని సిపియం పార్టీ కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కొమురవెల్లి మండలంలోని రామ్‌సాగర్ గ్రామంలో సిపియం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, బీజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతూ నూటికి 90 శాతంగా ఉన్న పేద, మధ్యతరగతి కార్మిక కర్షక వర్గాల ప్రజల అవసరాలను, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి బడా కార్పోరేట్ వ్యక్తులకు దోచిపెడుతుందన్నారు. కార్మికులకు కార్మిక చట్టాల పేరుతో పాత చట్టాలను రద్దు చేసి కొత్తగా నాలుగు లేబర్ కోర్టులను ప్రవేశపెట్టి కార్మికుల పని గంటలు పెంచి కనీస వేతనం అమలు చేయకుండా యాజమాన్యాలకు అనుకూలంగా చట్టాలు తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేశారన్నారు. విద్య, వైద్యం ప్రైవేటు పెట్టుబడిదారులకు దగ్గర చేయడం వల్ల పేద, మధ్యతరగతి వారికి విద్య, వైద్యం దూరమైందన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణతో రైతుల బోరుబావులకు మీటర్‌లు బిగించాలని ప్రయత్నిస్తున్నారని, గతంలో తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాల వల్ల రైతులను వ్యవసాయం నుండి దూరం చేసి వ్యవసాయ రంగాన్ని కూడా కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోని బడా పెట్టుబడిదారులైన అదాని, అంబానీ వంటి బడా కార్పోరేట్ శకుతలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలంతా ఏకమై మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా పోరాటాలు ఉధృతం చేయాలని, సిపియం పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరు రవిందర్, నాయకులు దాసరి మహేష్, నీల బిక్షపతి, తాడూరు రవి, గణేష్, అనిల్‌కుమార్, ప్రకాష్, చిన్న నర్సయ్య, ఏదుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కులస్తుల మహాధర్నా

సిరిసిల్ల అర్బన్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): ముదిరాజులకు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్స్ ఇవ్వాలని కోరుతూ పట్టణంలోఆదివారం మహాదర్నా న్విహించారు. అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులస్తులకు జనాభా తమాషా ప్రకారం ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాకుండా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ,తెలంగాణ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీని ఓడిస్తామని తెలిపారు.సిరిసిల్లలో కెటిఆర్ ను ఓడించి తీరుతామని డిమాండ్ చేశారు.తమ హక్కుల (డిమాండ్) ల సాధన కై భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ముదిరాజ్ కులస్తులు తరలివచ్చారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా మున్నూరుకాపు సంఘం తీర్మాణం

భీంగల్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికే తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామ మున్నూరుకాపు సంఘ సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఈ మేరకు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం కాపీని గ్రామ శాఖ అధ్యక్షులు రాగుల మోహన్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతకింది బావాయి భూమేష్, గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల సంజీవ్,ఉప సర్పంచ్ బాల్ రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు రావుల లింబాద్రి, మాజీ వీడీసీ అధ్యక్షుడు కిషన్, వార్డ్ సభ్యులు, మద్దతు తెలిపిన మున్నూరు కాపు సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎస్ఐ చర్చిలో ఘనంగా టీచర్స్ డే

ఆర్మూర్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): స్థానిక సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ డాక్టర్ మన్నే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా టీచర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న సుమారు 40 మంది ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవిత శ్రీనివాస్, ఇందిర, విజయలక్ష్మి, మధు పరిమళ వాణి, అంబుజా కిరణ్, గుమ్మడి సుజాత, హెలెన్, ఆంధ్రయ్య, వినయ్ కుమార్, ఓబన్న, జిన్న సుందర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పురస్తు నరేష్‌కు సన్మానం

భీంగల్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): జిల్లా అవార్డు పొందిన పురస్తు నరేష్ కు ఐకెపి సికింద్రాపూర్ మహిళ గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐకేపి వివో ఏ రత్నాకర్ గౌడ్, బ్యాంక్ మేనేజర్ నరేష్, ఎంపిటిసి సభ్యులు గజెందర్, లక్ష్మి, గ్రామ సంఘం ప్రెసిడెంట్ జిన్న దరణిజ, 50 సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

బాధితుడికి ఫోన్ అప్పగించిన ఎస్సై హరిబాబు

భీంగల్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): పట్టణానికి చెందిన అజ్జని లింబాద్రి రెండు నెలల క్రితం సెల్ ఫోన్ పోగొట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఈఐఆర్ పోర్టల్ ఆధారంగా ఫోన్ ను ట్రాప్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఎస్సై హరిబాబు బాధి తునికి ఫోను తిరిగి అప్పగించారు. ఫోన్‌ను గుర్తించి తిరిగి తనకు అప్పగించినందుకు ఎస్సై హరిబాబు, సిబ్బంది సుధీర్, రాజు, రాజేందర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసిన గౌతమ్ రెడ్డి

దంతాలపల్లి, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): డోర్నకల్ నియోజకవర్గ శాసన సభ్యులు డి ఎస్ రెడ్యానాయక్ కు మళ్ళీ డోర్నకల్ బి ఆర్ యస్ అసంబ్లీ టికెట్ వచ్చిన సందర్భంగా ఆదివారం బి ఆర్ యస్ నాయకులు నూకల గౌతం రెడ్డి,మరియు ఆగపేటకు చెందిన పలువురు గ్రామపార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే రెడ్యాను శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ఆగపేట గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం వెంకన్న, గ్రామ నాయకులు సోమయ్య,మధు,శ్రీనివాస్,పరిశయ్య తదితరులు గలరు

ఆర్‌టిసిని కాపాడింది కేసీఆర్

- పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారు
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఆర్టీసీ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన

ఖమ్మం, సెప్టెంబర్ 03, (మనం బ్యూరో) : ఆర్‌టిసి కాపాడింది ముఖ్యమంత్రి కేసీఆరేనని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మంలోని బస్టాండ్ పక్కన ఆర్టిసి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి మంత్రి అజయ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నిరుద్యోగులు వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండండి, వారు పదవిలో ఉన్న అంత కాలం ఖమ్మంలో ఒక్క శిలాఫలకం కూడా నిర్మించలేదు, ఖమ్మంకు తట్టెడు మట్టి కూడా పోయనివాడు అసెంబ్లీ గేటు తాకనీయనని అంటాడా?, ముసలి కన్నీరు కారుస్తూ డబ్బు రాజకీయం చేయాలి అని వస్తున్నారు, వారిని ప్రజలు తరిమికొట్టాలన్నారు. బస్ స్టాండ్ నిర్మాణం కోసం అనేక ఇబ్బందులు పడినం. అనేక మంది అధికారులను ఇబ్బందులు పట్టి మరి పూర్తి చేసిన. నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారుల వెంట పడిన. వారిని నిత్యం ఇబ్బందులు పెట్టిన అధికారులు పెద్ద మనసు చేసుకుని పూర్తి చేశారు. మధ్యలో కరోనా వచ్చింది. అలాంటి క్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని నిలబడి నేడు సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి 43 వేల కుటుంబాల జీవితాల్లో కేసీఆర్ వెలుగులు నింపారని అన్నారు. హైదరాబాద్లోని ఎంజిబిఎస్, జెబిఎస్ బస్ స్టాండ్ తరువాత అంత పెద్ద బస్ స్టాండ్ మన ఖమ్మంలోని ఉందన్నారు. 30 ప్లాట్ ఫాంతో అద్భుతంగా తీర్చిదిద్దినం. ఏం చేశావయ్య నీ ఖమ్మంకు అని ఎవరైనా అడిగితే ప్రజలకు అవసరమయ్యే అద్భుతమైన బస్ స్టాండ్ నిర్మాణం చేసినం అని గర్వంగా చెప్తా. పక్కనే టూరిజం హోటల్, బహుళ సంస్థల షాపింగ్ మాల్ హోటల్స్ వచ్చినాయి. ఆర్టీసి సంస్థల అభివృద్ధి కోసం రూ.200 కోట్లు రుణం తీసుకుని అభివృద్ధి చేస్తాం. మాల్ అండ్ మల్టీప్లెక్స్ లు, కన్వెన్షన్ హాల్స్ ఇలా కమర్షియల్ సంస్థలు ఎర్పాటు చేస్తున్నాం. ఖమ్మంలో ఇంతటి అద్భుత కన్వెన్షన్ హాల్ లేదు.. దాదాపు 2వేల మందికి సరిపడుగా అధునాతన డిజైన్ తో రూ.40 కోట్లతో నిర్మిస్తున్నాం. ఆర్టీసీకి ఆదాయం వస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమన్నారు. సంస్థను కాపాడటంతో పాటు రవాణా సౌకర్యాలను సులభతరం చేస్తాం. కొందరు పిచ్చి వెదవలు ఆర్టీసి అస్థులపై కేసీఆర్ కన్నేశాడు అని కారుకూతలు కూస్తున్నరు. ఆ వెదవలు చెప్తున్నా. ఆర్టీసి సంస్థకు ఆస్తులు క్రియేట్ చేసి సంస్థను బ్రతికించిందే కేసీఆర్ రా అని హాట్‌గా స్పందించారు. కరోనా కష్టకాలంలో ఆర్టీసి ముసే పరిస్థితి వచ్చింది.. ఎక్కడ వెరకకుండా ప్రభుత్వం తరుపున నిధులు మంజూరు చేసి సంస్థను బ్రతికించింది కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. కేసీఆర్ కాకుండా ఎవరు ఉన్నా ఈ పాటికే సంస్థను మూసివేసేవి. ఆర్టీసి బస్సులు ప్రతి రోజు 6 లక్షలు డిజిల్ వినియోగిస్తాయి. ఒక పక్కన నష్టాలు వస్తున్నా ఎక్కడ వెనకడుగు వెయ్యకుండా నిర్విరామంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించామన్నారు. ఎన్నికలు వస్తున్నాయని వస్తారు కొందరు. టక్కు టమార గోకర్ణ గజకర్ణ విద్యలు ప్రదర్శిస్తారు. వాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాళ్ళు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమీలేదు. ఒక్క శిలాపలకం కూడా లేదు జిల్లాలో. చేస్తే కదా ఉండేది. వాళ్ళు కూడా మాట్లాడతారు.. కేసీఆర్‌ను గద్దె దింపుతాం. బంగాళాకాతంలో కలుపుతామని ప్రేలాపనలు పేలుతున్నరు. ప్రజలే మీ భరతం పడతారు. ఖమ్మం చైతన్య పరమైన, లెఫ్ట్ అభ్యుదయ భావాలతో ప్రజలు ఉన్నారు. విజ్ఞులైన ఖమ్మం ప్రజలకు ఎవరు ఎంటో బాగా తెలుసునని అన్నారు. బిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జెడ్పీ సెంటర్ లింగాల కమల్ రాజ్, వైస్ చైర్మన్ ధనలక్ష్మి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఆర్‌టిసి ఇడి (కరీంనగర్ జోన్)వినోద్ కుమార్, కృష్ణకాంత్(కమర్షియల్), సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసి చెర్మన్ దోరేపల్లి శ్వేత, బీరెడ్డి నాగచంద్రా రెడ్డి, ఆర్‌టిసి ఆర్ఎం వెంకన్న, కార్పొరేటర్ లు పాల్గొన్నారు.

పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్న బాలుడికి పైడి సాయి సహాయం

దమ్మపేట, సెప్టెంబర్ 03, (మనం న్యూస్) : దమ్మపేట గ్రామానికి చెందిన జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కుమారుడు పైడి సాయి పుట్టినరోజు నాడు పైడి సాయి కుమార్ మానవత్వాన్ని మరోసారి చాటుకున్నాడు. ఆదివారం తన పుట్టిన రోజు సందర్భంగా ఏదైనాఒక మంచి కార్యక్రమం చేయాలనే ఆలోచించి పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలుడికి చేయూతనిచ్చారు. దమ్మపేట మండలం జమేదార్ బంజర గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఓఇర్సా ప్రసాద్ వెంకటలక్ష్మిల కుమరుడు జీవన్ కుమార్ పౌష్టికాహారం లోపం వలన నడవలేని స్థితిలో ఉన్నాడు. చేతుల్లో బలం లేక కనీసం ఆహారం కూడా చేతితో తినలేని పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న పైడి సాయి కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా ఆదివారం బాలుడి ఇంటికి వెళ్లి పండ్లు, జీడిపప్పు, బాదంపప్పు, పిస్తా, ఖర్జూర, హార్లిక్స్ తదితర బలమైన ఆహారాల పదార్థాలను ఆ బాలుడుకి అందించారు. వైద్యులతో మాట్లాడి రానున్న రోజుల్లో బాలుడు మంచి మందులు ఇప్పిస్తానని, జీవన్ కుమార్ కు ప్రతీ నెల పౌష్టికాహారం అందిస్తానని హామీ ఇచ్చారు. సహాయం చేసిన పైడి సాయికుమార్‌కు తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. పైడి సాయి కుమార్ నీ పలువురు అభినందించారు.

తుమ్మలను కలిసిన సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

దమ్మపేట, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తుమ్మల స్వగ్రామమైన గండుగులపల్లి గ్రామానికి భట్టి విక్రమార్క వెళ్లారు. ఈ సందర్భంగా తుమ్మల భట్టికి సాదరంగా స్వాగతం పలికారు. వీరిద్దరి మధ్య ప్రస్తుత రాజకీయాలపై సుదీర్ఘమైన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి రావాలంటూ తుమ్మలను భట్టి ఆహ్వానించారు. అనంతరం తుమ్మల మాట్లాడుతూ కార్యకర్తలు, అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షులు జావిద్, సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

భూర్గంపహాడ్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): ఈ నెల 9వ తేదీన భద్రాచలం కోర్టులో లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడే కేసులలో రాజీ పడవచ్చు అని, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు ల్లో అతి తక్కువ గా 500 లోపు ఫైన్ వేయబడు తుందనీ, సెప్టెంబర్ 1వ తేది నుండి 9వ తేది వరకు ఏ రోజైనా మీరు కోర్టులలో పెండింగ్లో ఉన్న అన్ని రకాల రాజీప డదగిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, లేబర్ కేసులు, సివిల్ కేసులు, కోర్టుల వరకు వెళ్లని రాజీపడదగిన ముందస్తు తగా దాలు ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు అని ఎస్ఐ రాజకుమార్ తెలియజేసారు.

ఎస్సైగా ఎంపికైన లక్ష్మణ్‌కు సన్మానం

హుజురాబాద్ రూరల్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో ఎస్సైగా ఎంపికైన రాంపూర్‌కు చెందిన వేముల లక్ష్మణ్‌ను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంపూర్ లాంటి గ్రామీణ ప్రాంతానికి చెందిన లక్ష్మణ్, హుజురాబాద్ గ్రౌండ్‌లో ఫిజికల్ డైరెక్టర్ రాజిరెడ్డి సూచనలతో శిక్షణ పొంది ఉద్యోగం సంపాదించడం సంతోషదాయకమన్నారు. లక్ష్మణ్‌ను చూసి మిగతా యువకులు స్ఫూర్తి పొంది ఉద్యోగాలు పొందడానికి సమాయత్తం కావాలన్నారు. అనంతరం పిడి రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల పరీక్ష సమయంలో హుజురాబాద్ గ్రౌండ్‌లో ఎంతోమంది యువతీ యువకులకు తాను ఉచితంగా కోచింగ్ ఇచ్చినట్లు, ఇక్కడ శిక్షణ తీసుకున్న 25 మంది వరకు ఎస్సైలు, కానిస్టేబుళ్లు, ఇతర ఉద్యోగాలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల గోవర్ధన్, మాజీ అధ్యక్షులు రమేష్, రిటైర్డ్ టీచర్ వేల్పుల రత్నం, లారీ అసోసియేషన్ అధ్యక్షులు సలీం, రామ్ కుమార్, పెందోట ప్రకాష్, మునీరోద్దిన్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మా కమిటీ చైర్మన్‌ని సన్మానించిన సేవ్ భద్రాద్రి సభ్యులు

- మరిన్ని పదవులు అధిరోహించాలని పలువురు ఆకాంక్ష

భద్రాచలం, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): గ్రీన్ భద్రాద్రి పి.ఆర్.ఓ. యల్ వెంకటేశ్వర్లును భద్రాచలం డివిజన్ ఆత్మా కమిటీ చైర్మన్ గా ఎంపికచేసిన సందర్భంగా సేవ్ భద్రాద్రి సభ్యులు ఆదివారం పాకాల దుర్గాప్రసాద్ ఇంటి దగ్గర ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, సేవ్ భద్రాద్రి అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే అధునాతన వ్యవసాయ విధానాలను, రైతులకు మరింత ప్రోత్సాహకారిగా ఉంటూ తగిన సలహాలు సూచనలు అందించాలని, తద్వారా రైతులకు విశేష కృషి అందించాలని అభిలాషించారు. అతి పిన్న వయస్సులో ఉన్నత విద్యా అభ్యసించి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనేక ఉన్నత పదవులు రావడం యల్‌పి. కష్టపడే తత్వాన్నికి నిదర్శనం అన్నారు. అలాగే ముందు ముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవ్ భద్రాద్రి సభ్యులు పాకాల లక్ష్మి, చారుగుళ్ల శ్రీనివాస్, ఎస్.కే. అజీమ్, బి.వెంకటరెడ్డి, పరిమి సోమశేఖర్, కె.అబ్రహం, పి.మునికేశవ్ జిందా , సలీం, తాళ్లపూడి రాము, కుంచాల రాజారామ్, వెంకటాచారి, లాయర్ తిరుమలరావు, చిట్టే లలిత, లోకేష్, ఎ.నాగేశ్వర రావు, రవికుమారి, కృష్ణమోహన్, డి. ఎస్. మూర్తి, సలీం, నరసింహారావు, కె.సంతోష్ తదితరులు పాల్గొన్నారు. తనను సన్మానించినందుకు లకావత్ వెంకటేశ్వర్లు సేవ్ భద్రాద్రి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటింటికి బిఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఇంటింటికి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో గల పాత పంచాయతీ ఆఫీస్ ఏరియాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేసిన అభివృద్ధి కార్యక్రమల గురించి వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రలను అందజేస్తూ, ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ చందర్, సారపాక టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోము లక్ష్మి చైతన్య రెడ్డి, మండల ఎస్.సి. సేల్ అధ్యక్షులు వలదాసు సాలయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుపాకుల రవి, మిర్యాల నరసింహారావు, బొబ్బిలి, కౌలూరి వీరయ్య, రాయల నరేందర్, గొడ్ల రాజు, బింగి రాజు, దాసరి మోహనరావు చెలికాని శివరామ కృష్ణ , గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు

బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

- కేసీఆర్ పాలనకు అన్ని వర్గాల ప్రజల ఆదరణ
- బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సమగ్ర అభివృద్ధి

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 03, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సహా ఇతర పార్టీల నుంచి సుమారు 20కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఏ రేగా కాంతారావు సమక్షంలో బర్ల పెద్దబాబు, బర్ల కొండయ్య తదితరులు సుమారు 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారుఅనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాబోయే రోజులలో మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంకల్పంతో ప్రపంచమే అబ్బురుపడేలా పునర్నిర్మించారని కొనియాడారు. పార్టీలో కొత్త పాత అన్న తేడా లేకుండా అందరూ కలిసి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ బూర్గంపహాడ్ సర్పంచ్ సిరిపురం సప్న, బిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షులు గోనెల నాని, పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాల ఇంటింటికి పంపిణీ

మణుగూరు, సెప్టెంబర్ 03, (మనం న్యూస్) : బిఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను మండలంలోని ఉడతానేనిగుంపు గ్రామంలో జడ్పిటిసి పోశం నరసింహారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో శక్తి వంచన లేకుండా ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషి చేశారన్నారు. సంక్షేమ కార్యక్రమాలలో మన రాష్ట్రంలో తప్ప ఏ ఇతర రాష్ట్రాల్లో జరగట్లేదని అన్నారు. అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కాంతారావుని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంభంపాటి శ్రీను, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్దెల తిరుమలరావు, ఉసికెల రమణ, సంతాపురి వెంకటేశ్వర్లు, కత్తుల మోహన్రావు, భాషపోగు వెంకటేశ్వర్లు, వేర్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు ప్రాధాన్యతను తెలియజెప్పాలి

- బిఎల్ఓలకు కలెక్టర్ ఆదేశం

ఖమ్మం, సెప్టెంబర్ 03, (మనం బ్యూరో) : ఓటు ప్రాధాన్యతను యువతకు తెలియజేసేలా, 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు అయ్యేలా బి.ఎల్.ఓలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. ఓటర్లకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి, మద్దులపల్లి, ముదిగొండ మండలం ముదిగొండ, మేడేపల్లి, యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్ని ఫారాలు స్వీకరించింది అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్ని డూప్లికేట్ ఓటర్లు ఉన్నది, ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది, పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నది, ఎంత మంది 18-19 సంవత్సరముల వయస్సు కలిగిన ఓటర్లు ఉన్నది, ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పరిధిలో ఉంటున్న విఐపి, వివిఐపిలు ఓటర్ల జాబితాలో ఉన్నది లేనిది చూడాలన్నారు. సెక్టార్ అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే శానిటేషన్ వాహనాల ద్వారా స్పేషల్ క్యాంపేయిన్ డే గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. స్పెషల్ క్యాంపేయిన్ డేలు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్-8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బిఎల్ఓ లు చర్యలు చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. విఆర్ఏలు బిఎల్ఓలుగా ఉండి, ఇతర శాఖల్లో సర్దుబాటు అవగా, అట్టి వారి నుండి బిఎల్ఓ రిజిస్టర్లు, ఫారాలు క్రొత్త బిఎల్ఓలకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. క్రొత్త బిఎల్ఓ లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండిబోయే వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్‌హార్డ్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పర్యటన సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం తెల్దారు పల్లిలో వెంచర్ లే అవుట్, గ్రీన్బెల్ట్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ముదిగొండ మండలం యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనఊరు బూమనబడి పనులను పరిశీలించి ఈ నెల 30లోపు పనులన్నీ పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం రూరల్, ముదిగొండ తహసీల్దార్లు రామకృష్ణ, రామారావు, ఖమ్మం రూరల్ సెక్టార్ అధికారి రాజారావు, బిఎల్ఓ లు, అధికారులు తదితరులు వున్నారు.

తుమ్మలని మర్యాదపూర్వకంగా కలిసిన తాటి

దమ్మపేట, సెప్టెంబర్ 03 (మనం న్యూస్) : దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుని వారి నివాసంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు తుమ్మల నాగేశ్వరావు అని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ గ్రామంలో చూసిన మీరు చేసిన అభివృద్ధి కనిపిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు కూడా మీ సేవలతో ఉమ్మడి రాష్ట్రానికి గుర్తింపు తెచ్చినటువంటి నాయకుడుగా మీ సేవలు తెలంగాణ రాష్ట్రానికి అవసరమని అభిమానులు కార్యకర్తలు, నాయకులు కోరుకుంటున్నారని తెలిపారు. తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది, మీ సేవలు తెలంగాణ రాష్ట్రానికి అవసరం ఉంది, మీరు కాంగ్రెస్ పార్టీలో చేరితే బాగుంటుందని కోరారు.

గురువాయిగూడెం సమీపంలో డీసీఎం లారీ దగ్ధం

కూసుమంచి,సెప్టెంబర్ 03, (మనం న్యూస్): ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గుర్వాయిగూడెం సమీపంలో ఖమ్మం - సూర్యాపేట జాతీయ రహదారిపై కెమికల్ లోడుతో వెళుతుండగా ప్రమాదవశాత్తు లారీ దగ్ధమైంది. డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి , ఎస్ఐ రమేష్ కుమార్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. రసాయనం నింపిన డ్రమ్ముల లోడుతూ , తుని నుంచి చర్లపల్లికి వెళ్తున్నా. ఘటన స్థలాన్ని సిఐ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

ఉర్దూ వర్సిటీ పాలక మండలి ఏర్పాటు

కర్నూలు సెప్టెంబర్ 3, మనం న్యూస్ :డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం పాలకమండలిని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి జె.శ్యామలరావు జీఓ ఎంఎస్ నంబర్ 79 ను జారీ చేశారు. పాలక మండలి సభ్యులుగా విద్యావేత్త ఉస్మానియా కళాశాల కరస్పాండెంట్ అజ్రా జావీద్ , పారిశ్రామి వేత్త ఎన్. నవీద్ పర్వేజ్, న్యాయవాది జి.ఎండీ.ఇబ్రహీం ను నియమించినట్లు ఉర్దూ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. వీరు మూడేళ్లపాటు పాలక మండలి సభ్యులుగా కొనసాగుతారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పారిశ్రామి వేత్త ఎన్. నవీద్ పర్వేజ్, న్యాయవాది జి.ఎండీ.ఇబ్రహీం (సీరాక్ బాషా సార్) ఎమ్మెల్యే స్వగహంలో కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ ని సీనియర్ లీడర్ మొయిజ్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు బొకే లతో సత్కరించారు. అలాగే తిరిగి కర్నూలు ఎమ్మెల్యే వారిని సత్కరించి మిఠాయి తినిపించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీం, నవీద మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ పేరుపేరునా కతజ్ఞతలు తెలుపుతూ ఎల్లప్పుడూ సేవలు అందించేందుకు ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జుబైర్ అహ్మద్, శశావలి, శానవాజ్ ఖాన్, శెక్షవాలి, చాంద్, ఫయాజ్, గాఫుర్ ఖాన్, అభిద్, వైస్సార్సీపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

54 మంది సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీస్‌లు జారీ

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, సెప్టెంబర్ 03, మనం న్యూస్: జిల్లాలోని గ్రామ/వార్డు సచివాలయాల్లో విధుల పట్ల అలసత్వం వహిస్తూ... గతవారం గైరు హాజరైన 54 మంది సచివాలయ సిబ్బందికి షో కాజ్ నోటీస్ లు జారీ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ సిబ్బంది తమ బయోమెట్రిక్ హాజరును రోజుకు మూడు సార్లు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల లోపు, తర్వాత మధ్యాహ్నం 2:30 నుండి 3.00 గంటలమధ్య స్పందన నిర్వహణ కోసం, సాయంత్రం 5.00 గంటల తర్వాత చివరిగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకం ద్వారా ప్రజలకు సత్వరమే సేవలు అందించాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా కొంతమంది సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ గైరు హాజరు కావడం జరుగుతోందన్నారు. ఈనెల 21 నుండి 26 వరకు వారం రోజులపాటు %+హౌ% వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్‌లో నమోదైన హాజరును పరిశీలిస్తే వారంలో ఒక్కసారి కూడా వారి బయోమెట్రిక్ హాజరు వేయక గైరు హాజరైన 54 మంది సచివాలయ సిబ్బందికి సంజాయిషీ కోరుతూ షో కాజ్ నోటీస్‌లు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆళ్లగడ్డ, బనగానపల్లి, చాగలమర్రి, డోన్, కోవెలకుంట్ల, పగిడ్యాల, ప్యాపిలి, రుద్రవరం, బండి ఆత్మకూరు, గోస్పాడు, జూపాడుబంగ్లా, కొలిమిగుండ్ల, మిడుతూరు, పాణ్యం, సంజామల, సిరివెళ్ల మండలాల్లోని గ్రామ సచివాలయాల సిబ్బంది అయిన ఎనర్జీ అసిస్టెంట్ లు, వీఆర్వోలు, వార్డ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీలు, పంచాయతీ సెక్రెటరీ, సర్వే అసిస్టెంట్లు, వెటర్నరీ ఫిషరీ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, మహిళా పోలీస్, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, ఎంపీఈవో తదితర 54 మంది సచివాలయ సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటన పేర్కొన్నారు.

కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

- ఎకరానికి ముప్పై వేలు నష్టపరిహారం ఇవ్వాలి
- రెండు లక్షల వరకు రైతుల అప్పులు రద్దు చేయాలి
- ఏపీ రైతుసంఘం డిమాండ్

దేవనకొండ సెప్టెంబర్ 3 మనం న్యూస్ : నెల రోజులుగా వరాలు కురవక రైతులు సాగుచేసిన పత్తి, వేరుశెగ, కంది, కొర్ర, సద్ద, జొన్న తదితర పంటలు ఎండిపోయే పరిస్థితి లో ఉన్నాయి. ఈ పరిస్థితిలో పంటలు దిగుబడి వచ్చే అవకాశం లేనందున రైతులు ఈ సంవత్సరం కూడా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది అని రైతులను ఆదుకొనేందుకు తక్షణ సహాయాన్ని అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం. జగదీష్, సీనియర్ నాయకులు తిమ్మప్పలు ప్రభుత్వాన్ని కోరారు.ఈ రోజు దేవనకొండ నందు వర్షాలు లేక ఎండిపోతున్న పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వరుస కరువు లతో రైతాంగం తీవ్ర నష్టాలలో ఉన్నారని అందువల్ల పంటలు సాగుకై అప్పుగా వడ్డీ వ్యాపారులు దగ్గర, బ్యాంకు లలో తెచ్చిన డబ్బులకు వడ్డీ చెల్లించే పరిస్థితి లేదన్నారు.ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ఆరంభంలో విత్తనాలు నాటిన తరువాత వర్షాలు రాక పోవడం తో నాటిన విత్తనాలు భూమిలోనే కలసిపోయి మొలకత్తలేదని అన్నారు. అందుకనే కర్నూల్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఎకరానికి ముప్పై వేల నష్ట పరిహారాన్ని రైతులకు ఇవ్వాలని కోరారు.సంవత్సరాలు తరబడి అతివష్టి, అనావష్టి వల్ల నష్ట పోతున్నా ప్రతి సంవత్సరం కరువు అంచనా వేస్తున్నా, కరువు మండలంగా ప్రకటిస్తున్నా ప్రభుత్వం ఇచ్చే పరిహారంలో రైతులకు అన్యాయం జరుగుతుంది అని అరకొరగా ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారన్నారు.అందుకనే రైతుకు న్యాయమైన నష్టపరిహారం, పంటల భీమా ఇచ్చి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. పంటలు దిగుబడి లేక బ్యాంక్ లనందు తీసుకున్న రైతులు అప్పులు కట్టలేని స్థితిలో ఉన్నారు. అందుకనే ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతుసంఘం నాయకులు ఇబ్రహీం, శివశంకర్, మహాదేవ, మహేశ్వరప్ప, ఈరన్న, తూకరం, శ్రీనివాస శెట్టి, రైతులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లల నమోదు ఖచ్చితమైన సర్వే 100 శాతం పూర్తి కావాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నారపరెడ్డి మౌర్య

కర్నూలు, సెప్టెంబర్ 03, మనం న్యూస్: జిల్లాలోని అన్ని మండలాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యలో బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) ఖచ్చితమైన సర్వే 100 శాతం పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య విద్యాశాఖ అధికారులను టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. ఆదివారం దూపాడు కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మండల విద్యాశాఖ అధికారులు, సిఆర్పిలు, ఎంఐఎస్, డిటిపిలతో నిర్వహిస్తున్న బడి ఈడు పిల్లల స్థూల నమోదు నిష్పత్తిపై (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) వర్క్ షాప్ నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, మరియు సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారిని టెలి కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ నార పరెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో బడి బయట ఉన్న 15 నుండి 18 సంవత్సరాలలోపు బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ లను కలెక్టర్ ఆదేశించారు. పాలిటెక్నిక్ కాలేజీ చైల్డ్ ఇన్ఫోకు సంబంధించి యూజర్ ఐడి, పాస్వర్డ్ వచ్చిందని రెండు రోజుల్లో గుర్తించిన పిల్లలందరినీ చేర్పించేందుకు ప్రత్యేక దష్టి సారించాలని ఆదేశించారు.జిల్లాలో ఇంకా 31,600 మంది పిల్లల గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే పెండింగ్ లో ఉందని మండల విద్యాధికారులు, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాలల అధ్యాపక సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చైల్డ్ ఇన్ఫోలో బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో) 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిఇఓ రంగారెడ్డి సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ వేణుగోపాల్, వర్క్ షాప్ ను పర్య వేక్షించారు. వర్క్ షాప్‌లో మండల విద్యాశాఖ అధికారులు, సిఆర్పిలు, ఎంఐఎస్, డీటీపీలు పాల్గొన్నారు.

విద్యారంగం-నిరుద్యోగంపై సదస్సు : డివైఎఫ్, ఎస్ఎఫ్ఐ

కర్నూలు సెప్టెంబర్ 03, మనం న్యూస్ :దేశ జనాభాలో 35 సంవత్సరాల వయసులోపు యువత 65% ఉన్నారు కానీ ఈ ఈ దేశ యువతకు ఉద్యోగం, ఉపాధి కరువై నిరుద్యోగులుగా రోడ్లపై తిరుగుతున్నారు. డిగ్రీలు పేజీలు చదివిన వారు కూలి పనులకు వెళుతున్నారని మాజీ డివైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు టి .రమేష్ కుమార్,మాజీ డివైఎఫ్ డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్,డివైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. స్థానిక నంద్యాల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో డివైఎఫ్-ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో విద్యారంగ- నిరుద్యోగంపై నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా మాజీ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు టి.రమేష్ కుమార్ గారు మాట్లాడుతూ దేశ జనాభాలో 35 సంవత్సరాల వయసులోపు యువత 65 శాతం ఉన్నారు. వారికి ఉద్యోగ ఉపాధి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని డిగ్రీలు పీజీలు చదివిన విద్యార్థులు కూలి పనులకు వెళ్తున్నారని తెలిపారు. మోడీ 2014 ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి గద్దెనిక్కారు కానీ ఆచరణలో సంవత్సరానికి కనీసం రెండు లక్షల ఉద్యోగాలు కూడా కల్పించలేకపోవడం సిగ్గుచేటుగా భావిస్తున్నామని తెలిపారు. 2017-18లో 4శాతంగా ఉన్న నిరుద్యోగం 2022లో 7శాతానికి పైగా పెరిగింది. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఒక కోటి యాభై లక్షల మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు.గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు పేదలకు ఉపాధి కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పక్షాల కషి వల్లే సాధించుకున్నాం. ఈ పథకానికి నిధులు క్రమీపి తగ్గించి ఎత్తివేయాలని చూస్తుంది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో 30 వేల కోట్లు తగ్గించారు అని తెలిపారు. మాజీ డివైఎఫ్ నాయకులు లక్ష్మణ్ మాట్లాడుతూ అంబానీ వంటి కార్పొరేట్లు బడా పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం తప్ప, దేశ ప్రజల కష్టాలు తీర్చడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేయడం లేదని అని పేర్కొన్నారు. ఫ్యాక్టరీలో మూత వలన కార్మికులు ఉద్యోగాలు కోల్పోతున్నారని ప్రస్తుతం ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడంతో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని. మోడీ సర్కార్ లేబర్ కోట్లు తెచ్చి కార్పొరేట్లకు రక్షణ కల్పిస్తుంది అని అన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిరంజన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో ప్రచారాలకు, మాటల వరకే పరిమితమయ్యారు ఆచరణలో మాత్రం ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక పోస్టుల భర్తీకి కషి చేయడం లేదని కనీసం ఒక ప్రభుత్వ ఉపాధ్యాయ అధ్యాపక పోస్టుల భర్తీ చేయలేదు అని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం కనీసం జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు స్థితిలో ఉంది. విద్యారంగంలో ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ దళిత గిరిజన బ్యాక్లాగ్ పోస్టులు లక్షల సంఖ్యలో ఉన్న ప్రభుత్వం భర్తీ చేయడం లేదు. సైన్యంలో రిక్రూట్మెంట్ కొరకు యువత ఎదురు చూసిన తరుణంలో అగ్నిపర్వతం నాలుగు సంవత్సరాల కాంట్రాక్టు ఉద్యోగాలకు తెరలేపడంతో దేశంలో యువత పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసింది అని తెలియజేశారు. అయినా మోడీ ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకుండా మొండిగా అగ్నిపర్తి రిక్రూట్మెంట్ అమలు చేసింది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పకోడీలు అమ్ముకొని బతకాలని కేంద్ర మంత్రి సిగ్గులేకుండా మాట్లాడి యువతను అవహేళనకు గురిచేశారు. ఇంజనీరింగ్ పట్టబద్రులు ప్రతి సంవత్సరం లక్షల మంది డిగ్రీ పట్టాలు చేతబట్టి బయటకు వస్తుంటే వారికి ఐదు శాతం కూడా ఉద్యోగాలు కల్పించడం లేదు. పైగా ఐటి సహా వివిధ రంగాల్లో ప్రవేట్ కంపెనీలకు లాభాపేక్షతో వేలాది మందిని నిర్దాక్షణ్యంగా తొలగిస్తున్నారు. డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ యువతే మన దేశానికి వెన్నెముకాన్ని ప్రాగ్భలాలు పలికే పాలకులు ఆచరణలో యువతను నిర్వీర్యం చేస్తున్నారు వారి అసంతప్తిని మతోన్మాదం వైపు మళ్లించి దేశ భవిష్యత్తు తో చెలగాటమాడుతోంది మోడీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి పాలించే అర్హత లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాన్ని ఎండగట్టాలని అందుకోసం దేశంలోని విద్యార్థులు యువకులు ఐక్యం కావాలని పోరాడి మనకు రావలసిన ఉద్యోగాలు సాధించుకోవాలని నిరుద్యోగ నిర్మూలనకు కషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న బారాలకు వ్యతిరేకంగా విద్యుత్ చార్జీలు తగ్గింపుకు ప్రజలు ఆందోళనలకు సిద్ధపడాలని విజ్ఞప్తి చేశారు సెప్టెంబర్ 4 సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలన్నింటికీ నోటిఫికేషన్లు విడుదల చేయాలి

- ఉపాధి కల్పించేంతవరకు నిరుద్యోగ భృతి చెల్లించాలి-యం.ఏ గఫూర్
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు

కర్నూలు సెప్టెంబర్ 03మనం న్యూస్ : సిపిఎం జయభేరి కార్యక్రమంలో భాగంగా ఈరోజు కర్నూలు జిల్లా కేంద్రంలోని బిర్లా కాంపౌండ్ విజేత స్టడీ సర్కిల్ నందు నిరుద్యోగ సమస్య-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి అనే అంశంపై సదస్సు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఏ గఫూర్ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కర్నూల్ మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వాలకు యూత్ పట్ల సరైన విధానాలు లేకపోవడం వల్లే ఈరోజు భారీగా నిరుద్యోగం పెరిగిపోయిందని తెలిపారు. మనకంటే వెనకాల స్వాతంత్రం పొందిన చైనా అక్కడ పేదరికాన్ని నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో ప్రాధాన్యత క్రమంగా పెట్టుకుని ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకొని నిరుద్యోగం లేకుండా పేదరికం లేకుండా చేసిందని తెలిపారు. భారత ప్రభుత్వానికి భారతదేశంలోని యువత శక్తిని ఉపయోగించుకోవడానికి సరైన ప్రణాళికలు విధానాలు లేకపోవడం వల్ల దాదాపుగా చదువుకున్న చదువు లేని యువత 33% ఉపాధి లేక తీవ్రమైన నిరాశలో ఉండి యూత్ కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఒక రైల్వే లోనే ఆరు లక్షల ఉద్యోగాలు ఆర్మీలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. దీంతోపాటు బ్యాంకుల విలీనం వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రిక్రూట్మెంట్ పూర్తిగా సన్నగిల్లిందని తెలిపారు. దేశ రక్షణకు సంబంధించిన ఆర్మీలో కాంట్రాక్ట్ పద్ధతిలో అగ్నిపత్ స్కీమును ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఇంతకంటే దౌర్భాగ్యం ఏమైనా ఉంటుందా అని తెలిపారు. ప్రభుత్వాలు మానవ శక్తిని ఉపయోగించుకోకుండా కత్రిమ మేధస్సు పైనే ఆధారపడి కార్పొరేట్ల లాభాలు పెంచి పోషించడానికి ప్రభుత్వాల వైఖరి ఉంటుందని తెలిపారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ఇప్పుడు ఎన్ని కోట్ల ఉద్యోగాలు ఇచ్చాడని ప్రశ్నించాడు. రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం అధికారంలో రాకముందు రెండు లక్షల 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 80,000 వేల ఉపాధ్యాయ గ్రూప్స్ ఎస్సై కానిస్టేబుల్ లైబ్రరీ పశుసంవర్ధక శాఖ తదితర ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. నాలుగు సంవత్సరాలు గడిచినా ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదని రోజురోజుకి విద్యార్థులు పెరుగుతున్న ఉపాధ్యాయ పోస్టులో భర్తీ లేకుండా చదువులు ఏ విధంగా ముందుకు సాగుతాయని ప్రశ్నించాడు. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఖాళీలన్నింటినీ నింపాలని ఉద్యోగం, ఉపాధి చూపించే వరకు నిరుద్యోగ భతి ఇవ్వాలని ఇది బిక్ష కాదు హక్కుగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్ల మీద ఉన్న ప్రేమ దేశంలోని ప్రజల పైన ముఖ్యంగా యూత్ పైన ప్రభుత్వాలకి లేదని అన్నారు. సిపిఎం పార్టీ నిరుద్యోగులు చేసే అన్ని రకాల పోరాటాలకు మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు నగేష్ రాఘవేంద్ర హుస్సేన్ భాష విద్యార్థి సంఘం నాయకులు అబ్దుల్లా సాయి ఉదయ్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు నగరంలో 26వ మహాప్రభ మహోత్సవం

కర్నూలు, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు నగరంలో వెలసిన శ్రీసంతాన నాగమ్మ 26వ శ్రావణమాస ప్రభ మెత్సవము అంగరంగవైభవంగా జరిగింది కోరిన వారి పాలిట కొంగు బంగారంగా విలసిల్లుతున్న అమ్మవారి కోసం భకులు పెద్ద ఎత్తున పాల్గొని జయ జయ ధ్వానాలు చేశారు దేవాలయం నుండి పాతబస్టాండులోని ఆంజనేయ స్వామి దేవాలయం వరకు మేళ తాళాలతో తప్పెట్లతో ఊరేగింపు ఘనంగా జరిగింది ప్రతి సంవత్సరం భక్తాదులు జిల్లా నలుమూలల నుండి వస్తూ భక్తాదులు పెరుగుతూ దేవాలయ ప్రాశస్త్యం పెరుగుతుండడం గమనార్హం ఈకార్యక్రమంలో పూ జారి నాగన్న దేవాలయ సేవకులు వెంకటేష్ మహేష్ ప్రసాద్ మరియు భక్తాదులు దేవాలయ పెద్దలు పట్టణ పెద్దలు హిందూ బంధువులు బిజెపి నాయకులు వేల్పులగోపాల్ మల్లేష్ నాయుడు శివరాముడు ఆనంద్ మొదలగు నవారు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు

- జిల్లా ఉషూ సంఘం చైర్మన్ డాక్టర్ శంకర్ శర్మ

కర్నూలు, సెప్టెంబర్ 3, మనం న్యూస్ : ఆగస్టు 27, 28 తేదీలలో ప్రకాశం జిల్లా చీమకుర్తిలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జిల్లా క్రీడాకారులు 12 ఓల్డ్ మెడల్ 4 సిల్వర్ 16 పథకాలు సాధించారు.ఈ సందర్భంగా పెద్ద మార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం నాడు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా ఉషూ సంఘం చైర్మన్ డాక్టర్ శంకర్ శర్మ విచ్చేసి మాట్లాడుతూ చిన్నారులు చదువుతోపాటు కరాటే ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఆరోగ్యం కొరకు ఆత్మ రక్షణ కొరకు తోలుపడుతుందని అన్నారు రాష్ట్రస్థాయి పోటీలో పథకాలు సాధించినందుకు క్రీడాకారులకు అభినందిస్తూ ఇలాగే రోజు క్రీడాకారులు సాధన చేయాలని ఈ కరాటే మార్షల్ ఆర్ట్స్‌ను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు అనంతరం పథకాలు సాధించిన క్రీడాకారులకు పథకాలు ప్రశంస పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ బాలికల పాఠశాల హెడ్మాస్టర్ మౌలాలి మాస్టర్లు క్రాంతి పాల్గొన్నారు అని మాస్టర్ టి శ్రీనివాసులు తెలిపారు.

నేడు వైఎస్సార్ సెంటినరీ హాలులో ''జగనన్నకు చెబుదాం - స్పందన''

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, సెప్టెంబర్ 03, మనం న్యూస్ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ సోమవారం (04-09-23) నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో ''జగనన్నకు చెబుదాం - స్పందన'' కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి సెప్టెంబర్ 04 వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా ''జగనన్నకు చెబుదాం - స్పందన'' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జగనన్న నూతన గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వై.ప్రదీప్ రెడ్డి

కోసిగి, సెప్టెంబర్ 03, (మనం న్యూస్) :కోసిగి మండలం, వందగల్లు గ్రామానికి చెందిన కమ్ములహతి పెద్ద ఆంజనేయ జగనన్న కాలనీలో నూతన గహప్రవేశానికి వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకుడు వై ప్రదీప్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన పక్కా ఇళ్లను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు నాడిగేను నరసింహులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మహాంతేష్ స్వామి, యువజన నాయకులు జగదీష్ స్వామి, వందగల్ సర్పంచ్ కాల్వ కొరువంజమ్మ, నేలకోసిగి సర్పంచ్ లక్ష్మణ, కాల్వ లక్ష్మన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

నిగర్ షాజీ

ఆదిత ఎల్-1లో ప్రయోగంలో..

నారీ శక్తి

సూర్యుడిపైకి రాకెట్ పంపిన 'ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని' కథ

న్యూఢిల్లీ/ బెంగళూర్, సెప్టెంబర్ 3 : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చరిత్రలో తొలిసారిగా సూర్యునిపై అధ్యయనం చేసేందుకు ఆదిత్య-ఎల్1 అంతరిక్ష నౌకను శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. రాకెట్ ప్రయోగం విజయవంతమవడంతో ఇస్రో చీఫ్ సోమనాథ్ సంతోషం వ్యక్తం చేసి, ప్రసంగించారు. ఆయన తర్వాత ఆదిత్య-ఎల్1 ప్రాజెక్ట్ డైరెక్టర్ నిగర్ షాజీ స్టేజి మీదకు వచ్చారు. ఆదిత్య-ఎల్1 విజయవంతంగా ప్రయోగించడంతో ప్రాజెక్టు బృందం కల నెరవేరిందని నిగర్ అన్నారు. అంతరిక్ష నౌక విజయవంతంగా గమ్యస్థానానికి చేరుకుంటోందని ఆమె ప్రకటించారు. 'వ్యోమనౌక తన 125 రోజుల ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆదిత్య-ఎల్1 గమ్యస్థానానికి చేరుకుంటే అది భారత అంతరిక్ష రంగానికి గొప్ప ఆస్తి అవుతుంది' అని నిగర్ అనగానే శాస్త్రవేత్తల చప్పట్లతో మార్మోగింది ఇస్రో హాల్.

ప్రభుత్వ పాఠశాలలో చదివి.. ఇస్రోకు

తమిళనాడులోని తెన్కాసి జిల్లా సెంగోట్టెకి చెందిన నిగర్ షాజీ 1987 నుంచి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో పనిచేస్తున్నారు.

1 నుంచి 12వ తరగతి వరకు సెంగోట్టెలోని తిరు రామమంత్రం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదివారు నిగర్ షాజీ.

పన్నెండో తరగతి పూర్తి చేసిన అనంతరం నిగర్ షాజీకి మెడిసిన్ చదివే అవకాశం వచ్చినా, సైన్స్పైఉన్న ఆసక్తితో ఇంజినీరింగ్ను ఎంచుకున్నట్లు ఆమె సోదరుడు షేక్ సలీం బీబీసీతో తెలిపారు.

'స్కూల్లో ఉన్నప్పటి నుంచే షాజీకి సైన్స్ అంటే ఆసక్తి. నేషనల్ సైన్స్ సెంటర్ స్కాలర్షిప్ ద్వారానే 8 నుంచి 12వ తరగతి వరకు చదివారు' అని సలీం చెప్పారు.

అప్పట్లో ప్రభుత్వ పాఠశాలలో తమిళ మీడియం విద్యాభ్యాసంతో పాటు ఇంగ్లిష్ మీడియం విద్య కూడా ఉండేదన్నారు సలీం. అయితే ఇంగ్లిష్ మీడియానికి రూ.15 ఫీజు చెల్లించాల్సి వచ్చేదని తెలిపారు.

'మా నాన్నగారు 1940లలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ చదివారు. అయితే ఉద్యోగంపై దృష్టి పెట్టకుండా ఆయన వ్యవసాయం వైపు మొగ్గుచూపారు'' అని సలీం చెప్పారు.

మెడిసిన్ కాకుండా ఇంజినీరింగ్ వైపు..

12వ తరగతి తర్వాత తిరునల్వేలిలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదివారు నిగర్ షాజీ.

1986లో ఇంజినీరింగ్ పూర్తి చేసిన తర్వాత, అదే ఏడాది ఒక వార్తాపత్రికలో ఇస్రో ప్రకటన చూసి నిగర్ దానికి దరఖాస్తు చేసుకున్నారని సలీం చెప్పారు.

అప్పట్లో ఇంజనీర్ల కోసం ఇస్రో తరచుగా వార్తాపత్రికలలో ప్రకటనలు ఇచ్చేది, నిగర్ షాజీ జూన్, జూలైలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఆగస్టులో రిక్రూట్మెంట్ ప్రకటనను చూసి దరఖాస్తు చేసుకుంది. 83 మంది అప్లై చేయగా ఆరుగురు ఎంపికయ్యారు. వారిలో నిగర్ అగ్రస్థానంలో నిలిచారు అని సలీం గుర్తుచేసుకున్నారు.

తొలుత శ్రీహరికోటలో పనిచేసిన నిగర్ షాజీ, మూడు నెలల తర్వాత బెంగళూరులోని ఇస్రో కార్యాలయానికి బదిలీ అయ్యారు. మొదట్లో ఉపగ్రహాలను ట్రాక్ చేయడంలో పనిచేశారామె. ఆ తర్వాత శాటిలైట్ తయారీలో భాగమయ్యారు.

ఆదిత్య కోసం నాసాలో శిక్షణ

నిగర్ షాజీ ఆదిత్య-ఎల్1 ప్రాజెక్ట్తో పాటు చంద్రయాన్ ప్రాజెక్టులలో కూడా పనిచేశారు.

మూడు దశాబ్దాల ఈ ప్రయాణంలో అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన శిక్షణ కోసం అమెరికా, స్కాట్లాండ్ వంటి దేశాలకు వెళ్లారు నిగర్.

'ఆదిత్య-ఎల్1 కోసం నాసాలో శిక్షణ తీసుకున్నారు నిగర్' అని సలీం చెప్పారు.

1987లో ఇస్రోలో చేరిన తర్వాత 2000లో ఐటీ రంగం వృద్ధి కారణంగా నిగర్ షాజీ సహచరులు కొందరు ఐటీకి మారారని, నిగర్ షాజీ కూడా ఆ రంగానికి మారాలనుకున్నారని సలీం తెలిపారు.

పే కమిషన్ రాకముందు ఇస్రోలో జీతాలు తక్కువగా ఉండేవని, ఆ కాలంలో ఇస్రోతో పోలిస్తే ఐటీ రంగంలో పనిచేస్తున్న వారికి జీతాలు ఎక్కువగా ఉండేవని ఆయన గుర్తుచేసుకున్నారు.

ప్రభుత్వ ఖర్చులతో చదివింది కాబట్టి, సమాజం కోసం ఇస్రోలోనే పని కొనసాగించాలని నిగర్ నిర్ణయించుకున్నారని సలీం తెలిపారు.

ప్రస్తుతం 85 ఏళ్ల తల్లితో కలిసి బెంగళూరులో నివసిస్తున్నారు నిగర్ షాజీ. ఆమె ఏడాది క్రితం పదోన్నతి కూడా పొందారు.

ఆదిత్య-ఎల్1 ప్రాజెక్టులో సుమారు ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్నారు నిగర్. ఆమె భర్త గల్ఫ్ దేశంలో ఇంజనీర్గా పనిచేస్తున్నారు. నిగర్ కొడుకు నెదర్లాండ్స్లో సైంటిస్ట్గా పనిచేస్తున్నారు.

ప్రాజెక్టు డైరెక్టర్లంతా ఒక రాష్ట్రం వాళ్లే..

చంద్రయాన్ 1 ప్రాజెక్ట్ డైరెక్టర్ మైలస్వామి అన్నాదురై, చంద్రయాన్ 2 ప్రాజెక్ట్ డైరెక్టర్ వనిత, చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ డైరెక్టర్ వీరముత్తువేల్ ముగ్గురూ తమిళనాడుకు చెందినవారే.

ఆదిత్య-ఎల్ 1 ప్రాజెక్ట్ డైరెక్టర్ నిగర్ కూడా తమిళనాడుకు చెందినవారే.

ఈ సందర్భంగా నిగర్ షాజీని డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి అభినందించారు.

దేశ అంతరిక్ష ప్రయాణంలో ఒక ప్రధాన మైలురాయిగా నిలిచే అన్వేషణ కార్యక్రమానికి నాయకత్వం వహించారని, ఆమె విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు కనిమొళి ట్విటర్లో పోస్ట్ చేశారు.

ఇది నాకు మూడో జన్మ..

- అటువంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయొద్దు!
- మాజీ సీఎం ఎమోషనల్..

బెంగళూరు, సెప్టెంబర్ 3 : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, జేడీఎస్ ఎమ్మెల్యే కుమారస్వామి ఇటీవల అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. సకాలంలో ఆయన ఆస్పత్రిలో చేరడంతో ముప్పు తప్పిందని వైద్యులు ఇప్పటికే చెప్పారు. ఈ క్రమంలోనే కుమారస్వామి ఆదివారం డిశ్చార్జి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది తనకు మూడో జన్మ అని చెప్పారు. దేవుడికి, చికిత్స అందించిన వైద్యుల బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ.. రాష్ట్ర ప్రజలకు సేవ చేసేందుకు కొత్త జీవితాన్ని పొందినట్లు తెలిపారు. స్ట్రోక్ వంటి లక్షణాలు కనిపిస్తే ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'ఈ రోజు మీతో మాట్లాడుతున్నానంటే.. నేను పునర్జన్మ పొందినట్లే చెప్పాలి. ఒక వ్యక్తికి ఒక జన్మ ఉంటే.. నా ఆరోగ్యం విషయంలో 64 ఏళ్ల వయసులో దేవుడు నాకు మూడో జన్మ ఇచ్చినట్లు భావిస్తున్నా' అని కుమారస్వామి చెప్పారు. ఆస్పత్రిలో చేరిన రోజు జరిగిన పరిణామాలను గుర్తుచేసుకుంటూ.. 'ఆ రోజు అర్ధరాత్రి 2 గంటలకు మెలకువ వచ్చింది. అనారోగ్యంగా ఉన్నట్లు గుర్తించా. పక్షవాతం లక్షణాలు కావచ్చని అనుమానం వచ్చింది. ఆలస్యం చేయకుండా.. వెంటనే వైద్యులను సంప్రదించా. వారి సలహాలతో ఆస్పత్రిలో చేరాను' అని చెప్పారు. స్ట్రోక్కు సంబంధించిన లక్షణాలు కనిపించినప్పుడు ఒక్క నిమిషం కూడా వృథా చేయొద్దని ప్రజలకు కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. ఆ రోజు తాను లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. జీవితాంతం మంచానికే పరిమితమయ్యేవాడినన్నారు. ఇదిలా ఉండగా.. కుమారస్వామి ఆగస్టు 30న తెల్లవారుజామున నగరంలోని ఓ ఆసుపత్రిలో చేరారు. ఆయనకు స్ట్రోక్ వచ్చిందని, ఆ తర్వాత పూర్తిగా నయమైందని చికిత్స అందించిన వైద్యులు తెలిపారు.

కుమిలే ప్రజలకు జమిలితో ఓదార్పా..

- కేంద్రం వైఖరిపై కేజ్రీవాల్ ఫైర్

చండీగఢ్, సెప్టెంబర్ 3 : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జమిలి పాటపాడుతోందని, అయితే ఈ ఏకకాల ఎన్నికలతో దేశంలోని సామాన్యుడికి ఒరిగేదేమిటని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఆదివారం ఆయన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్తో కలిసి హర్యానాలో పార్టీ సభలలో పాల్గొనేందుకు ఇక్కడికి వచ్చారు. దేశంలోని సాధారణ పౌరుడు పలు రకాల సమస్యలతో సతమతమవుతున్నాడని, వీటిని కాదని ఇప్పుడు ఒన్ నేషన్ ఒన్ ఎలక్షన్ విధానానికి దిగడం వల్ల బాధిత ప్రజలకు ఏమైనా సముద్ధరించినట్లు అవుతుందా? కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆలోచన ఏమిటనేది తనకు ఆశ్చర్యం కల్గిస్తోందన్నారు. దేశ ప్రజలకు కావాల్సింది ఒన్ నేషన్ , ఒన్ ఎలక్షనా? లేక ఒన్ నేషన్ ఒన్ ఎడ్యుకేషనా? లేక ఒన్ నేషన్ ఒన్ ట్రీట్మెంటా? ఏది అని కేజ్రీవాల్ నిలదీశారు. అందరికి సమాన అవకాశాలు, విద్య రంగంలో ఛాన్సులు , పేద ధనికి తేడాల్లేకుండా సముచిత రీతిలో ఆదరించడం జరగాల్సి ఉందని తెలిపారు. ఇవి జరగాల్సినవి, వీటిని గాలికి లేదా పక్కకు పెట్టి ఈ ఎన్నికల మీద దృష్టి పెట్టడం ఎందుకు? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. హర్యానాలో కూడా ఆప్ ద్వారా ప్రజలకు ఉచిత ప్రామాణిక విద్యను , ఫ్రీ కరెంటును కల్పిస్తుందని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.

కేటుగాళ్ల కొత్త ప్లాన్..

14కిలోల బంగారాన్ని మట్టిలో పాతిపెట్టి..

కోల్కత్తా, సెప్టెంబర్ 3 : బంగారం తరలింపు కోసం కొందరు కేటుగాళ్లు వివిధ మార్గాలను ఎంచుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఎయిర్పోర్టులో, కార్లలో బంగారం తరలిస్తున్న ఘటనలు చూసే ఉంటాం. కానీ.. కొందరు కేటుగాళ్లు ఏకంగా బంగారాన్ని అడవిలో దాచిపెట్టి.. తరలింపునకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలో భద్రతా దళాలు భారీ మొత్తంలో బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్లో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. భారత్ - బంగ్లాదేశ్ సరిహద్దులోని ఓ గ్రామం సమీపంలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, డైరెక్టరేట్ ఆఫ్ ఇంటెలిజెన్స్ అధికారులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్లో 106 బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకున్నారు. అయితే, గ్రామం సమీపంలోని అటవీ ప్రాంతంలో సెప్టెంబర్ 2న సోదాలు చేయగా.. ఓ గుంత తవ్వి మట్టికింద అక్రమంగా దాచి ఉంచిన 106 బంగారం బిస్కెట్లు, ముక్కలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం బిస్కెట్ల బరువు దాదాపు 14.3 కిలోలు ఉంటుందని తెలిపార. ఈ బంగారం ధర రూ.8.5 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. కాగా, బంగారం అక్రమ తరలింపులో వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తితో పాటు అతడికి సహాయకుడిగా ఉన్న మరొకరిని అరెస్టు చేసినట్టు అధికారులు వెల్లడించారు. దీంతో, ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

సనాతన ధర్మం అనేది ఓ రోగం..

- ఉదయనిధి స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

చెన్నై, సెప్టెంబర్ 3 : తమిళనాడు సీఎం కుమారుడు, మంత్రి ఉదయనిధి స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం సామాజిక న్యాయానికి విరుద్ధమని, దానిని పూర్తిగా నిర్మూలించాలంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం అనేది మలేరియా, డెంగ్యూ లాంటిది, కాబట్టి దీనిని నిర్మూలించాలి, వ్యతిరేకించకూడదు అంటూ మాట్లాడారు. మంత్రి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మంత్రిపై కేసు పెట్టాలని పలువురు పిలుపునిస్తున్నారు. మంత్రి ఉదయనిధి చేసిన కామెంట్స్ పై తమిళ నాడు బీజేపీ మండిపడింది. సనాతన ధర్మాన్ని ఉదయనిధి మలేరియా, డెంగ్యూలతో పోల్చుతున్నారన్నారు. దీనిని వ్యతిరేకించడం కాకుండా సమూలంగా నిర్మూలించాలని అభిప్రాయపడుతున్నారన్నారు. క్లుప్తంగా చెప్పాలంటే సనాతన ధర్మాన్ని పాటించేవారు జనాభాలో 80 శాతం మంది ఉన్నారని, వారిని సామూహికంగా హత్య చేయాలని ఆయన అభిప్రాయపడుతున్నారన్నారు. అయితే ఈ మొత్తం వ్యవహారంపై ఉదయనిధి క్లారిటీ ఇచ్చారు. సనాతన ధర్మాన్ని పాటించే వాళ్లని తాను ఏమీ అనలేదని అన్నారు. మతాలు, కులాల పేరిట సనాతన ధర్మం అనేది సమాజాన్ని విభజిస్తోందని, మనుషుల్ని, సమానత్వాన్ని ఈ సనాతన ధర్మం విడగొట్టేస్తోందని అభిప్రాయపడ్డారు. తాను మాట్లాడిన ప్రతీ మాటకు కట్టుబడి ఉంటానన్న ఆయన .. సనాతన ధర్మం వల్ల బాధపడుతున్న బలహీన వర్గాలు, బడుగు వర్గాల ప్రజల తరుపున మాట్లాడానన్నారు. కోవిడ్, డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు ఈ సమాజానికి ఎలా హానికరమో.. ఈ సనాతన ధర్మం కూడా హానికరమే అంటూ ట్వీట్ చేశాడు. దీనిపై తనకు ఎవరు ఎలాంటి నోటీసులు పంపినా, సవాళ్లు విసిరినా నేను రెడీ అంటూ ట్వీట్ చేశారు.

బీజేపీ ఆపరేషన్ లోటస్ షురూ!

బెంగళూరు: ఇటీవల కర్ణాటక జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీజేపీపై కాంగ్రెస్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎన్నో ప్లాన్స్ చేస్తూ ముందుకుసాగింది. కానీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కొన్ని హామీలు ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో హస్తం పార్టీ గెలుపు ఖాయమైంది. ఇక, తాజాగా కర్ణాటక రాజకీయాలపై బీజేపీ మాజీ మంత్రి కేఎస్ ఈశ్వరప్ప సంచలన కామెంట్స్ చేశారు. అయితే, మాజీ మంత్రి ఈశ్వరప్ప ఆదివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్లాన్ సిద్ధమైనట్టు తెలిపారు. కర్ణాటకలో ఆపరేషన్ లోటస్ త్వరలోనే ప్రారంభం కానుందని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ లేదని, 2024 లోక్సభ ఎన్నికల తర్వాత ఆ పార్టీ ఏ రాష్ట్రంలోనూ అధికారంలో ఉండదని హాట్ కామెంట్స్ చేశారు.

ఈవీఎంలకే రూ.9,284కోట్లు కావాలి

- అదీ 15 ఏళ్లకోసారి మార్చాలిగతంలోనే చెప్పిన ఎన్నికల సంఘం
- ప్రస్తుత కమిటీకీ ప్రధానాంశమిదే!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలను నిర్వహిస్తే ఈవీఎంలు, వీవీ ప్యాట్లను సమకూర్చుకోవడానికే రూ.9,284 కోట్లు కావాల్సి వస్తుందని గతంలో ఒకసారి ఎన్నికల సంఘం (ఈసీ) లెక్కలేసింది. భారీ స్థాయిలో ఈవీఎంలను సమకూర్చుకోవాల్సి ఉంటుందని, ఒక్కో ఈవీఎం 15ఏళ్లపాటే పని చేస్తుందని తేల్చింది. కేంద్రం జమిలి ఎన్నికల దిశగా ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఇదే అంశం మరోసారి తెరమీదికి రానుంది. రామ్నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి కమిటీ పరిశీలించనున్న అంశాల్లో ఇదీ ముఖ్యమైనదే. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై న్యాయ, సిబ్బంది వ్యవహారాలపై ఏర్పాటైన శాఖాపరమైన స్టాండింగ్ కమిటీ 2015 డిసెంబరులో ఒక నివేదిక సమర్పించింది. అందులో జమిలి ఎన్నికలకు ఎదురయ్యే ఇబ్బందులను ఈసీ వివరించింది. 'జమిలి ఎన్నికలకు ప్రధాన సమస్య భారీ ఎత్తున ఈవీఎంలను, వీవీ ప్యాట్లను సమకూర్చుకోవడం. ఇందుకోసం రూ.9,284 కోట్లు అవసరమవుతాయి. ఒక్కో ఈవీఎం జీవిత కాలం 15ఏళ్లు. ఆ తర్వాత మళ్లీ సమకూర్చుకోవాలంటే అంతే వ్యయం చేయాలి. వాటి నిల్వకూ మరిన్ని గోదాములు అవసరమవుతాయి. ఈ ఖర్చు అదనం' అని ఈసీ వెల్లడించినట్లు కమిటీ నివేదిక పేర్కొంది. ప్రస్తుతం భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనే ప్రభుత్వరంగ సంస్థలే వీటిని తయారు చేస్తున్నాయి.

ముందస్తు ఎన్నికల ఆలోచనే లేదు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : ముందస్తు సార్వత్రిక ఎన్నికలను పిలిచే ఆలోచన ప్రభుత్వానికి లేదని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తేల్చి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ తన పదవీ కాలం చివరి రోజు వరకు భారత పౌరులకు సేవ చేయాలని కోరుకుంటున్నారని అన్నారు. సార్వత్రిక ఎన్నికలతో పాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికలను ఆలస్యం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పారు. ముందస్తు ఎన్నికలు లేదా ఆలస్యం కావడం వంటి అన్ని చర్చలను మీడియా ఊహాగానాలు అని కొట్టిపారేశారు. ప్రభుత్వం 'ఒక దేశం-ఒక ఎన్నిక'పై ఒక కమిటీని ఏర్పాటు చేసింది. 'ఒక దేశం-ఒక ఎన్నిక' కోసం నిబంధనలను ఖరారు చేసే ముందు కమిటీ సభ్యులతో విస్తృతమైన చర్చలు చేస్తుంది అని కేంద్ర మంత్రి చెప్పారు. అధీర్ రంజన్ చౌదరి 'వన్ నేషన్-వన్ ఎలక్షన్ కమిటీ'లో భాగం కావాలని ప్రభుత్వం కోరుకుంటుందని మంత్రి చెప్పారు. ప్రతిపక్షాల గొంతు కూడా ఉండాలనే ఈ చర్య మోడీ ప్రభుత్వం విశాల హృదయాన్ని తెలియజేస్తుంది అని అన్నారాయన. సెప్టెంబర్ 18న ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అయితే ప్రత్యేక సమావేశాల ఎజెండాను మాత్రం వెల్లడించలేదని కేంద్ర మంత్రి సూచించారు. ప్రత్యేక సెషన్ అజెండాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తగిన సమయంలో వెల్లడిస్తారు అని ఠాకూర్ చెప్పారు. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్'పై రాజకీయ దుమారం రేగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ప్రభుత్వం తన అధికారాన్ని పొడిగించేందుకు వన్ నేషన్, వన్ ఎలక్షన్ను ఉపయోగించుకునేందుకు ప్రయత్నిస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనేది రాజ్యాంగ సంస్కరణ, ఇది దేశానికి ప్రయోజనం చేకూరుస్తుందని ప్రభుత్వం ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ కమిటీ తన నివేదికను ఆరు నెలల్లో సమర్పించాల్సి ఉంది. ఆ తర్వాత కమిటీ సిఫార్సులను అమలు చేయాలా వద్దా అనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది. వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రతిపాదనపై రాజకీయ పార్టీలు, నిపుణుల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయి. కొంత మంది ఈ ప్రతిపాదనను స్వాగతించారు. ఇది డబ్బు ఆదా చేస్తుందని, సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని కొందరు అభిప్రాయపడ్డారు. మరికొందరు ప్రతిపాదన సాధ్యాసాధ్యాల గురించి, ప్రజాస్వామ్యంపై దాని ప్రభావం గురించి ఆందోళన వ్యక్తం చేశారు.ఏదైనా తుది నిర్ణయం తీసుకునే ముందు వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రతిపాదనపై విస్తృత సంప్రదింపులు జరపడానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం తెలిపింది. ఈ నెల 18-22 వరకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు కోసం కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఎగిరి గంతేయాల్సింది పోయి ప్రతిపక్షాలన్నీ అనవసర విమర్శలు చేస్తున్నాయని.. ఒకేసారి అసెంబ్లీ స్థానాలకు, పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తే బోలెడంత డబ్బును, సమయాన్ని ఆదా చేసుకోవచ్చు కదా అని సమాచార, ప్రచార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. మా ప్రభుత్వం ఎప్పటినుంచో ఒకే దేశం ఒకే ఎన్నికలు గురించి చెబుతూనే ఉంది. మా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా దీన్ని ఆమోదించారు. ప్రజలకు ఉపయోగపడే విషయంలో మాట్లాడటానికి వారు ఎప్పుడూ ముందుకు రారు. విలువైన పార్లమెంట్ సమీవేశాల సమయాన్ని వృధా చేయడమే వారికున్న ఏకైక లక్ష్యం. మీరే చూశారు మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో వారు సమయాన్ని ఎలా వృధా చేశారో. అంతెందుకు గతంలో ఒకే దేశం.. ఒకే పన్ను విధానాన్ని తెరపైకి తీసుకొస్తూ జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినప్పుడు కూడా వారు ఇదే విధంగా గొడవ చేశారు. కానీ ఈరోజు ఒకే పన్ను విధానం వలన రూ.90,000 వచ్చే చోట రూ.1,60,000 ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని అన్నారు. అదే విధంగా ఒకే దేశంలో ఒకే ఎన్నికల నిర్వహిస్తే మరింత డబ్బు ఆదా చేయవచ్చని.. బోలెడంత సమయం కలిసొస్తుందని అన్నారు. ఆ డబ్బును ప్రజల సంక్షేమానికి వినియోగించవచ్చని అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేయకుండా సమాలోచన చేయాలని కోరుతున్నానన్నారు.



23 ఏళ్ల తర్వాత ట్రోఫీని ముద్దాడిన మెహున్ బగన్ ఫుట్‌బాల్ జట్టు

డ్యురాండ్ కప్‌లో మొహున్ బగన్ సూపర్ జెయింట్ జట్టు సంచలనం సృష్టించింది. 23 ఏళ్ల తర్వాత చాంపియన్‌గా అవతరించింది. ఆదివారం ఈస్ట్ బెంగాల్‌తో జరిగిన ఫైనల్లో 1-0తో గెలుపొందింది. ఉత్కంఠ రేపిన ఈ పోరులో దిమిత్రి పెట్రాటోస్ ఏకైక గోల్ కొట్టడంతో మొహున్ బగన్ జట్టు సంబురాల్లో మునిగి పోయింది. అంతేకాదు ఈ గెలుపుతో ఈ టోర్నీలో విజయవంతమైన జట్టుగా నిలిచింది. 16 టైటిళ్లతో ఘనమైన రికార్డు ఉన్న ఈస్ట్ బెంగాల్ రెండో స్థానంతో సరి పెట్టుకుంది. టైటిల్ పోరులో ఇరుజట్లు నువ్వానేనా అన్నట్టు తలపడ్డాయి. 62వ నిమిషంలో రెడ్ కార్డు కారణంగా స్టార్ ఆటగాడు అనిరుధ్ థాపా మైదానం బయటకు వెళ్లాడు. దాంతో, 10 మందితోనే ఆడిన మొహున్ బగన్ సూపర్ జెయింటుకు 71వ నిమిషంలో దిమిత్రి పెట్రాటోస్ అద్భుత గోల్ అందించాడు. ఆ తర్వాత ఈస్ట్ బెంగాల్ జట్టు ఎంత ప్రయత్నించినా గోల్ కొట్టలేకపోయింది. మూడుసార్లు ఫైనల్లో తడబడిన మొహున్ బగన్ జట్టు ఈసారి ట్రోఫీని ఒడిసి పట్టుకుంది. 2004, 2009, 2019లో ఆ జట్టు టైటిల్ పోరుకు అర్హత సాధించింది. కానీ, ఒక్కసారి కూడా విజయం సాధించలేకపోయింది. మొహున్ బగన్ జట్టు 2000 సంవత్సరంలో చివరిసారిగా డ్యురాండ్ కప్ చాంపియన్‌గా నిలిచింది.

14 ఏళ్ల నిరీక్షణకు తెర..

పొట్టి క్రికెట్లో ఇంగ్లండ్‌పై శ్రీలంక చారిత్రాత్మక విజయం

పొట్టి క్రికెట్లో సంచలనం నమోదైంది. శ్రీలంక మహిళల జట్టు ఇంగ్లండ్‌పై చారిత్రాత్మక విజయం సాధించింది. టీ20ల్లో ఇంగ్లండ్‌పై లంక మహిళల జట్టుకు ఇదే తొలి గెలుపు కావడం విశేషం. దాంతో, 14 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. జరిగిన రెండో టీ20లో కెప్టెన్ చమరి అటపట్టు (55 : 31 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సు) అర్ధ శతకంతో రాణించింది. దాంతో, 8 వికెట్ల తేడాతో లంక చిర్మ స్మణీయ విజయం ఖాతాలో వేసుకుంది. అంతేకాదు మూడు టీ20ల సిరీస్ను 1-1తో సమం చేసింది. శ్రీలంక, ఇంగ్లండ్ జట్లు 2009లో మొదటిసారి టీ20ల్లో తలపడ్డాయి. అప్పటి నుంచి ఇప్పటివరకూ లంక ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ 14 ఏళ్లలో ఇరుజట్లు 12సార్లు ఎదురు పడ్డాయి. వీటిలో 10సార్లు ఇంగ్లండ్ విజయం సాధించగా రెండు మ్యాచుల్లో ఫలితం తేలలేదు. 2009 నుంచి కెప్టెన్లు మారినా లంక తలరాత మాత్రం మారలేదు. కానీ, ఈసారి ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన చమరి ఆటపట్టు బృందం రికార్డు విజయంతో చరిత్ర సృష్టించింది.

26 బంతుల్లోనే..



టాస్ గెలిచిన చమరి ఆతిథ్య జట్టును బ్యాటింగ్కు ఆహ్వానించింది. లంక బౌలర్లు విజృంభించడంతో ఇంగ్లండ్ 103 పరుగులకే పరిమితమైంది. ఆ జట్టులో చార్లొట్టె డీన్ 34 పరుగులతో టాప్ స్కోరర్గా నిలిచింది. ఆ తర్వాత కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన చమర 26 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదింది. దాంతో, స్వల్ప లక్ష్యాన్ని మరో ఆరు ఓవర్లు ఉండగానే శ్రీలంక ఛేదించింది. సిరీస్ విజేతను నిర్ణయించే మూడో టీ20 సెప్టెంబర్ 6న జరుగనుంది.

సెంచరీలతో చెలరేగిన మిరాజ్, శాంటో..

తొలి మ్యాచ్‌లో చేతులెత్తేసిన బంగ్లాదేశ్ బ్యాటర్లు అఫ్గనిస్థాన్‌పై చెలరేగారు. దాంతో, బంగ్లా 5 వికెట్ల నష్టానికి 334 పరుగులు కొట్టింది. ఆల్రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్(112 : 119 బంతుల్లో 7 ఫోర్ల, మూడు సిక్సు), నజ్ముల్ హెసేన్ శాంటో(104 : 105 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సు) శతకాలతో అఫ్గన్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. చివర్లో కెప్టెన్ షకిబుల్ హసన్(32) దంచాడు. దాంతో, బంగ్లా భారీ స్కోర్ చేసింది. అఫ్గన్ బౌలర్లలో ముజీబ్ ఉర్ రెహ్మాన్, గుల్బదిన్ నయూబ్ చెరొక వికెట్ తీశారు. టాస్ గెలిచిన బంగ్లా కెప్టెన్ షకిబుల్ హసన్ మొదట బ్యాటింగ్ తీసుకున్నాడు. ఓపెనర్గా వచ్చిన మిరాజ్ సారథి నమ్మకాన్ని నిలబెడుతూ సెంచరీతో కదం తొక్కాడు. మిడిలార్డర్ బ్యాటర్ శాంటోతో కలిసి బంగ్లా ఇన్నింగ్స్ను పరుగెత్తించాడు. వీళ్లిందరూ అఫ్గన్ బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడ్డారు. దాంతో, కీలకమైన ఈ మ్యాచ్లో బంగ్లా 334 పరుగులు చేసింది. తొలి మ్యాచ్లో శ్రీలంక చేతిలో బంగ్లాదేశ్ చిత్తుగా ఓడిన విషయం తెలిసిందే. యువ పేసర్ మథీశ పథిరణ 4 వికెట్లతో విజృంభించంతో లంక అలవోకగా గెలుపొందింది.

భారత్-నేపాల్ మ్యాచ్‌కు వరుణ గండం.. మ్యాచ్ రద్దయితే భారత్ పరిస్థితేంటి..?



న్యూఢిల్లీ: ఆసియా క్రికెట్ కప్లో భారత్ మ్యాచ్లను వరుణుడు వదిలేలా లేడు. ఇప్పటికే భారత్-పాకిస్థాన్ మ్యాచ్ను ఆస్వాదిద్దామని ఎదురుచూసిన అభిమానుల ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. పల్లెకెలె వేదికగా దాయాదుల మధ్య మ్యాచ్ జరుగుతుండగా భారత్ ఇన్నింగ్స్ ముగిసేలోపు రెండు సార్లు వర్షం అంతరాయం కలిగించింది. చివరికి 48.5 ఓవర్లలో 266 పరుగులకు భారత్ ఆలౌట్ అయింది. ఆ తర్వాత వరుణుడు మరోసారి ఆటంకం కలిగించడంతో పాక్ ఇన్నింగ్స్ ప్రారంభమవ్వకుండానే మ్యాచ్ రద్దయ్యింది. నేడు (సెప్టెంబరు 4న) భారత్-నేపాల్ మధ్య అదే పల్లెకెలె వేదికగా మ్యాచ్ జరుగనుంది. సెప్టెంబర్ 4న పల్లెకెలె ప్రాంతంలో 80 శాతం వర్షంపడే అవకాశాలున్నాయని అక్కడి వాతావరణ కేంద్రం ప్రకటించింది. దాంతో భారత్-పాక్ మ్యాచ్ లాగే ఈ మ్యాచ్ కూడా రద్దయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

ఈ మ్యాచ్ కూడా రద్దయితే భారత్ పరిస్థితి..?

వర్షం కారణంగా భారత్-పాకిస్థాన్ మ్యాచ్ రద్దు కావడంతో ఇరుజట్లు చెరో పాయింట్ పంచుకున్నాయి. దాంతో గ్రూప్ 'ఎ'లో పాకిస్థాన్ ఒక విజయం (నేపాల్పై), ఒక రద్దుతో మూడు పాయింట్లు ఖాతాలో వేసుకుని సూపర్-4కు దూసుకెళ్లింది. రేపు నేపాల్తో మ్యాచ్ జరిగితే భారత్ విజయం లాంఛనమే కాబట్టి భారత్ కూడా 3 పాయింట్లతో సూపర్-4లో అడుగుపెడుతుంది. ఒకవేళ వర్షంవల్ల భారత్, నేపాల్ మ్యాచ్ రద్దయితే భారత్ కేవలం రెండు పాయింట్లతో సూపర్-4కు అర్హత సాధిస్తుంది. సూపర్-4లో భాగంగా చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ ఈ నెల 10న మరోసారి తలపడనున్నాయి.

సూపర్బ్‌గా.. సూపర్డ్ ఎంట్రీ..

ప్రభాస్ ఎంట్రీ సీన్స్ కోసం భారీ సెట్

కమర్షియల్ డైరెక్టర్ మారుతి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో ఓ భారీ పాన్ ఇండియా సినిమాని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమాలో ప్రభాస్ ఎంట్రీ సీన్స్ కోసం ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓ భారీ సెట్ వేస్తున్నారట. ఈ సెట్‌లో ప్రభాస్ - విలన్ల మధ్య యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ స్టార్ట్ చేస్తారట. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలోనే మెయిన్ హైలైట్‌గా నిలుస్తాయని తెలుస్తోంది. మరి ఈ సినిమాలో మారుతి ప్రభాస్ ఫ్యాన్స్ కోసం ఇంకా ఎలాంటి ఎలిమెంట్స్ రాశాడో చూడాలి. సహజంగా మారుతి అంటేనే.. చిన్న చిన్న పాత్రలతోనే ఫుల్ కామెడీని పండిస్తాడు. మరి ప్రభాస్ సినిమాతో ఏ రేంజ్ కామెడీని పండిస్తాడో చూడాలి. ఇక ఈ సినిమా టైటిల్ కోసం 'రాయల్', 'అంబాసిడర్' అనే టైటిళ్లను పరిశీలిస్తున్నట్లు టాక్. ఐతే, 'రాయల్' అనే టైటిల్ పైనే మేకర్స్ ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. మొత్తమ్మీద మారుతి ఈ ప్రాజెక్ట్ కోసం అద్భుతమైన కామెడీ ట్రాక్‌ను సిద్ధం చేశాడట.

గేమ్ చేంజర్ నుంచి క్రేజీ అప్‌డేట్

గ్లోబల్ స్టార్ రాం చరణ్ ప్రస్తుతం శంకర్ డైరెక్షన్‌లో గేమ్ చేంజర్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. తన ప్రతి సినిమాలో ఏదో ఒక సామాజిక అంశంతో ప్రేక్షకులను ఆలోచింపచేసే శంకర్ ఈసారి గేమ్ చేంజర్‌తో మరోసారి తన మార్క్ చూపించడానికి వస్తున్నారు. పొలిటికల్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. సినిమాలో చరణ్ సరసన కియరా అద్వాని నటిస్తుంది. గేమ్ చేంజర్ సినిమా నుంచి క్రేజీ అప్డేట్ ఫ్యాన్స్‌ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమాలో కెలక పాత్రల్లో యువ నటులు నటిస్తున్నారట. గేమ్ చేంజర్ సినిమాలో యువ నటుడు విశ్వంత్ వెబ్ సీరీస్ హీరోయిన్ అనన్యా ఇద్దరు ప్రేమ జంటగా కనిపిస్తారట. ఈ ఇద్దరి పాత్రలు సినిమాలో చాలా కీలకమని చెప్పుకుంటున్నారు. విశ్వంత్ సోలో సినిమాలు చేస్తూనే స్టార్ సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేస్తున్నాడు. నాని జెర్సీలో కూడా విశ్వంత్ నటించాడు. ఇప్పుడు చరణ్ గేమ్ చేంజర్ సినిమాలో కూడా అతను ఇంపార్టెంట్ రోల్‌లో నటిస్తున్నాడని తెలుస్తుంది. గేమ్ చేంజర్ సినిమాలో మెగా ఫ్యాన్స్ కోరుకునే అన్ని అంశాలు ఉంటాయని తెలుస్తుంది. ఆర్.ఆర్.ఆర్‌తో గ్లోబల్ స్టార్‌గా ఇమేజ్ తెచ్చుకున్న చరణ్ ఈ సినిమాతో మరోసారి పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటాలని చూస్తున్నాడు. సినిమాలో చరణ్ యాక్షన్ సీన్స్ మరోసారి ఆడియన్స్‌కి సూపర్ ట్రీట్ అందిస్తాయని అంటున్నారు. రాంచరణ్ గేమ్ చేంజర్ సినిమాలో నవీన్ చంద్ర, శ్రీకాంత్, జయరాం, అంజలి కూడా ప్రధాన పాత్రలుగా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ సంథింగ్ స్పెషల్‌గా ఉంటుందని తెలుస్తుంది.

అందాల నటి తమన్నా భాటియా ఇటీవల జైలర్- భోలా శంకర్ చిత్రాల విడుదల తర్వాత కొంత విరామం కోరుకుంది. వెకేషన్‌ను ఆస్వాదించడానికి మాల్దీవులలోని సోనేవా ఫుషికి వెళ్ళింది. తన ప్రియుడు విజయ్ వర్మతో కొంత విలువైన సమయం గడిపి రోజువారీ ఒత్తిళ్ల నుండి ఉపశమనం పొందింది. వీరిద్దరూ గురువారం ముంబైకి తిరిగి వచ్చారు. విమానాశ్రయంలో విడివిడిగా ఫోటోగ్రాఫర్ల కంట పడ్డారు. తిరిగి వచ్చిన తర్వాత తమన్నా ఒక అరుదైన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో అంతర్జాలంలో వైరల్‌గా మారింది. వీడియోలో తమన్నా రిసార్ట్ పరిసరాల్లో అల్లర ల్లరిగా కనిపించింది. ఐస్‌క్రీమును ఆస్వాధిస్తూ.. అద్భుతమైన ఎరుపు రంగు బికినీలో బీచ్లో నడుస్తూ కనిపించింది. ఉష్ణమండల తీరంలో ఎండలో కాగుతూ కనిపించింది. కాసేపు బద్ధకంగాను కనిపించింది. గులాబీ బికినీలో ఇంద్రధనస్సును వెంబడిస్తూ సముద్రం వైపు పరిగెత్తుతూ ఆ అల్లరికి హద్దు అన్నదే లేదు. నిజానికి తమన్నా మాల్దీవులకు వెళ్లడం ఇదే మొదటి సారి కాదు. కానీ ఈసారి తనతో పాటే ఒక స్పెషల్ మ్యాన్ ఉన్నాడు. అతడే జీవితంగా గడుపుతోంది కాబట్టి ఇది కచ్చితంగా స్పెషల్ వెకేషన్. తన జీవితంలో మర్చిపోలేని అందమన రొమాంటిక్ యాత్ర అని చెప్పాలి. వెకేషన్ నుండి కొన్ని ఫోటోలను తమన్నా ఇప్పటికే ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ ఫోటోల వెనక స్టోరీని పరిశీలిస్తే.. మొదటి ఫోటోలో తమన్నా భాటియా పింక్ బికినీలో బీచ్‌లో, ఆర్చింగ్ రెయిన్బో కింద పోజులిచ్చింది. రెండవ ఫోటోగ్రాఫ్‌లో ఇసుకపై ఏదో గీస్తూ కనిపించింది. కొన్ని ఇతర ఫోటోలలో ఊయలలో విశ్రాంతి తీసు కుంటూ, రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదిస్తూ, తలపై పెద్ద జనపనార టోపీతో పోజులిస్తూ రకరకాలుగా కనిపించింది. ఈ యాత్ర ఆద్యంతం తమన్నా ఎంతో గొప్పగా ఆస్వాదించిందని ఈ ఫోటోలు చెబుతున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.